రామాయణం

రామచరిత మానసము - సుందరకాండ



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org

సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని ద్వారకాధీష్ వాస్తు వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ద్వారకాధీష్ వాస్తు వారి వెబ్ సైట్: http://dwarkadheeshvastu.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో ద్వారకాధీష్ వాస్తు వారి వెబ్ సైట్ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org   Mobile App: Free Gurukul   email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul   Helpline/WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

ద్వారకాదీష్ వాస్తు వారి వెబ్ సైట్:

http://dwarkadheeshvastu.com



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటీ కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీగోస్వామి తులసీదాస్ కృత

శ్రీరామచరితమానసము

సుందరకాండము

(తెలుగు అనువాద సహితము)



సత్యం శివం సుందరమ్

ప్రకాశకుల నివేదన

సుందరే సుందరో రామః సుందరే సుందరీ కథా ।
సుందరే సుందరీ సీతా సుందరే కింనసుందరమ్ ॥

సుందరకాండము నామసార్థకమైనది. శ్రీమత్ రామాయణము దీర్ఘ శరణాగతికావ్యము. శ్రీరామాయణమునకు సుందరకాండము హృదయము. ఇందు విభీషణశరణాగతి వర్ణితము. శ్రీమద్రామాయణమును నిత్యపారాయణము చేయువారి సంఖ్య అధికము. ఐతే సుందరకాండమును పారాయణము చేయువారి సంఖ్య అధికతరము. శ్రీవాల్మీకికృతమగు శ్రీమద్రామాయణమునకుగల ప్రాధాన్యత శ్రీగోస్వామీ తులసీదాసు రచించిన శ్రీరామచరితమానసమునకు కూడా కలదనుట నిర్వివాదాంశము. సంస్కృతమునగల శ్రీమద్రామాయణమును పారాయణము చేయుటవలన కలుగు సర్వసిద్ధులు శ్రీరామచరితమానస పారాయణమువలన కలుగుచున్నవనుటకు యావత్ ఉత్తర భారతదేశమే సాక్షి. సాక్షాత్ శ్రీపరమేశ్వరుడే శ్రీ తులసీదాసు గారిని శ్రీమద్రామాయణమును హిందీభాషలో రచించమనీ, అట్లురచించబడిన శ్రీమద్రామాయణము సామవేదముతో సమానముగా ఫలవతియగునని ఆదేశించెను.

శ్రీశంకరుని ఆదేశానుసారము తపోనిష్ఠులు, మహాభక్తుడైన శ్రీగోస్వామీ తులసీదాసుగారు అతి సరళమైన హిందీభాషలో శ్రీరామచరితమానసమును రచించిరి. ఈ పవిత్రకావ్యమును శ్రీతులసీదాసు వారణాశిలో శ్రీవిశ్వనాథుని మందిరమునందుంచగా, పరమేశ్వరుడు స్వయముగా దీనిపై 'సత్యం శివం సుందరమ్' అని వ్రాసి తన చేవ్రాలు చేసెను. ఇట్లీ కావ్యము పరమ శివునిచే యాశీర్వదించబడినది.

గీతాప్రెస్, గోరఖ్‌పూరు వారు ఈ కావ్యమునందలి సుందరకాండము యొక్క తెలుగు అనువాదమును పాఠకుల సమక్షమున నుంచుచున్నారు. సహృదయులు దీని పఠన, పారాయణములద్వారా ఆధ్యాత్మిక జ్ఞానము, భగవంతుని గుణస్మరణానందమునునుభవించెదరని ఆశించుచున్నాము. వారి యభిరుచి, ప్రోత్సాహము, ప్రేరణనుబట్టి ఈ కావ్యమందలి మిగిలిన కాండములు కూడా యథావకాశము పాఠకుల సమక్షమున నుంచుటకు ప్రయత్నించగలము.

పూర్వకథ

శ్రీ సీతారామలక్ష్మణుల వనవాస సమయమున లంకాధిపతి రావణుడు సీతాదేవిని మాయోపాయముచే అపహరించెను. సీతాన్వేషణ తత్పరులైన శ్రీరామలక్ష్మణులు ఋష్యమూకపర్వతమును చేరిరి. అచ్చట వారికి సుగ్రీవునితో మైత్రికలిగెను. సుగ్రీవుని భార్యను, రాజ్యమును బలాత్కారముగా లాగుకొనిన అతని యన్నయైన వాలిని, శ్రీరఘురాముడు చంపి సుగ్రీవుని కిష్కింధా రాజ్యమునకు అభిషిక్తునిగా జేసెను. పిదప సుగ్రీవుని యాజ్ఞచే యువరాజైన అంగదుని నాయకత్వమున హనుమంతుడు, జాంబవంతుడు, నలుడు, నీలుడు మున్నగువానరయోధులు సీతాన్వేషణమునకై బయలుదేరిరి. వారు దక్షిణదిశగా పోవుచూ సముద్రతీరమును చేరిరి. సంపాతియను గృధ్రరాజు వారికి సీతాదేవి లంకలోనున్న విషయమును తెలిపెను. శతయోజన విస్తీర్ణముగల సముద్రమును దాటుటకు వానరులెవ్వరునూ సాహసింపజాలకపోయిరి.

అప్పుడు భల్లూకరాజైన జాంబవంతుడు హనుమంతునితో నిట్లనెను, "హనుమా! నీవెంతో బలవంతుడవు. ఏల మౌనముగానున్నావు? నీవు పవనపుత్రుడవు. పవన దేవునితో సమానమైన బలముగలవాడవు. బుద్ధి, వివేకము, విజ్ఞానములకు నిధానమవు. నాయనా! నీతో కాని కఠినకార్యమీ విశ్వములో నేమున్నది? శ్రీరామచంద్రుని లీలావతారకార్యమును నిర్వహించుటకే నీవవతరించితివి" ఇది వినగానే హనుమంతుడు పర్వతమువలె పెరిగెను. సింహమువలె గర్జించి పలికెను, "నేనీ సముద్రమును లంఘించి, రావణుని సపరివారముగా పరిమార్చి, త్రికూట పర్వతమును పెకలించుకొని యిచ్చటికి తేగలను. జాంబవంతా! "సరియైన సలహానిమ్ము". జాంబవంతుడు పలికెను, "నాయనా! నీవుపోయి, సీతాదేవిని చూచి, ఆమె సమాచారమును తెలిసికొనిరమ్ము. ఇదియే నీవు చేయవలసిన పని. రాజీవనయనుడైన శ్రీరామచంద్రుడు తన భుజబలముచేత తన లీలలను చూపుటకు వానరసైన్యమును తీసికొనిపోయి శత్రువునెదిరించును. రావణుని సంహరించి సీతాదేవిని తీసికొని వచ్చును".

జాంబవంతుని ఆదేశానుసారము శ్రీహనుమంతుడు సముద్రమును గోష్పాదముగా మార్చి లంఘించి లంకలోని రాక్షసులను మశకములవలె తుదముట్టించి రామాయణమను మహామాలలో రత్నస్థానము నలంకరించిన కథను వివరించునదియే సుందరకాండ.

సత్యం శివం సుందరమ్

శ్రీరామచరితమానసము

పంచమ సోపానము

సుందరకాండము

శాన్తం శాశ్వతమప్రమేయమనఘం నిర్వాణశాన్తిప్రదం
బ్రహ్మాశమ్భుఫణీన్ద్రసేవ్యమనిశం వేదాన్తవేద్యం విభుమ్ ।
రామాఖ్యం జగదీశ్వరం సురగురుం మాయామనుష్యం హరిం
వన్దేఽహం కరుణాకరం రఘువరం భూపాలచూడామణిమ్ ॥ 1 ॥

శాంతస్వరూపుడు, శాశ్వతుడు, అప్రమేయుడు, అనఘుడు, మోక్షమును, శాంతిని యిచ్చువాడు, బ్రహ్మ, ఈశ్వరుడు, శేషులచే నిరంతరము సేవించబడువాడు, వేదాంతవేద్యుడు, విభుడు, జగదీశ్వరుడు, సురగురుడు, మాయామానుషరూపుడు, శ్రీహరి, కరుణాకరుడు, భూపాలచూడామణి రఘుకుల శ్రేష్ఠుడగు శ్రీరామునకు నేను నమస్కరించుచున్నాను.

నాన్యా స్పృహా రఘుపతే హృదయేఽస్మదీయే
సత్యం వదామి చ భవానఖిలాన్తరాత్మా ।
భక్తిం ప్రయచ్ఛ రఘుపుంగవ నిర్భరాం మే
కామాదిదోషరహితం కురు మానసం చ ॥ 2 ॥

ఓ రఘుపతీ! నేను నిజము పల్కుచున్నాను. మీరు అఖిలాంతరాత్మ. నా హృదయములో వేరే మనోరథమేమియూ లేదు. ఓ రఘుకుల శ్రేష్ఠా! నాకు మీ నిర్భరభక్తిని ప్రసాదించండి. నా మనస్సును కామాది వికారరహితముగా నొనర్చుడు.

అతులితబలధామం హేమశైలాభదేహం
దనుజవనకృశానుం జ్ఞానినామగ్రగణ్యమ్ ।
సకలగుణనిధానం వానరాణామధీశం
రఘుపతిప్రియభక్తం వాతజాతం నమామి ॥ 3 ॥

అతులిత బలమునకు స్థానమైనవాడు, మేరుపర్వత సమాన కాంతిగల

శరీరము గలవాడు. దనుజవనమును దహించు అగ్ని, జ్ఞానులలో శ్రేష్ఠుడు. సకలగుణములకు నిధానమైనవాడు, వానరులకు ప్రభువు, శ్రీరఘునాథుని ప్రియభక్తుడు, వాయునందనుడైన అంజనేయునికి నమస్కరించుచున్నాను.

చౌపాయి

జామవంత కే బచన సుహాఏ, సుని హనుమంత హృదయ అతి భాఏ ।
తబ లగి మోహి పరిఖేహు తుమ్హ భాఈ, సహి దుఖ కంద మూల ఫల ఖాఈ ॥ 1
జబ లగి ఆవౌం సీతహి దేఖీ, హోఇహి కాజు మోహి హరష బిసేషీ ।
యహ కహి నాఇ సబన్హి కహుం మాథా, చలేఉ హరషి హియం ధరి రఘునాథా ॥2
సింధు తీర ఎక భూధర సుందర, కౌతుక కూది చఢేఉ తా ఊపర ।
బార బార రఘుబీర సంభారీ, తరకేఉ పవనతనయ బల భారీ ॥ 3
జేహిం గిరి చరన దేఇ హనుమంతా, చలేఉ సో గా పాతాళ తురంతా ।
జిమి అమోఘ రఘుపతి కర బానా, ఏహీ భాంతి చలెఉ హనుమానా ॥ 4
జలనిధి రఘుపతి దూత బిచారీ, తైం మైనాక హోహి శ్రమ హారీ ॥ 5

జాంబవంతుని మనోహరములైన పలుకులు హనుమంతుని హృదయమునకు మిక్కిలి అహ్లాదకరములాయెను. అపుడు హనుమంతుడు పలికెను - "సోదరా! మీరు దుఃఖమును సహించుచూ, కందమూల ఫలములను తినుచూ నాకై ఎదురుచూడండి. అంతవరకు నేను సీతాదేవిని చూచి తిరిగిరాగలను. కార్యము తప్పక కాగలదు. ఏలనన, నాకు మిక్కిలి సంతోషమగుచున్నది". ఈ విధముగా పలికి, అందరికీ నమస్కరించి, మనస్సున శ్రీరామచంద్రుని ధ్యానించుచూ ఆంజనేయుడు ప్రసన్నతతో బయలుదేరెను. సముద్రతీరమున ఒక సుందర పర్వతముండెను. మహాబలి హనుమంతుడు ఆటలవలె గంతులు వేయుచూ అనాయాసముగా దానిపైకెక్కెను. మాటిమాటికీ శ్రీరఘువీరుని స్మరించుచూ అతివేగముతో ఎగిరెను. ఏ పర్వతముపై హనుమంతుడు కాలుమోపి ఎగిరెనో అది తక్షణము పాతాలమునకు క్రుంగిపోయెను. శ్రీరామచంద్రుని అమోఘమైన బాణము రీతిగా హనుమంతుడు వేగముగా పోయెను. సముద్రుడతనిని శ్రీరాముని దూతగా నెరిగి, మైనాక పర్వతముతో పలికెను - "మైనాకా! నీవితని శ్రమను దూరము చేయుము. (సముద్రములో దాగుకొనకుండా పైకి లెమ్ము. నీపైన అతనిని విశ్రాంతి తీసుకోనిమ్ము)." (1 - 5)

దో. హనూమాన తేహి పరసా కర, పుని కీన్హ ప్రనామ ।
రామ కాజు కీన్హేం బిను, మోహి కహాం బిశ్రామ ॥ 1 ॥

హనుంతుడు ఆ పర్వతమును స్పృశించి, నమస్కరించి పలికెను- "సోదరా! శ్రీరామచంద్రుని కార్యమును నెరవేర్చనిదే నాకు విశ్రాంతి ఎక్కడ". (1)

చౌపాయి

జాత పవనసుత దేవన్హ దేఖా, జానైం కహుం బల బుద్ధి బిసేషా ।
సురసా నామ అహిన్హ కై మాతా, పఠఇన్హి ఆఇ కహీ తేహిం బాతా ॥ 1
ఆజు సురన్హ మొహి దీన్హ అహారా, సునత బచన కహ పవనకుమారా ।
రామ కాజు కరి ఫిరి మైం ఆవౌం, సీతా కఇ సుధి ప్రభుహి సునావౌం ॥ 2
తబ తవ బదన పైఠిహఉం ఆఈ, సత్య కహఉం మొహి జాన దే మాఈ ।
కవనేహుం జతన దేఇ నహిం జానా, గ్రససి న మోహి కహేఉ హనుమానా॥ 3
జోజన భరి తేహిం బదను పసారా, కపి తను కీన్హ దుగున బిస్తారా ।
సోరహ జోజన ముఖ తెహిం ఠయఊ, తురత పవనసుత బత్తిస భయఊ ॥ 4
జస జస సురసా బదను బఢావా, తాసు దూన కపి రూప దేఖావా ।
సత జోజన తేహిం ఆనన కీన్హా, అతి లఘు రూప పవనసుత లీన్హా ॥ 5
బదన పఇఠి పుని బాహేర ఆవా, మాగా బిదా తాహి సిరు నావా ।
మోహి సురన్హ జేహి లాగి పఠావా, బుధి బల మరము తోర మైం పావా ॥ 6

పవనపుత్రుడైన హనుమంతుడు పోవుచుండుటను చూచి, దేవతలాతని బలబుద్ధి వైశిష్ట్యమును పరీక్షింపతలంచి 'సురస'యను నాగమాతను పంపిరి. ఆమె హనుమంతుని సమీపించి యిట్లనెను - "దేవతలు నాకీరోజు భోజనము ప్రసాదించినారు" ఈ మాట వినగానే పవనకుమారుడు పలికెను - "శ్రీరాముని కార్యమును నెరవేర్చి తిరిగివచ్చి సీతాదేవి సమాచారమును ప్రభువునకు తెలిపిన పిదప నేను నీనోట ప్రవేశించెదను. ఓ తల్లీ! నేను సత్యము వచించుచున్నాను. ఇప్పుడు నన్ను పోనిమ్ము". కాని ఏ ఉపాయముతో కూడా ఆమె యతనిని పోనివ్వలేదు. అప్పుడు హనుమంతుడనెను - "అయితే నన్ను మ్రింగుము" హనుమంతుని మ్రింగుటకు ఆమె తన నోటిని ఒక యోజనము వెడల్పు చేసెను. అపుడు హనుమంతుడు తన శరీరమును రెండింతలు విస్తరింపచేసెను. సురస పదహారు యోజనములు నోటిని వెడల్పు చేయగా, ఆంజనేయుడు ముప్పై రెండు యోజనములు పెంచెను. సురస తన నోటిని వెడల్పు చేసే కొలదీ

హనుమంతుడు దానికి రెండింతలు తన శరీరమును పెంచెను. చివరికామె ఎప్పుడైతే నూరు యోజనములు తన నోరు తెరిచినదో, హనుమంతుడు చాలా చిన్న రూపమును ధరించి, ఆమె నోటిలో దూరి బయటికి వచ్చి నమస్కరించి పోవుటకనుమతి కోరెను. ఆమె పలికెను – "నేను నీ బుద్ధిబల రహస్యమును తెలిసికొంటిని. దానికొరకే దేవతలు నన్ను పంపినారు". (1–6)

దో. రామ కాజు సబు కరిహహు,తుమ్హ బల బుద్ధి నిధాన ।
ఆసిష దేఇ గఈ సో, హరషి చలేఉ హనుమాన ॥ 2 ॥

నీవు శ్రీరామచంద్రుని పనులన్నియూ నెరవేర్పెదవు. నీవు బలముకు బుద్ధికి నిధానమవు. ఇట్లాశీర్వదించి సురస వెడలి పోయెను. హనుమంతుడు ప్రసన్నుడై ముందుకు సాగెను. (2)

చౌపాయి

నిసిచరి ఏక సింధు మహుఁ రహఈ, కరి మాయా నభు కే ఖగ గహఈ ।
జీవ జంతు జే గగన ఉడాహీఁ, జల బిలోకి తిన్హ కై పరిఛాహీఁ ॥ 1
గహఇ ఛాహఁ సక సో న ఉడాఈ, ఏహి బిధి సదా గగనచర ఖాఈ ।
సోఇ ఛల హనూమాన కహఁ కీన్హా, తాసు కపటు కపి తురతహిఁ చీన్హా ॥ 2
తాహి మారి మారుతసుత బీరా, బారిధి పార గయఉ మతిధీరా ।
తహాఁ జాఇ దేఖీ బన సోభా, గుంజత చంచరీక మధు లోభా ॥ 3
నానా తరు ఫల ఫూల సుహాఏ, ఖగ మృగ బృంద దేఖి మన భాఏ ।
సైల బిసాల దేఖి ఏక ఆగేఁ, తా పర ధాఇ చఢ़ేఉ భయ త్యాగేఁ ॥ 4
ఉమా న కఛు కపి కై అధికాఈ, ప్రభు ప్రతాప జో కాలహి ఖాఈ ।
గిరి పర చఢ़ి లంకా తేహిఁ దేఖీ, కహి న జాఇ అతి దుర్గ బిసేషీ ॥ 5
అతి ఉతంగ జలనిధి చహుఁ పాసా, కనక కోట కర పరమ ప్రకాసా ॥ 6

సముద్రములో ఒక రాక్షసి నివసించుచుండెను. అది తన మాయవలన ఆకాశములోనెగురు పక్షులను పట్టుకొనుచుండెను. ఆకాశమున నెగురుచున్న ప్రాణుల నీడను చూసి, ఆ నీడను పట్టుకొను చుండెను. దానివలన అవి ఎగురలేవు. ఈ విధముగా సదా గగనచరములను చంపితినుచుండెను. అదే ఉపాయమును హనుమంతునిపై కూడ ప్రయోగించెను. హనుమంతుడు వెంటనే దాని మాయోపాయములను కనిపెట్టెను. ధీరబుద్ధి, వీరుడైన మారుతాత్మజుడు దానిని చంపి సముద్రమును దాటెను. అక్కడకు పోయి ఆ వనశోభను గాంచెను. మధు లోభముచే తుమ్మెదలు ఝుంకారము చేయుచుండెను. నానా విధములైన వృక్షములు ఫలపుష్పములతో శోభిల్లుచుండెను. పశుపక్షి సమూహమును చూచి యతని మనస్సు మిక్కిలి ప్రసన్నమాయెను. ఎదుట ఒక విశాల పర్వతమును చూచి నిర్భయముగా దాని పైనెక్కెను. (శివుడు పల్కుచున్నాడు) "ఉమా! ఇందులో హనుమంతుని గొప్పదనమేమియూలేదు. ఇదంతయూ ప్రభుమహిమ. అతడు కాలుని కూడా సంహరించగలడు". పర్వతము పైకెక్కి హనుమంతుడు లంకా నగరమును చూచెను. అక్కడ ఒక అవర్ణనీయమైన దుర్గముండెను. అది అతి ఎత్తైనది. దానికి నాలుగువైపుల సముద్రముండెను. బంగారు ప్రాకారములు తమ కాంతిని వెదజల్లు చుండెను. (1–6)

ఛం. కనక కోట బిచిత్ర మని కృత సుందరాయతనా ఘనా ।
చఉహట్ట హట్ట సుబట్ట బీథీఁ చారు పుర బహు బిధి బనా ॥
గజ బాజి ఖచ్చర నికర పదచర రథ బరూథన్హి కో గనై ।
బహురూప నిసిచర జూథ అతిబల సేన బరనత నహిఁ బనై ॥ 1 ॥
బన బాగ ఉపబన బాటికా సర కూప బాపీఁ సోహహీఁ ।
నర నాగ సుర గంధర్బ కన్యా రూప ముని మన మోహహీఁ ॥
కహుఁ మాల దేహ బిసాల సైల సమాన అతిబల గర్జహీఁ ।
నానా అఖారెన్హ భిరహిఁ బహుబిధి ఏక ఏకన్హ తర్జహీఁ ॥ 2 ॥
కరి జతన భట కోటిన్హ బికట తన నగర చహుఁ దిసి రచ్ఛహీఁ ।
కహుఁ మహిష మానుష ధేను ఖర అజ ఖల నిసాచర భచ్ఛహీఁ ॥
ఏహి లాగి తులసీదాస ఇన్హ కీ కథా కఛు ఏక హై కహీ ।
రఘుబీర సర తీరథ సరీరన్హి త్యాగి గతి పైహహిఁ సహీ ॥ 3 ॥

చిత్రవిచిత్రములైన మణులచే పొదగబడిన ఆ ప్రాకారముల లోపల అనేక సుందర భవనములుండెను. వీధులకూడలులు, అంగళ్ళు, వీధులు సుందర మార్గములతో అలంకరింపబడి ఆ నగరము శోభాయమానముగా నుండెను. ఏనుగులు, గుర్రములు, కంచర గాడిదలు, రథములు పదాతి దళములతో కూడిన ఆ సైన్యమునెవరు లెక్కించగలరు? అనేక రూపధారులైన రాక్షస గణములు, వారి బలమైన సైన్యములు వర్ణింపనలవి గాకుండెను. వనములు, ఉపవనములు తోటలు. లతాకుంజములు, తటాకములు, సరస్సులు, బావులు చూచుటకు మనోహరములుగా నుండెను. మానవ, నాగ, దేవతా, గంధర్వకన్యలు తమ రూప

లావణ్యములచే మునుల మనస్సులను మోహింపచేయుచుండిరి. అక్కడక్కడ పర్వతాకారులైన మల్లులు గర్జించుచుండిరి. వారు ఒకరినొకరు నానావిధములుగా రెచ్చగొట్టుచూ కయ్యమునకు కాలుదువ్వుచుండిరి. విశాలకాయులైన భయంకర యోధులనేకులు ఆ నగరపు నాలుగు దిక్కులను సంరక్షించుచుండిరి. దుష్టులైన కొందరు రాక్షసులు దున్నపోతులను, మనుష్యులను, ఆవులను గాడిదలను, మేకలను భక్షించుచుండిరి వీరందరూ శ్రీరామచంద్రుని బాణసమూహములనెడి తీర్థములో శరీర త్యాగము చేసి తప్పక సద్గతిని పొందువారే కావున తులసీదాసు వీరిని గూర్చి సంక్షిప్తముగా తెలిపెను. (1–3)

దో. పుర రఖవారే దేఖి బహు, కపి మన కీన్హ బిచార ।
అతి లఘు రూప ధరౌం, నిసి నగర కరౌం పఇసార ॥ 3 ॥

అసంఖ్యాకులైన కాపలాదారులు నగరమును రక్షించుచుండుటను చూచి హనుమంతుడు మనస్సులో ఇట్లాలోచించెను – "నేను మిక్కిలి సూక్ష్మరూపమును ధరించి రాత్రియందు నగర ప్రవేశము చేయవలయును". (3)

చౌపాయి

మసక సమాన రూప కపి ధరీ, లంకహి చలేఉ సుమిరి నరహరీ ।
నామ లంకినీ ఏక నిసిచరీ, సో కహ చలేసి మోహి నిందరీ ॥ 1
జానేహి నహీం మరము సఠ మోరా, మోర అహార జహాం లగి చోరా ।
ముఠికా ఏక మహా కపి హనీ, రుధిర బమత ధరనీం ఢనమనీ ॥ 2
పుని సంభారి ఉఠీ సో లంకా, జోరి పాని కర బినయ ససంకా ।
జబ రావనహి బ్రహ్మ బర దీన్హా, చలత బిరంచి కహా మోహి చీన్హా ॥ 3
బికల హోసి తైం కపి కే మారే, తబ జానేసు నిసిచర సంఘారే ।
తాత మోర అతి పున్య బహూతా, దేఖేఉం నయన రామ కర దూతా ॥ 4

హనుమంతుడు దోమవలె అతిసూక్ష్మరూపమును ధరించి, మానవావతారమును దాల్చిన శ్రీరాముని స్మరించుచూ లంకను ప్రవేశించెను. లంకాద్వారమువద్ద లంకిణీ యనెడి రాక్షసి యుండెను. నా అనుమతి లేకుండా లోపల ప్రవేశించిన నీవెవరు?" అని యది యడిగెను. "ఓ మూర్ఖుడా! నా సంగతి నీవెరుగవా? ప్రపంచములోని చోరులందరూ నాకు ఆహారము కావలసినదే". మహాబలి హనుమంతుడు దానినొక్క ముష్టిప్రహారము చేసెను. అది రక్తము కక్కుచూ నేలకొరిగెను. మరల తన్నుతాను సంబాళించుకొని లంకిణి లేచి నిలబడి

చేతులు జోడించి వినయముతో పలికెను – "బ్రహ్మదేవుడు రావణునికి వరమునిచ్చి పోవునప్పుడు, సంకేతముగా నాకొక మాట చెప్పియుండెను. "ఎప్పుడైతే ఒక వానరము నిన్ను తన దెబ్బలచే బాధించునో, అప్పుడే రాక్షస సంహారము సమీపించినదని తెలిసికొనుము. నాయనా! శ్రీరాముని దూతను కన్నులారా గాంచుట నా భాగ్యముగా తలచుచున్నాను." (1–4)

దో. తాత స్వర్గ అపబర్గ సుఖ, ధరిఅ తులా ఏక అంగ ।
తూల న తాహి సకల మిలి, జో సుఖ లవ సతసంగ ॥ 4 ॥

"నాయనా! స్వర్గము, మోక్షములవలన లభించు సుఖములన్నింటినీ త్రాసులో ఒకప్రక్క నుంచిననూ, అవన్నియూ కలిసి సాధుజనుల సాంగత్యము ఒక క్షణము లభించుటవలన కలుగు సుఖముతో సాటిరావు". (4)

చౌపాయి

ప్రబిసి నగర కీజే సబ కాజా, హృదయం రాఖి కోసలపుర రాజా ।
గరల సుధా రిపు కరహిం మితాఈ, గోపద సింధు అనల సితలాఈ ॥ 1
గరుడ సుమేరు రేను సమ తాహీ, రామ కృపా కరి చితవా జాహీ ।
అతి లఘు రూప ధరేఉ హనుమానా, పైఠా నగర సుమిరి భగవానా ॥ 2
మందిర మందిర ప్రతి కరి సోధా, దేఖే జహం తహం అగనిత జోధా ।
గయఉ దసానన మందిర మాహీం, అతి బిచిత్ర కహి జాత సో నాహీం ॥ 3
సయన కిఏం దేఖా కపి తేహీ, మందిర మహుం న దీఖి బైదేహీ ।
భవన ఏక పుని దీఖ సుహావా, హరి మందిర తహం భిన్న బనావా ॥ 4

నీవు కోసలాధిపతి శ్రీరామచంద్రుని స్మరించుచూ లంకలో ప్రవేశించి కార్యములన్నింటినీ నెరవేర్చుము. "శ్రీరామచంద్రుని కృపను పొందిన వ్యక్తికి విషము అమృతమగును. శత్రువులే మిత్రులయ్యెదరు. సముద్రము గోష్పాదమగును. అగ్ని శీతలమగును. (కాకభుశుండీ పల్కు చున్నాడు) "ఓ గరుత్మంతా! శ్రీరామచంద్రుడు ఎవ్వరిని కృపాదృష్టిచే చూచునో అతనికి మేరు పర్వతముకూడ ధూళి సమానమగును". హనుమంతుడు అతిసూక్ష్మ రూపమును ధరించి భగవంతుని స్మరించుచూ నగర ప్రవేశము చేసెను. హనుమంతుడు ప్రతి భవనమును వెదకెను. అక్కడక్కడ లెక్కించ వీలులేని యోధులుండిరి. పిదప అతి విచిత్రమైన, అవర్ణనీయమైన రావణుని భవనమున ప్రవేశించెను. గాఢనిద్రలోనున్న రావణుని హనుమంతుడు చూచెను. కాని సీతాదేవి జాడ

కన్పడలేదు. పిదప శ్రీహరి మందిరముగల మరొక అందమైన భవనమును చూచెను. (1–4)

దో. రామాయుధ అంకిత గృహ, సోభా బరని న జాఇ ।
నవ తులసికా బృంద తహఁ, దేఖి హరష కపిరాఇ ॥ 5 ॥

ఆ భవనముపై శ్రీరాముని ఆయుధములు (ధనుర్బాణములు) చెక్కబడి, వర్ణనాతీతమైన శోభ కల్గియుండెను. అక్కడ నూతనమైన తులసిమొక్కల సమూహమును చూచి కపివరుడైన ఆంజనేయుడు మిక్కిలి సంతసించెను. (5)

చౌపాయి

లంకా నిసిచర నికర నివాసా,ఇహాఁ కహాఁ సజ్జన కర బాసా ।
మన మహుఁ తరక కరై కపి లాగా, తేహి సమయ బిభీషను జాగా ॥ 1
రామ రామ తెహిఁ సుమిరన కీన్హా, హృదయఁ హరష కపి సజ్జన చీన్హా ।
ఏహి సన హఠి కరిహఉఁ పహిచానీ, సాధు తే హోఇ న కారజ హానీ ॥ 2
బిప్ర రూప ధరి బచన సునాఏ, సునత బిభీషన ఉఠి తహఁ ఆఏ ।
కరి ప్రనామ పూఁఛీ కుసలాఈ, బిప్ర కహహు నిజ కథా బుఝాఈ ॥ 3
కీ తుమ్హ హరి దాసన్హ మహఁ కోఈ, మోరేఁ హృదయ ప్రీతి అతి హోఈ ।
కీ తుమ్హ రాము దీన అనురాగీ, ఆయహు మోహి కరన బడభాగీ ॥ 4

"ఈ లంక రాక్షస సమూహముల నివాసస్థానము. ఇచ్చట సజ్జనులెట్లుండెదరు? అని ఈ విధముగా హనుమంతుడాలోచించుచుండగా, విభీషణుడు నిద్రనుండి లేచెను. వెంటనే అతడు రామనామస్మరణ చేసెను. అతనిని సజ్జనునిగా గుర్తించి హనుమంతుడు మనస్సులో సంతసించెను. "ఇతనితో తప్పక పరిచయము చేసికోవలసినదే ఏలనన, సాధుసాంగత్యమువలన కార్యహాని జరగదు" అని తలచెను. బ్రాహ్మణ రూపమును ధరించి, హనుమంతుడతనిని పిలిచెను. ఆ పిలుపు వినగానే విభీషణుడు లేచి వచ్చి ప్రణమిల్లి, కుశలమడిగి పలికెను – "బ్రాహ్మణోత్తమా! మీ వృత్తాంతమును తెలుపుడు. మీరు హరిభక్తులలో నొకరా? మిమ్ము చూచి నా హృదయమున ప్రేమ యుప్పొంగుచున్నది. లేక దీనదయాళువైన శ్రీరామచంద్రులా? నన్ను భాగ్యశాలిగా చేయుటకు విచ్చేసినారా" (1–4)

దో. తబ హనుమంత కహీ సబ, రామ కథా నిజ నామ ।
సునత జుగల తన పులక మన, మగన సుమిరి గున గ్రామ ॥ 6 ॥

అప్పుడు హనుమంతుడు శ్రీరాముని కథను పూర్తిగా తెలిపి, తన పేరును వెల్లడించెను. వినగానే వారి ఇద్దరి శరీరములొక్కసారిగా పులకరించెను. శ్రీరాముని గుణగణములను స్మరించుచూ యిద్దరి మనసులానందమగ్నములాయెను. (6)

చౌపాయి

సునహు పవనసుత రహని హమారీ, జిమి దసనన్హి మహుఁ జీభ బిచారీ ।
తాత కబహుఁ మోహి జాని అనాథా, కరిహహిఁ కృపా భానుకుల నాథా ॥ 1
తామస తను కఛు సాధన నాహీఁ, ప్రీతి న పద సరోజ మన మాహీఁ ।
అబ మోహి భా భరోస హనుమంతా, బిను హరికృపా మిలహిఁ నహిఁ సంతా ॥
జౌఁ రఘుబీర అనుగ్రహ కీన్హా, తౌ తుమ్హ మోహి దరసు హఠి దీన్హా ।
సునహు బిభీషన ప్రభు కై రీతీ, కరహిఁ సదా సేవక పర ప్రీతీ ॥ 3
కహహు కవన మైఁ పరమ కులీనా, కపి చంచల సబహీ బిధి హీనా ।
ప్రాత లేఇ జో నామ హమారా, తెహి దిన తాహి న మిలై అహారా ॥ 4

విభీషణుడు పలికెను – "ఓ పవనకుమారా! వినుము. ఎట్లైతే దంతముల మధ్య నాలుక ఉండునో, అట్లే నేనిచ్చట నివసించుచున్నాను. నాయనా! సూర్యవంశ ప్రభువైన శ్రీరామచంద్రుడు అనాథుడనైన నాపై యనుగ్రహమును చూపునా? నా శరీరము తామసికమైనది. భగవత్ప్రాప్తి సాధనములను నేనెరుగను. శ్రీరామచంద్రుని చరణకమలములపై ప్రీతి కూడా నా మనస్సున లేదు. కానీ, అంజనేయా! నాపై ప్రభుకృపకలదని నాకు నమ్మకమేర్పడినది. ఏలనన, శ్రీహరికృపలేనిదే సాధుసమాగమము జరుగదు. శ్రీరఘునాథుని కృపయున్నది కావుననే మీరు స్వయముగా వచ్చి దర్శనమును ఇచ్చినారు". హనుమంతుడు పలికెను – "విభీషణా! తన సేవకులపై సదా ప్రేమ చూపుటయే ప్రభు స్వభావము. మీరే చెప్పండి. నేను శ్రేష్ఠకులమునకు చెందిన వాడనా? చంచల స్వభావముగల వానరుడను, దీనుడను, హీనుడను, ప్రాతః కాలమున మాపేరుచ్చరించు వానికి ఆ దినమంతయూ అన్నము దొరకదు. (ఈ విధముగా పలుకుట, భక్తి యందలి దైన్యభావము ఆంజనేయుని భక్తికి పరాకాష్ఠ.). (1–4)

దో. అస మైఁ అధమ సఖా సును, మోహూ పర రఘుబీర ।
కీన్హీ కృపా సుమిరి గున, భరే బిలోచన నీర ॥ 7 ॥

కాని మిత్రమా! అట్టి అధముడనైన నాపైనకూడ శ్రీరామచంద్రుడు తన కృపను ప్రసరింపజేసెను. భగవంతుని గుణములను స్మరించగానే హనుమంతుని

నేత్రములు ప్రేమాశ్రుపూరితములాయెను. (7)

చౌపాయి

జానతహూఁ అస స్వామి బిసారీ, ఫిరహిఁ తె కాహే న హోహిఁ దుఖారీ।
ఎహి బిధి కహత రామ గున గ్రామా, పావా అనిర్బాచ్య బిశ్రామా ॥ 1
పుని సబ కథా బిభీషన కహీ, జెహి బిధి జనకసుతా తహఁ రహీ ।
తబ హనుమంత కహా సును భ్రాతా, దేఖీ చహఉఁ జానకీ మాతా ॥ 2
జుగుతి బిభీషన సకల సునాఈ, చలేఉ పవనసుత బిదా కరాఈ ।
కరి సోఇ రూప గయఉ పుని తహవాఁ, బన అసోక సీతా రహ జహవాఁ ॥ 3
దేఖి మనహి మహుఁ కీన్హ ప్రనామా, బైఠేహిఁ బీతి జాత నిసి జామా ।
కృస తను సీస జటా ఎక బేనీ, జపతి హృదయఁ రఘుపతి గున శ్రేనీ ॥ 4

ఇవన్నియూ తెలిసికూడా ఎవ్వరైతే అట్టి స్వామిని మరచి విషయవాసనలయందు పరిభ్రమించెదరో, వారు దుఃఖితులు గాక యుందురా? ఈ విధముగా శ్రీరాముని గుణగణములను వర్ణించుచూ అనిర్వచనీయమైన పరమ శాంతిని పొందెను. పిమ్మట విభీషణుడు జానకీదేవి అక్కడే విధముగానున్నదీ, ఆ కథనంతయూ వినిపించెను. అప్పుడు హనుమంతుడు విభీషణునితో పలికెను "సోదరా! వినుము. నేను జానకీమాత దర్శనము చేసికోవలయును". విభీషణుడతనికి ఉపాయములన్నియూ తెలిపెను. హనుమంతుడు అతనివద్ద సెలవు తీసికొని బయలుదేరెను. పిదప దోమవలె సూక్ష్మరూపము ధరించి సీతాదేవియున్న అశోకవనమునకు పోయెను. ఆమెను చూడగానే హనుమంతుడామెకు మనస్సులోనే ప్రణామములాచరించెను. రాత్రియంతయు ఆమె అట్లే కూర్చొని గడిపినట్లు గమనించెను. ఆమె శరీరము కృశించినదై, తలపై జడలు కట్టిన ఒకేవేణిగా మారి యుండెను. ఆమె నిరంతరమూ శ్రీరఘునాథుని గుణముల జప స్మరణములనాచరించుచుండెను. (1–4)

దో. నిజ పద నయన దిఏఁ, మన రామ పద కమల లీన ।
పరమ దుఖీ భా పవనసుత, దేఖి జానకీ దీన ॥ 8 ॥

తన దృష్టిని తన పాదములమీదనే నిలిపి మనస్సును శ్రీరాముని చరణకమలములపై నిమగ్నము చేసెను. దుఃఖించుచున్న జానకీదేవిని చూచి పవనపుత్రుడైన హనుమంతుడు మిక్కిలి దుఃఖించెను.

చౌపాయి

తరు పల్లవ మహుఁ రహా లుకాఈ, కరఇ బిచార కరౌఁ కా భాఈ ।
తెహి అవసర రావను తహఁ ఆవా, సంగ నారి బహు కిఏఁ బనావా ॥ 1
బహు బిధి ఖల సీతహి సముఝావా, సామ దాన భయ భేద దెఖావా ।
కహ రావను సును సుముఖి సయానీ, మందోదరీ ఆది సబ రానీ ॥ 2
తవ అనుచరీఁ కరఉఁ పన మోరా, ఏక బార బిలోకు మమ ఓరా ।
తృన ధరి ఓట కహతి బైదేహీ, సుమిరి అవధపతి పరమ సనేహీ ॥ 3
సును దసముఖ ఖద్యోత ప్రకాసా, కబహుఁ కి నలినీ కరఇ బికాసా ।
అస మన సముఝు కహతి జానకీ, ఖల సుధి నహిఁ రఘుబీర బాన కీ ॥ 4
సఠ సూనేఁ హరి ఆనెహి మోహీ, అధమ నిలజ్జ లాజ నహిఁ తోహీ ॥ 5

హనుమంతుడు చెట్లయాకుల మధ్య దాగుకొని కూర్చుండి, "ఈమె దుఃఖమును బాపుటకు నేనిప్పుడేమి చేయవలెను?" యని యాలోచించసాగెను. అదే సమయమున అలంకారములు చేసుకొన్న యనేక స్త్రీలతో కూడి రావణుడచ్చటికి వచ్చెను. దుష్టరావణుడు సీతాదేవికనేక విధముల నచ్చజెప్ప ప్రయత్నించెను. సామ, దాన, భయ, భేదోపాయములను చూపెట్టెను. మరియు పలికెను. "ఓ సుముఖీ, బుద్ధిమతీ, వినుము. మందోదరీ మున్నగు రాణులందరినీ నీకు దాసీలుగా చేసెదను. ఇది నా ప్రతిజ్ఞ. ఒక్కసారి నావైపు చూడుము". జానకీదేవి తన ప్రాణనాథుడైన శ్రీరాముని స్మరించి ఒకగడ్డిపోచను ఎదుటనుంచుకొని పలికెను – "ఓ దశాననా! వినుము. మిణుగురు పురుగు ప్రకాశములో కమలము వికసించునా? నీవు మిణుగురు పురుగుతో సమానమని భావించుము. ఓ దుష్టుడా! శ్రీరఘువీరుని బాణములశక్తి నీకు తెలియదా? శఠుడా! ఒంటరిగానున్న నన్ను అపహరించితివి. నీచుడా! లజ్జాహీనుడా! నీకు సిగ్గు లేదా?". (1–5)

దో. ఆపుహి సుని ఖద్యోత సమ, రామహి భాను సమాన ।
పరుష బచన సుని కాఢి అసి, బోలా అతి ఖిసిఆన ॥ 9 ॥

తనను మిణుగురు పురుగుతో మరియు శ్రీరామచంద్రుని సూర్యునితో పోల్చుచూ సీతాదేవి పల్కిన కఠోర వచనములను విని రావణుడు తన కరవాలమును తీసికొని కోపముతో పల్కెను. (9)

చౌపాయి

సీతా తైఁ మమ కృత అపమానా, కటిహఉఁ తవ సిర కఠిన కృపానా ।

నాహిఁ త సపది మాను మమ బానీ, సుముఖి హోతి న త జీవన హానీ ॥ 1
స్యామ సరోజ దామ సమ సుందర, ప్రభు భుజ కరి కర సమ దసకంధర ।
సో భుజ కంఠ కి తవ అసి ఘోరా, సును సఠ అస ప్రవాన పన మోరా ॥ 2
చంద్రహాస హరు మమ పరితాపం, రఘుపతి బిరహ అనల సంజాతం ।
సీతల నిసిత బహసి బర ధారా, కహ సీతా హరు మమ దుఖ భారా ॥ 3
సునత బచన పుని మారన ధావా, మయతనయాఁ కహి నీతి బుఝావా ।
కహేసి సకల నిసిచరిన్హ బోలాఈ, సీతహి బహు బిధి త్రాసహు జాఈ ॥ 4
మాస దివస మహుఁ కహా న మానా, తౌ మైం మారబి కాఢ़ి కృపానా ॥ 5

ఓ సీతా! నీవు నన్నవమానించితివి. ఈ కఠోర ఖడ్గముచే నీ శిరస్సును ఖండించెదను. "ఓ సుముఖీ! ఇపుడే నా మాటనంగీకరించుము. లేనిచో ప్రాణములపై యాశవదలుకొనుము". సీతాదేవి పలికెను – "ఓ దశకంఠా! నీలకమలముల హారమువలె సుందరమై, ఏనుగు తొండమువలె బలిష్ఠములు, విశాలములైన నా స్వామి బాహువులీ కంఠము నలంకరించును. లేనిచో నీ కరవాలమైనా నాకంఠమును ఖండించును. వినుము, ఇదియే నా సత్య ప్రతిజ్ఞ. ఓ చంద్రహాసా! (ఖడ్గమా) శ్రీరాముని విరహాగ్నివలన కలిగిన నా సంతాపమును చల్లార్చుము. నీ ధార తీక్ష్ణమైనది. శీతలమైనది. శ్రేష్ఠమైనది. నా దుర్భర దుఃఖమును హరించుము" సీతాదేవి పలుకులు విని రావణుడామెను చంపుటకు ముందుకు వచ్చెను. అపుడు మయుని పుత్రికయైన మందోదరి అతనిని వారించుచూ నీతి వాక్యములచే సమాధానపరిచెను. రావణుడు రాక్షసస్త్రీలను పిలిచి, "మీరందరూ సీతననేకవిధముల భయపెట్టుడు" యని యాజ్ఞాపించెను. "ఒక మాసములోగా నా మాట నంగీకరించనిచో, ఈమెను నాఖడ్గముతో సంహరించెదను". (1–5)

దో. భవన గయఉ దసకంధర, ఇహాఁ పిసాచిని బృంద ।
సీతహి త్రాస దెఖావహిఁ, ధరహిఁ రూప బహు మంద ॥ 10 ॥

ఈ విధముగా పలికి రావణుడు తన భవనమునకు పోయెను. ఇచ్చట రాక్షస స్త్రీలు అనేక భయంకర రూపములతో సీతాదేవిని భయపెట్టసాగిరి. (10)

చౌపాయి

త్రిజటా నామ రాచ్ఛసీ ఏకా, రామ చరన రతి నిపున బిబేకా ।
సబన్హౌ బోలి సునాఏసి సపనా, సీతహి సెఇ కరహు హిత అపనా ॥ 1

సపనేఁ బానర లంకా జారీ, జాతుధాన సేనా సబ మారీ ।
ఖర ఆరూఢ़ నగన దససీసా, ముండిత సిర ఖండిత భుజ బీసా ॥ 2
ఏహి బిధి సో దచ్ఛిన దిసి జాఈ, లంకా మనహుఁ బిభీషన పాఈ ।
నగర ఫిరీ రఘుబీర దోహాఈ, తబ ప్రభు సీతా బోలి పఠాఈ ॥ 3
యహ సపనా మైం కహఉఁ పుకారీ, హోఇహి సత్య గఏఁ దిన చారీ ।
తాసు బచన సుని తే సబ డరీఁ, జనకసుతా కే చరనన్హి పరీఁ ॥ 4

వారిలో త్రిజటయను ఒక రాక్షసస్త్రీ యుండెను. ఆమె శ్రీరాముని చరణములందనురాగముగలది. మరియు వివేకవంతురాలు. ఆమె అందరినీ పిలిచి తన స్వప్నమును గూర్చి తెలిపి, సీతాదేవికి సేవచేసిన మీకు హితము కల్గును" యని పలికెను. వానరము ఒకటి లంకనంతయూ కాల్చుట నేను స్వప్నములో చూచితిని. రాక్షససేన యంతయూ నశించెను. రావణుడు దిగంబరుడుగా గాడిదనెక్కి పోవుచుండెను. అతని శిరస్సులన్నియు ముండనము గావింపబడినవి. ఇరవై భుజములు ఖండించబడినది. ఈ విధముగా నతడు దక్షిణదిక్కుగా యమపురికి పోవుచుండెను. లంకారాజ్యము విభీషణునికి దక్కెను. శ్రీరామచంద్రుని విజయమును గూర్చి నగరమున చాటింపు వేయబడెను. అపుడు ప్రభువు సీతాదేవికై కబురుపంపెను. ఈ స్వప్నము కొలది రోజులలోనే సత్యమగును. నేను నిశ్చయముగా ప్రకటించుచున్నాను". ఆమె మాటలు విని రాక్షసస్త్రీలందరూ భయపడి. జానకీదేవి పాదములపై బడిరి. (1–4)

దో. జహాఁ తహాఁ గఈఁ సకల తబ, సీతా కర మన సోచ ।
మాస దివస బీతేఁ మోహి, మారిహి నిసిచర పోచ ॥ 11 ॥

పిమ్మట వారందరూ వేర్వేరు దిశలకు పోయిరి. సీతాదేవి తనలోతానాలోచించసాగెను, "ఒకనెల తర్వాత ఈ నీచరాక్షసుడు నన్ను వధించును. (11)

చౌపాయి

త్రిజటా సన బోలీఁ కర జోరీ, మాతు బిపతి సంగిని తైం మోరీ ।
తజౌఁ దేహ కరు బేగి ఉపాఈ, దుసహ బిరహు అబ నహిఁ సహి జాఈ ॥ 1
ఆని కాఠ రచు చితా బనాఈ, మాతు అనల పుని దేహి లగాఈ ।
సత్య కరహి మమ ప్రీతి సయానీ, సునై కో శ్రవన సూల సమ బానీ ॥ 2
సునత బచన పద గహి సముఝాఏసి, ప్రభు ప్రతాప బల సుజసు సునాఏసి ।

నిసి న అనల మిల సును సుకుమారీ, అస కహి సో నిజ భవన సిధారీ ॥ 3
కహ సీతా బిధి భా ప్రతికూలా, మిలిహి న పావక మిటిహి న సూలా ।
దెఖిఅత ప్రగట గగన అంగారా, అవని న ఆవత ఏకఉ తారా ॥ 4
పావకమయ ససి స్రవత న ఆగీ, మానహుఁ మోహి జాని హతభాగీ ।
సునహి బినయ మమ బిటప అసోకా, సత్య నామ కరు హరు మమ సోకా॥ 5
నూతన కిసలయ అనల సమానా, దేహి అగిని జని కరహి నిదానా ।
దేఖి పరమ బిరహాకుల సీతా, సో ఛన కపిహి కలప సమ బీతా ॥ 6

సీతాదేవి చేతులు జోడించి త్రిజటతో పలికెను, "మాతా! ఈ దుఃఖ సమయమున నీవే నాకు తోడునీడ. ఈ శరీరత్యాగము చేయుటకు వెంటనే నీవేదైనా ఉపాయమును చెప్పుము. ఈ విరహమును నేను సహింపజాలను. కర్రలను తెచ్చి చితిని పేర్చి, అగ్నిని వ్రేల్చుము. ఓ బుద్ధిమతీ! ప్రియుని యెడల నాకుగల ప్రేమను నిరూపించుకొననిమ్ము. శూలములవంటి రావణుని పలుకులెవ్వరు వింటారు? సీతాదేవి మాటలువిని త్రిజట యామె పాదములపై పడి సమాధానపరిచెను. శ్రీరామచంద్రుని బలపరాక్రమములను, కీర్తిని పొగడెను. "ఓ సుకుమారీ! వినుము. రాత్రివేళల అగ్ని లభించదు" యని పల్కుచూ ఆమె తన యింటికి పోయెను. అపుడు సీతాదేవి తన మనస్సులోనిట్లాలోచించెను, "విధాతయే నాకు ప్రతికూలుడైనాడు. నేనేమి చేయుదును? నిప్పు దొరకదు. బాధ తొలగదు. ఆకాశమున నిప్పులు (తారలు) వెలుగుచున్నవి. కానీ ఒక్కటి కూడా భూమిపై పడుటలేదు. చంద్రుడు పావకమయుడైననూ, నేనభాగినిని యని తెలిసికొని అతడు కూడా అగ్నిని ప్రసరించుటలేదు. "ఓ అశోకవృక్షమా! నీవైనా నా విన్నపమును వినుము. నాశోకమును హరించి నీ పేరును సార్థకమొనర్చుకొనుము. నీ నూతన కోమలమైన ఎర్రని ఆకులు అగ్నివలెనున్నవి. అగ్నినిమ్ము, నా విరహబాధను చరమసీమకు చేరనీయవద్దు". ఈ విధముగా విరహములో పరమ వ్యాకులతనొందిన సీతాదేవిని చూచి హనుమంతుడాక్షణమును కల్పసమానముగా గడిపెను. (1–6).

దో. కపి కరి హృదయఁ బిచార, దీన్హి ముద్రికా డారి తబ ।
జను అసోక అంగార దీన్హ, హరషి ఉఠి కర గహెఉ ॥ 12 ॥

అపుడు హనుమంతుడు కొద్దిసేపు ఆలోచించి పైనుండి శ్రీరాముని ఉంగరమును సీతాదేవి ముందుపడవేసెను. తన ప్రార్థనను విని అశోకవృక్షము నిప్పు కణమును పడవేసినదని భావించి, సీతాదేవి ప్రసన్నురాలై ఆ ఉంగరమును చేతితో తీసికొనెను. (12)

చౌపాయి

తబ దేఖీ ముద్రికా మనోహర, రామ నామ అంకిత అతి సుందర ।
చకిత చితవ ముదరీ పహిచానీ, హరష బిషాద హృదయఁ అకులానీ ॥ 1
జీతి కో సకఇ అజయ రఘురాఈ, మాయా తేఁ అసి రచి నహిఁ జాఈ ।
సీతా మన బిచార కర నానా, మధుర బచన బోలెఉ హనుమానా ॥ 2
రామచంద్ర గున బరనైఁ లాగా, సునతహిఁ సీతా కర దుఖ భాగా ।
లాగీఁ సునై శ్రవన మన లాఈ, ఆదిహు తేఁ సబ కథా సునాఈ ॥ 3
శ్రవనామృత జెహిఁ కథా సుహాఈ, కహీ సో ప్రగట హోతి కిన భాఈ ।
తబ హనుమంత నికట చలి గయఊ, ఫిరి బైఠీఁ మన బిసమయ భయఊ ॥ 4
రామ దూత మైఁ మాతు జానకీ, సత్య సపథ కరునానిధాన కీ ।
యహ ముద్రికా మాతు మైఁ ఆనీ, దీన్హి రామ తుమ్హ కహఁ సహిదానీ ॥ 5
నర బానరహి సంగ కహు కైసేఁ, కహీ కథా భఇ సంగతి జైసేఁ ॥ 6

శ్రీరామనామాంకితమైన సుందరమైన ఉంగరమును చూచెను. సీతాదేవి ఉంగరమును గుర్తించి ఆశ్చర్యచకితురాలై దానిని చూడసాగెను. హర్ష విషాదములచే హృదయమునందు వ్యాకులత చెందెను. శ్రీరఘునాథుడజేయుడు. అతనినెవ్వరు జయించగలరు? యిట్టి దివ్యమైన, చిన్మయమైన ఉంగరమును ఎవ్వరూ మాయచే కల్పించలేరు" అని ఆమె ఆలోచించుచుండగా, ఆంజనేయుడు తన మధురస్వరముతో శ్రీరామచంద్రుని గుణములను వర్ణించసాగెను. వానిని వినిన సీతాదేవి దుఃఖము మాయమయ్యెను. చెవులను మనస్సును లగ్నముచేసి ఆమె వినసాగెను. పవనపుత్రుడు ప్రారంభమునుండి కథనంతయూ వినిపించెను. "శ్రవణామృతమైన ఈ సుందరకథను వినిపించినదెవ్వరు? నా ఎదుట కేలరారు." అని సీతాదేవి పలికెను. అపుడు హనుమంతుడు సమీపమునకు వచ్చెను. అతనిని చూచి సీతాదేవి ముఖమును ప్రక్కకు త్రిప్పుకొని విస్మయముతో కూర్చొనెను. హనుమంతుడు పల్కెను, "మాతా! జానకీదేవీ! నేను శ్రీరామచంద్రుని దూతను. కరుణానిధియైన శ్రీరామునిపై శపథము చేసి చెప్పుచున్నాను. ఇది సత్యము తల్లీ! ఈ యుంగరమును నేనే తెచ్చినాను. శ్రీరామచంద్రుడు మీ కొరకై ఈ గుర్తును నాకిచ్చి పంపినారు". సీతాదేవి పల్కెను, "నరుల, వానరుల సమాగమమెట్లు జరిగినది? తెలుపుము". అప్పుడు

హనుమంతుడు జరిగిన సంఘటనములన్నింటినీ వివరించెను. (1–6)

దో. కపి కే బచన సప్రేమ సుని, ఉపజా మన బిస్వాస ।
జానా మన క్రమ బచన యహ, కృపాసింధు కర దాస ॥ 13 ॥

హనుమంతుని ప్రేమభరిత వచనములను విని ఆమెకతనిపై విశ్వాసము కలిగెను. నిజముగా యితడు మనోవాక్కర్మలచే కృపాసాగరుడైన శ్రీరాముని దాసుడు" అని యామెగుర్తించెను. (13)

చౌపాయి

హరిజన జాని ప్రీతి అతి గాఢీ, సజల నయన పులకావలి బాఢీ ।
బూడత బిరహ జలధి హనుమానా, భయహు తాత మో కహుఁ జలజానా ॥ 1
అబ కహు కుసల జాఉఁ బలిహారీ, అనుజ సహిత సుఖ భవన ఖరారీ ।
కోమలచిత కృపాల రఘురాఈ, కపి కెహి హేతు ధరీ నిఠురాఈ ॥ 2
సహజ బాని సేవక సుఖదాయక, కబహుఁక సురతి కరత రఘునాయక ।
కబహుఁ నయన మమ సీతల తాతా, హోఇహహిఁ నిరఖి స్యామ మృదు గాతా ॥
బచను న ఆవ నయన భరే బారీ, అహహ నాథ హౌఁ నిపట బిసారీ ।
దేఖి పరమ బిరహాకుల సీతా, బోలా కపి మృదు బచన బినీతా ॥ 4
మాతు కుసల ప్రభు అనుజ సమేతా, తవ దుఖ దుఖీ సుకృపా నికేతా ।
జని జననీ మానహు జియఁ ఊనా, తుమ్హ తే ప్రేము రామ కేఁ దూనా ॥ 5

భగవంతుని సేవకుడని యెరిగిన తర్వాత అతనియెడల ఆమె ప్రీతి యినుమడించెను. నేత్రములు సజలమాయెను. శరీరము పులకించెను. సీతాదేవి పలికెను, "నాయనా ఆంజనేయా! విరహసముద్రములో మునుగుచున్న నన్ను రక్షించుటకు నీవు ఓడవైనావు. భగవంతుని పేరట నీకు వినతి చేసెదను. ఇపుడు ఖరారి, సుఖ నిధానమగు శ్రీరాముని, అతని తమ్ముడైన లక్ష్మణుని కుశల సమాచారమును వినిపించుము. శ్రీరఘురాముడు కోమలచిత్తుడు మరియు దయాళువు. ఆంజనేయా! యిప్పుడతడే కారణముచే నిష్ఠురత్వమును వహించెను. తన సేవకులకు సుఖమునిచ్చుటయే అతని సహజ స్వభావము. శ్రీరఘునాథుడు ఎప్పుడైనా నన్ను జ్ఞాపకము చేయునా? నాయనా! మరల నా కన్నులు వారికోమల శ్యామల శరీరమును చూచి శాంతిని పొందునా?" సీతాదేవియిట్లు పలుకుచుండగానే ఆమె నేత్రములందు దుఃఖాశ్రువులు ప్రవహించెను. హృదయము శోకతప్తమాయెను. "హే నాథా! మీరు నన్ను

పూర్తిగా మరచిపోయినారా"యని పరితపించసాగెను. విరహాకులితయైన సీతాదేవిని చూచి హనుమంతుడు తనకోమల వినమ్ర వచనములు పలికెను –"అమ్మా! అత్యంత కృపానిధియైన శ్రీరామచంద్రుడు సోదరుడు లక్ష్మణునితో సహా కుశలముగా నున్నారు. కానీ మీ దుఃఖమువలన మిక్కిలి దుఃఖితులై యున్నారు. మీరు మీ మనస్సు చిన్నబుచ్చుకోవలదు. మీకు శ్రీరామచంద్రునిపైగల ప్రేమకు రెండింతలు ఆయనకు మీపై గలదు". (1–5)

దో. రఘుపతి కర సందేసు అబ, సును జననీ ధరి ధీర ।
అస కహి కపి గదగద భయఉ, భరే బిలోచన నీర ॥ 14 ॥

మాతా! ఇప్పుడు ధైర్యము వహించి శ్రీరఘునాథుని సందేశమును వినండి. ఇట్లు చెప్పగానే హనుమంతుడు ప్రేమతో పులకితుడాయెను. ప్రేమాధిక్యతవలన కన్నుల నీరునిండెను. (14)

చౌపాయి

కహెఉ రామ బియోగ తవ సీతా, మో కహుఁ సకల భఏ బిపరీతా ।
నవ తరు కిసలయ మనహుఁ కృసానూ, కాలనిసా సమ నిసి ససి భానూ ॥ 1
కుబలయ బిపిన కుంత బన సరిసా, బారిద తపత తేల జను బరిసా ।
జే హిత రహే కరత తెఇ పీరా, ఉరగ స్వాస సమ త్రిబిధ సమీరా ॥ 2
కహేహూ తేఁ కఛు దుఖ ఘటి హోఈ, కాహి కహౌఁ యహ జాన న కోఈ।
తత్వ ప్రేమ కర మమ అరు తోరా, జానత ప్రియా ఏకు మను మోరా ॥ 3
సో మను సదా రహత తోహి పాహీఁ, జాను ప్రీతి రసు ఎతనేహి మాహీఁ ।
ప్రభు సందేసు సునత బైదేహీ, మగన ప్రేమ తన సుధి నహిఁ తేహీ ॥ 4
కహ కపి హృదయఁ ధీర ధరు మాతా, సుమిరు రామ సేవక సుఖదాతా ।
ఉర ఆనహు రఘుపతి ప్రభుతాఈ, సుని మమ బచన తజహు కదరాఈ ॥ 5

అమ్మా! ఇవి శ్రీరామచంద్రప్రభువు పలుకులు, "ఓ సీతా! నీ వియోగముచే నాకు సకల పదార్థములూ ప్రతికూలమైనవి. వృక్షముల కోమలమైన చిగురుటాకులు సహితము అగ్నితో సమానమైనవి. రాత్రులు కాళరాత్రులైనవి. చంద్రుడు సూర్యునివలె నున్నాడు. కమల వనములు ఈటెలవనముతో సమానమైనవి, మేఘములు మరుగుచున్న నూనెను వర్షించుచున్నట్లును ఉన్నవి. నాహితులుకూడా పీడించసాగిరి. త్రివిధ (శీతల, మంద, సుగంధ) పవనములు పాముల బుసలవలె విషముతో సమానమై

వేడిగానున్నవి. ఇతరులతో చెప్పుకొనుటవలన దుఃఖము కొంచెముపశమించును. కాని నేనవ్వరితో చెప్పుకోను? దీనినెవ్వరూ తెలిసికొనలేరు. ప్రియా! నీ నా ప్రేమతత్త్వము నా మనస్సునకే తెలియును. కానీ ఆ మనస్సు సదా నీవద్దనే యున్నది. ఇదియే నాప్రేమ సారాంశమని గ్రహించుము". ప్రభువుయొక్క ఈ సందేశమును వినగానే సీతాదేవి ప్రేమ వివశయై తన శరీరస్పృహనే మరచిపోయెను. హనుమంతుడు పలికెను, "మాతా! మనస్సును చిక్కబెట్టుకొనుడు. సేవకులకు సుఖప్రదాతయైన శ్రీరాముని స్మరించుడు. మనస్సులో శ్రీరఘునాథుని మహిమను ధ్యానించుడు. నా మాటవిని భీరుత్వమును త్యజించుడు. (1–5)

దో. నిసిచర నికర పతంగ సమ, రఘుపతి బాన కృసాను ।
జననీ హృదయఁ ధీర ధరు, జరే నిసాచర జాను ॥ 15 ॥

ఈ రాక్షస సమూహమును శలభములతో సమానము. శ్రీరాముని బాణము అగ్నితో సమానము. ఓ తల్లీ! ధైర్యము వహించుడు. ఈ రాక్షసులు నశించినారని భావించుడు. (15)

చౌపాయి

జౌఁ రఘుబీర హోతి సుధి పాఈ, కరతే నహిఁ బిలంబు రఘురాఈ ।
రామ బాన రబి ఉఏఁ జానకీ, తమ బరూథ కహఁ జాతుధాన కీ ॥ 1
అబహిఁ మాతు మైఁ జాఉఁ లవాఈ, ప్రభు ఆయసు నహిఁ రామ దొహాఈ ।
కఛుక దివస జననీ ధరు ధీరా, కపిన్హ సహిత అఇహహిఁ రఘుబీరా ॥ 2
నిసిచర మారి తోహి లై జైహహిఁ, తిహుఁ పుర నారదాది జసు గైహహిఁ।
హైఁ సుత కపి సబ తుమ్హహి సమానా, జాతుధాన అతి భట బలవానా ॥ 3
మోరేఁ హృదయ పరమ సందేహా, సుని కపి ప్రగట కీన్హి నిజ దేహా ।
కనక భూధరాకార సరీరా, సమర భయంకర అతిబల బీరా ॥ 4
సీతా మన భరోస తబ భయఊ, పుని లఘు రూప పవనసుత లయఊ ॥ 5

శ్రీరామచంద్రునికి మీ వార్త తెలిసియున్నట్లైతే వారేమాత్రము ఆలస్యము చేయరు. ఓ సీతమ్మ తల్లీ! శ్రీరాముని బాణములనెడి సూర్యకిరణములముందు ఈ రాక్షససేనయను చీకటి ఎట్లు నిలుచును? మాతా! నేనే మిమ్ములనిక్కడినుండి తీసుకొని పోయియుండేవాడని. కాని శ్రీరామచంద్రునిపై ప్రమాణము చేసిచెప్పుచున్నాను. నాకు ప్రభువాజ్ఞలేదు. మాతా! కొన్ని దినములవరకు

ధైర్యము వహించుడు. శ్రీరామచంద్ర ప్రభువు వానరులతో కూడి యిచ్చటికి రాగలరు. రాక్షసులను సంహరించి మిమ్ములను తీసికొనిపోగలరు. నారదాది మునులు ముల్లోకములలో వారి కీర్తిని గానము చేసెదరు". ఈ మాటలు విని సీతాదేవి పలికెను, "కుమారా! వానరులందరూ నీవలె అల్పశరీరులు, రాక్షసులు మిగులబలవంతులు, యోధులు. అందుచే నా మనసులో సందేహము కలుగుచున్నది". ఇది వినగానే హనుమంతుడు తన శరీరమును పెంచెను. అతని శరీరము బంగారు వర్ణము కలిగి మేరుపర్వత సమానముగా నుండెను. యుద్ధములో శత్రువులకు భయము గొల్పునదిగను, మహాబలముగలదిగను, వీరత్వముగలదిగను యుండెను. సీతాదేవి మనస్సు కుదుటపడెను. విశ్వాసము కలిగెను. హనుమంతుడు మరల సూక్ష్మరూపమును ధరించెను. (1–5)

దో. సును మాతా సాఖామృగ, నహిఁ బల బుద్ధి బిసాల ।
ప్రభు ప్రతాప తేఁ గరుడహిఁ, ఖాఇ పరమ లఘు బ్యాల ॥ 16 ॥

"మాతా! వినుడు. వానరులకు ఎక్కువగా బలము, బుద్ధి యుండదు. కానీ ప్రభుమహిమవలన చిన్నపాముకూడా గరుడిని తినివేయగలదు". (అనగా, మిక్కిలి బలహీనుడు కూడా గొప్ప బలవంతుని చంపగలడు). (16)

చౌపాయి

మన సంతోష సునత కపి బానీ, భగతి ప్రతాప తేజ బల సానీ ।
ఆసిష దీన్హి రామ ప్రియ జానా, హోహు తాత బల సీల నిధానా ॥ 1
అజర అమర గుననిధి సుత హోహూ, కరహుఁ బహుత రఘునాయక ఛోహూ
కరహుఁ కృపా ప్రభు అస సుని కానా, నిర్భర ప్రేమ మగన హనుమానా ॥ 2
బార బార నాఏసి పద సీసా, బోలా బచన జోరి కర కీసా ।
అబ కృతకృత్య భయఉఁ మైఁ మాతా, ఆసిష తవ అమోఘ బిఖ్యాతా ॥ 3
సునహు మాతు మోహి అతిసయ భూఖా, లాగి దేఖి సుందర ఫల రూఖా।
సును సుత కరహిఁ బిపిన రఖవారీ, పరమ సుభట రజనీచర భారీ ॥ 4
తిన్హ కర భయ మాతా మోహి నాహీఁ, జౌఁ తుమ్హ సుఖ మానహుఁ మన మాహీఁ ॥

భక్తి, ప్రతాపము, తేజస్సు, బలములతో నిండిన హనుమంతుని మాటలువిని సీతాదేవి మనస్సు మిక్కిలి సంతసించెను. ఆంజనేయుడు శ్రీరామునికత్యంత ప్రియమైనవాడని తెలిసికొని సీతాదేవి, "కుమారా! నీవు బలమునకు, శీలమునకు నిధివగుదువు" అని ఆశీర్వదించెను. "కుమారా! నీవు

జరామరణములు లేనివాడవై, సద్గుణఖనివై, శ్రీరఘునాథునికత్యంత ప్రేమపాత్రుడవగుదువు. ప్రభువు నీపై కృప జూపుగాక!". ఈ మాటలు వినగానే హనుమంతుడు పూర్తిగా ప్రేమమగ్నుడాయెను. సీతాదేవికి మాటిమాటికీ ప్రణమిల్లుచూ చేతులు జోడించి యిట్లు పలికెను, "తల్లీ! నేనిప్పుడు సఫలమనోరథుడనై కృతకృత్యుడనైతిని. మీయాశీర్వాదమమోఘము. ఇది ఎల్లరెరిగిన సత్యము. అమ్మా మధురమైన ఈ ఫల వృక్షముల చూచిన నాకు మిక్కిలి ఆకలిగానున్నది. సీతాదేవి పలికెను, "నాయనా! బలిష్ఠులైన రాక్షసయోధులీ వనమును రక్షించుచున్నారు". హనుమంతుడు పలికెను, "అమ్మా! మీరు మనస్సులో ప్రసన్నులైనచో నాకీ రాక్షసులవలన భయమేమాత్రము లేదు". (1–5)

దో. దేఖి బుద్ధి బల నిపున కపి, కహేఉ జానకీఁ జాహు ।
రఘుపతి చరన హృదయఁ ధరి, తాత మధుర ఫల ఖాహు ॥ 17 ॥

బుద్ధి బలములందు హనుమంతుడు నిపుణుడని గ్రహించి జానకీదేవి పలికెను, "నాయనా! పొమ్ము, శ్రీరామచంద్రుని చరణములందు నీ మనస్సులగ్నము చేసి ఈ మధురఫలముల నారగించుము". (17)

చౌపాయి

చలేఉ నాఇ సిరు పైఠేఉ బాగా, ఫల ఖాఏసి తరు తోరైఁ లాగా ।
రహే తహాఁ బహు భట రఖవారే, కఛు మారేసి కఛు జాఇ పుకారే ॥ 1
నాథ ఏక ఆవా కపి భారీ, తేహిఁ అసోక బాటికా ఉజారీ ।
ఖాఏసి ఫల అరు బిటప ఉపారే, రచ్ఛక మర్ది మర్ది మహి డారే ॥ 2
సుని రావన పఠఏ భట నానా, తిన్హహి దేఖి గర్జేఉ హనుమానా ।
సబ రజనీచర కపి సంఘారే, గఏ పుకారత కఛు అధమారే ॥ 3
పుని పఠయఉ తేహిఁ అచ్ఛకుమారా, చలా సంగ లై సుభట అపారా ।
ఆవత దేఖి బిటప గహి తర్జా, తాహి నిపాతి మహాధుని గర్జా ॥ 4

అంజనేయుడు సీతాదేవికి శిరసా నమస్కరించి వనమున ప్రవేశించెను. అక్కడ ఫలములను తినుటయే గాక వృక్షములను కూలద్రోయసాగెను. అక్కడ అనేక రాక్షసయోధులు వనరక్షకులుగా నుండిరి. వారిలో కొందరినతడు చంపివేసెను. మిగిలిన కొందరు రావణుని వద్దకుపోయి మొరపెట్టుకొనిరి. "ప్రభూ! ఒక పెద్ద వానరము వచ్చి అశోకవనమును నాశనము చేసినది.

పండ్లనారగించి చెట్లను కూలదోసినది. వనరక్షకులను బాగుగామర్దించి దూరముగా విసిరివేసినది." ఈ మాటలు విని రావణుడు అనేక మంది యోధులను పంపెను. వారిని చూచి హనుమంతుడు గర్జించుచూ రాక్షసులందరినీ హతమార్చెను. కొందరు చావునుండి తప్పించుకొని పారిపోయిరి. పిదపరావణుడు తన తనయుడైన అక్షకుమారుని పంపెను. అతడు సంగ్రామ నిపుణులైన యోధులను తీసికొనివచ్చెను. అతని రాకను చూచి హనుమంతుడు ఒక వృక్షమును పెకలించి యుద్ధమునకు ప్రేరేపించెను. అతనిని చంపి ఘోరముగా గర్జించెను. (1–4)

దో. కఛు మారెసి కఛు మర్దెసి, కఛు మిలఏసి ధరి ధూరి ।
కఛు పుని జాఇ పుకారే, ప్రభు మర్కట బల భూరి ॥ 18 ॥

రావణునిచే పంపబడిన యోధులలో కొందరిని చంపెను. కొందరిని మర్దించెను. మరికొందరిని పట్టుకొని మట్టిలో కలిపెను. కొందరు తప్పించుకొనిపోయి రావణునికి మొరపెట్టుకొనిరి, "ప్రభూ! ఆ వానరుడు మిక్కిలి బలశాలి." (18)

చౌపాయి

సుని సుత బధ లంకేస రిసానా, పఠఏసి మేఘనాద బలవానా ।
మరసి జని సుత బాఁధేసు తాహీ, దేఖిఅ కపిహి కహాఁ కర ఆహీ ॥ 1
చలా ఇంద్రజిత అతులిత జోధా, బంధు నిధన సుని ఉపజా క్రోధా ।
కపి దేఖా దారున భట ఆవా, కటకటాఇ గర్జా అరు ధావా ॥ 2
అతి బిసాల తరు ఏక ఉపారా, బిరథ కీన్హ లంకేస కుమారా ।
రహే మహాభట తాకే సంగా, గహి గహి కపి మర్దఇ నిజ అంగా ॥ 3
తిన్హహి నిపాతి తాహి సన బాజా, భిరే జుగల మానహుఁ గజరాజా ।
ముఠికా మారి చఢా తరు జాఈ, తాహి ఏక ఛన మురుఛా ఆఈ ॥ 4
ఉఠి బహోరి కీన్హిసి బహు మాయా, జీతి న జాఇ ప్రభంజన జాయా ॥ 5

పుత్రుని మరణవార్తను విని లంకేశుడు కోపముతో మండిపడెను. వెంటనే తనజ్యేష్ఠ కుమారుడైన మేఘనాధుని పంపెను. అతనితో పలికెను, "కుమారా! ఆ వానరుని చంపవలదు. కేవలము బంధించి తీసుకొనిరమ్ము. అతడెక్కడి వాడో చూచెదము" ఇంద్రుని జయించిన మేఘనాధుడు అతులిత బలశాలి. తమ్ముని మరణవార్త విని మిక్కిలి కృద్ధుడాయెను. ఈసారి మిక్కిలి భయంకరుడైన యోధుడు వచ్చినాడని హనుమంతుడు గ్రహించెను. పండ్లుపటపట కొరుకుచూ,

గర్జించుచూ అతనిమీద పడెను. ఒక మహావృక్షమును పెకలించి, రావణపుత్రునిపై వేసి అతనిని విరథునిగా చేసెను. అతనితోపాటున్న పరాక్రమశాలులైన యోధులనొక్కొక్కరినీ పట్టుకొని తన శరీర బలముతో నలిపివేసెను. వారినందరినీ చంపి హనుమంతుడు మేఘనాధునితో పోరాడసాగెను. రెండు శ్రేష్ఠ గజములు ద్వంద్వయుద్ధము చేయుచున్నట్లుండెను. మేఘనాధుని పిడికిలితో కొట్టి హనుమంతుడు వృక్షముపైనెక్కెను. మేఘనాధుడు కొద్దిసేపు మూర్ఛపోయెను. అతడు తిరిగిలేచి అనేక విధముల మాయలు పన్నెను. కాని పవన పుత్రుని అతడు జయించలేకపోయెను. (1–5)

దో. బ్రహ్మ అస్త్ర తేహి సాంధా, కపి మన కీన్హ బిచార ।
జౌం న బ్రహ్మసర మానఉం, మహిమా మిటఇ అపార ॥ 19 ॥

చివరకు మేఘనాధుడు బ్రహ్మాస్త్రమును సంధించి ప్రయోగించెను. ఆంజనేయుడు మనస్సులో ఆలోచించెను, "నేను బ్రహ్మాస్త్రమును గౌరవించనిచో, దాని యపారమహిమ వ్యర్థమగును". (19)

చౌపాయి

బ్రహ్మబాన కపి కహుం తెహిం మారా, పరతిహుం బార కటకు సంఘారా ।
తేహిం దేఖా కపి మురుఛిత భయఉ, నాగపాస బాంధేసి లై గయఉ ॥ 1
జాసు నామ జపి సునహు భవానీ, భవ బంధన కాటహిం నర గ్యానీ ।
తాసు దూత కి బంధ తరు ఆవా, ప్రభు కారజ లగి కపిహిం బంధావా ॥ 2
కపి బంధన సుని నిసిచర ధాఏ, కౌతుక లాగి సభాం సబ ఆఏ ।
దసముఖ సభా దీఖి కపి జాఈ, కహి న జాఇ కఛు అతి ప్రభుతాఈ ॥ 3
కర జోరేం సుర దిసిప బినీతా, భృకుటి బిలోకత సకల సభీతా ।
దేఖి ప్రతాప న కపి మన సంకా, జిమి అహిగన మహుం గరుడ అసంకా ॥ 4

మేఘనాధుడు ప్రయోగించిన బ్రహ్మాస్త్రము తగలగానే హనుమంతుడు వృక్షమునుండి క్రిందపడెను. పడునపుడు కూడా శత్రుసైన్యముననేకముగా హతమొనర్చెను. ఆంజనేయుడు మూర్ఛితుడగుట చూచి మేఘనాధుడతనిని నాగపాశముతో బంధించి తీసుకొని పోయెను. (శివుడు పల్కుచున్నాడు) పార్వతీ! వినుము. ఏ రామచంద్రప్రభు నామజపముచే మనుష్యులు సంసార బంధములనుండి విముక్తులయ్యెదరో, అట్టి శ్రీరాముని దూత బంధములో చిక్కునా? కాని తన స్వామి కైంకర్యమునకై భక్తుడైన ఆంజనేయుడు తననుతాను

బంధించుకొనెను." వానరుడు బంధించబడినాడని విని రాక్షసులందరు పరుగెత్తుకొని కుతూహలముతో చూచుటకు సభకు వచ్చిరి. హనుమంతుడు కూడ వచ్చి దశముఖుని సభను చూచెను. అపారమైన ఆ ఐశ్వర్యమును వర్ణింప నలవికాదు. దేవతలు, దిక్పాలకులు కూడ చేతులు కట్టుకుని వినయముతో నిలుచుండి అందరూ రావణుని చూపులకు భయపడుచుండిరి. రావణుని ప్రతాపమును చూచి హనుమంతుడేమాత్రము కూడా భయపడలేదు. సర్పసమూహములో గరుత్మంతునివలె నతడు నిర్భయుడై నిలుచుండెను.(1–4)

దో. కపిహి బిలోకి దసానన, బిహసా కహి దుర్బాద ।
సుత బధ సురతి కీన్హి పుని, ఉపజా హృదయం బిషాద ॥ 20 ॥

దశాననుడు హనుమంతుని చూచి దుర్భాషలాడుచూ నవ్వెను. కాని తన పుత్రుని మరణము జ్ఞప్తికి రాగానే మనస్సున విషాదము కలిగెను. (20)

చౌపాయి

కహ లంకేస కవన తైం కీసా, కేహి కేం బల ఘాలేహి బన ఖీసా ।
కీ ధౌం శ్రవన సునెహి నహిం మోహీ, దేఖఉం అతి అసంక సఠ తోహీ ॥ 1
మారే నిసిచర కెహిం అపరాధా, కహు సఠ తోహి న ప్రాన కఇ బాధా ।
సును రావన బ్రహ్మాండ నికాయా, పాఇ జాసు బల బిరచతి మాయా ॥ 2
జాకేం బల బిరంచి హరి ఈసా, పాలత సృజత హరత దససీసా ।
జా బల సీస ధరత సహసానన, అండకోస సమేత గిరి కానన ॥ 3
ధరఇ జో బిబిధ దేహ సురత్రాతా, తుమ్హ సే సఠన్హ సిఖావను దాతా ।
హర కోదండ కఠిన జేహి భంజా, తెహి సమేత నృప దల మద గంజా ॥ 4
ఖర దూషన త్రిసిరా అరు బాలీ, బధే సకల అతులిత బలసాలీ ॥ 5

లంకేశ్వరుడిట్లు పలికెను, "ఓ వానరమా, నీవెవరు? ఎవరి బలమును విశ్వసించి నీవు వనములోని వృక్షములన్నింటినీ నేలకూల్చితివి? నీ వెప్పుడైనా నా పేరును నాయశస్సును విన్నావా? అరే ఓ శఠుడా! నీ వత్యంత నిర్భయుడవుగా కనబడుచున్నావు. ఏ అపరాధమునకు నీవు రాక్షసులను హతమొనర్చితివి? మూర్ఖుడా! చెప్పుము. నీకు ప్రాణములు పోవునని భయము లేదా?" ఆంజనేయుడు బదులు పలికెను – "ఓ రావణా! దశాననా! వినుము, ఎవరి బలమువలన ప్రకృతి సమస్త బ్రహ్మాండసమూహములను సృజించునో, ఎవరి బలమువలన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు జగత్తు సృష్టి, పాలన,

లయములొనర్చెదరో, ఎవరి బలమువలన సహస్ర ఫణములుగల శేషుడు పర్వతములు వనములుగల ఈ బ్రహ్మాండమును తన శిరస్సున ధరించునో, ఎవరైతే దేవతలను రక్షించుటకు వివిధశరీరములను ధరించునో, ఎవరు నీలాంటి మూర్ఖులను శిక్షించునో, ఎవరైతే కఠినమైన శివధనస్సును విరిచి నీతోసహా రాకుమారుల మదమణచెనో, ఎవరైతే ఖర, దూషణ, త్రిశిరులను, వాలి మొదలగు బలశాలులను వధించెనో, – (1–5)

దో. జాకే బల లవలేస తేఁ, జితెహు చరాచర ఝూరి ।
తాసు దూత మైఁ జా కరి, హరి ఆనెహు ప్రియ నారి ॥ 21 ॥

ఎవ్వరి బలములోని లవలేశముచే నీవు సమస్త చరాచరజగత్తును జయించగలిగితివో, ఎవరి ప్రియపత్నిని నీవు దొంగలించితివో, అతని దూతగా నన్నెరుగుము. (21)

చౌపాయి

జానఉఁ మైఁ తుమ్హారి ప్రభుతాఈ, సహసబాహు సన పరీ లరాఈ ।
సమర బాలి సన కరి జసు పావా, సుని కపి బచన బిహసి బిహరావా ॥ 1
ఖాయఉఁ ఫల ప్రభు లాగీ భూఖా, కపి సుభావ తేఁ తోరేఉఁ రూఖా ।
సబ కేఁ దేహ పరమ ప్రియ స్వామీ, మారహిఁ మోహి కుమారగ గామీ ॥ 2
జిన్హ మొహి మారా తే మైఁ మారే, తెహి పర బాఁధేఉఁ తనయఁ తుమ్హారే ।
మోహి న కఛు బాఁధే కఇ లాజా, కీన్హ చహఉఁ నిజ ప్రభు కర కాజా ॥ 3
బినతీ కరఉఁ జోరి కర రావన, సునహు మాన తజి మోర సిఖావన ।
దేఖహు తుమ్హ నిజ కులహి బిచారీ, భ్రమ తజి భజహు భగత భయ హారీ॥ 4
జాకేఁ డర అతి కాల డెరాఈ, జో సుర అసుర చరాచర ఖాఈ ।
తాసోఁ బయరు కబహుఁ నహిఁ కీజై, మోరే కహేఁ జానకీ దీజై ॥ 5

నీ సామర్థ్యమును నేను బాగా ఎరుగుదును. సహస్ర బాహువుతో నీవు పోరాడినావు. వాలితో యుద్ధము చేసి యశమును సంపాదించితివి. (సహస్ర బాహువు నిన్ను కట్టివేస్తే, పులస్త్యముని నిన్ను విడిపించెను. అదే సహస్ర బాహువును పరశురాముడోడించెను. ఆ పరశురాముడు శ్రీరామచంద్రునిచే నోడింపబడెను. వాలి నిన్ను తన చంకలో నిరికించుకొనెను. అట్టి వాలిని శ్రీరాముడు సంహరించెను. నేనట్టి శ్రీరాముని దూతను.) హనుమంతుని గోప్య వచనములను విని రావణుడు నవ్వి ఊరకుండెను. ఆంజనేయుడు మరల

పల్కెను, "ఓ రాక్షసరాజా! నాకు ఆకలివేయుచుండెను. కావున పండ్లుతిన్నాను. వానరస్వభావముచేత చెట్లను విరచినాను. ఓ నిశాచరరాజా! శరీరమందరికీ ప్రియమైనది. దుర్మార్గులైన రాక్షసులు నన్ను కొట్టితే నేను వారిని కొట్టినాను. అప్పటికే మీ పుత్రుడు మేఘనాధుడు నన్ను బంధించినాడు. కానీ నేనతనిచే కట్టుబడుటలో నాకు లజ్జ వేయుటలేదు. నేను నా స్వామికార్యమును నేరవేర్చదలచినాను. రావణా! చేతులు జోడించి నిన్ను ప్రార్థించెదను. అహంకారమును వదలి నామాట వినుము. మీరు మీ వంశమర్యాదను ఆలోచించండి. భ్రమను వదలి భక్తుల భయమును పారద్రోలు భగవంతుని భజించుము. సురాసురులనే కాదు, సమస్త చరాచరజగత్తును కూడా లయమొనర్చు కాలుడు ఎవ్వరికి భయపడునో, అట్టి భగవంతునితో వైరమును ఎన్నడూ చేయవద్దు. నా మాటలు విని జానకీదేవిని యిచ్చివేయుము." (1–5)

దో. ప్రనతపాల రఘునాయక, కరునా సింధు ఖరారి ।
గఏఁ సరన ప్రభు రాఖిహైఁ, తవ అపరాధ బిసారి ॥ 22 ॥

ఖరుని సంహరించిన శ్రీరఘునాథుడు శరణాగత వత్సలుడు. కరుణాసాగరుడు. శరణుజొచ్చినచో ప్రభువు మీయపరాధములను క్షమించి, మిమ్ము కాపాడును. (22)

చౌపాయి

రామ చరన పంకజ ఉర ధరహూ, లంకా అచల రాజు తుమ్హ కరహూ ।
రిషి పులస్తి జసు బిమల మయంకా, తెహి ససి మహుఁ జని హోహు కలంకా ॥ 1
రామ నామ బిను గిరా న సోహా, దేఖు బిచారి త్యాగి మద మోహా ।
బసన హీన నహిఁ సోహ సురారీ, సబ భూషన భూషిత బర నారీ ॥ 2
రామ బిముఖ సంపతి ప్రభుతాఈ, జాఇ రహీ పాఈ బిను పాఈ ।
సజల మూల జిన్హ సరితన్హ నాహీఁ, బరషి గఏఁ పుని తబహిఁ సుఖాహీఁ॥ 3
సును దసకంఠ కహఉఁ పన రోపీ, బిముఖ రామ త్రాతా నహిఁ కోపీ ।
సంకర సహస బిష్ను అజ తోహీ, సకహిఁ న రాఖి రామ కర ద్రోహీ ॥ 4

శ్రీరామమూర్తి చరణకమలములను నీ మనస్సున ధ్యానించుము. లంకారాజ్యమును అచంచలముగా పాలించుము. పులస్త్యఋషి యశస్సనెడి నిర్మల చంద్రునిలో నీవు కళంకము కావలదు. రామనామము లేని వాణి శోభించదు. మదమును, మోహమును వదలి ఆలోచించుము. ఓ సురారీ!

ఆభరణములచే అలంకరించబడిన అందమైన స్త్రీకూడా వస్త్రములు లేనిచో శోభించదు. శ్రీరామునికి విముఖుడైన పురుషుని సంపద, అధికారము నష్టమగును. అవి ఉన్ననూ లేనట్లే. ఏ నదుల మూలమునందు నిత్యజలస్రోతముండదో (అనగా వర్షముపై ఆధారపడునో) అవి వర్షాకాలము పోగానే వెంటనే ఎండిపోవును. ఓ దశాననా! వినుము. నేను ప్రతిజ్ఞ చేసిచెప్పుచున్నాను. శ్రీరామునికి విముఖుడైన వ్యక్తిని ఎవ్వరూ రక్షించలేరు. శ్రీరాముని యెడల వైరము బూనిన నిన్ను వేలకొలది బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కూడా రక్షించలేరు. (1–4)

దో. మోహమూల బహు సూల ప్రద, త్యాగహు తమ అభిమాన ।
భజహు రామ రఘునాయక, కృపా సింధు భగవాన ॥ 23 ॥

మోహజనితమైన, దుఃఖప్రదమైన, తమోగుణ ప్రధానమైన అహంకారమును వదులుము. రఘుకుల ప్రభువు, కృపాసాగరుడైన శ్రీరామమూర్తిని భజించుము. (23)

చౌపాయి

జదపి కహీ కపి అతి హిత బానీ, భగతి బిబేక బిరతి నయ సానీ ।
బోలా బిహసి మహా అభిమానీ, మిలా హమహి కపి గుర బడ గ్యానీ ॥ 1
మృత్యు నికట ఆఈ ఖల తోహీ, లాగేసి అధమ సిఖావన మోహీ ।
ఉలటా హోఇహి కహ హనుమానా, మతిభ్రమ తోర ప్రగట మైఁ జానా ॥ 2
సుని కపి బచన బహుత ఖిసిఆనా, బేగి న హరహు మూఢ కర ప్రానా ।
సునత నిసాచర మారన ధాఏ, సచివన్హ సహిత బిభీషను ఆఏ ॥ 3
నాఇ సీస కరి బినయ బహూతా, నీతి బిరోధ న మారిఅ దూతా ।
ఆన దండ కఛు కరిఅ గోసాఁఈ, సబహీఁ కహా మంత్ర భల భాఈ ॥ 4
సునత బిహసి బోలా దసకంధర, అంగ భంగ కరి పఠఇఅ బందర ॥ 5

హనుమంతుడు భక్తి, జ్ఞాన, వైరాగ్యములు, నీతితో కూడిన హితవాక్యములు పలికిననూ, దురభిమానియైన రావణుడు వ్యంగ్యముగా నవ్వుచూ, "మాకు గొప్ప జ్ఞానియైన వానరము గురువుగా లభించినది" యని పలికెను "మూర్ఖుడా! నీకు మృత్యువు సమీపించినది. అందులకే మాకుపదేశమిచ్చుచున్నావు" అని పలికెను. హనుమంతుడు పలికెను, "నిక్కముగా దీనికి వ్యతిరేకముగా జరుగును. (అనగా మృత్యువు నీకు

సమీపించినది. నాకు కాదు.) నీ బుద్ధి వక్రించినదని నేను ప్రత్యక్షముగా తెలిసికొనుచున్నాను". హనుమంతుని పలుకులు విని కుపితుడైన రావణుడు పలికెను, "ఎవరక్కడ? ఈ మూర్ఖుని ప్రాణములు వెంటనే ఏల హరించరు? నిశాచరులీమాట వినగానే అతనిని చంపుటకు పరుగెత్తుకొని వచ్చిరి. అదే సమయమున మంత్రులతోపాటు విభీషణుడక్కడికి వచ్చెను. అతడు రావణునికి శిరసా నమస్కరించి వినయముతో పలికెను, "ఓ స్వామీ! దూతను చంపరాదు. ఇది నీతి విరుద్ధము. ఏదైనా వేరే శిక్ష విధించుడు". ఈ సలహాయుత్తమమైనదని అందరూ పలికిరి. ఇది విని రావణుడు నవ్వి పలికెను, "సరే, పోనిమ్ము, ఈ వానరమును అంగభంగము చేసి పంపుడు." (1–5)

దో. కపి కేఁ మమతా పూఁఛ పర, సబహి కహఉఁ సముఝాఈ ।
తేల బోరి పట బాఁధి పుని, పావక దేహు లగాఇ ॥ 24 ॥

వానరములకు తమ వాలమునందు ప్రీతియుండును. కావున నూనెలో బట్టలను ముంచి వీని వాలమునకు చుట్టి నిప్పుపెట్టుడు. (24)

చౌపాయి

పూఁఛహీన బానర తహఁ జాఇహి, తబ సఠ నిజ నాథహి లఇ ఆఇహి ।
జిన్హ కై కీన్హిసి బహుత బడాఈ, దేఖఉఁ మైఁ తిన్హ కై ప్రభుతాఈ ॥ 1
బచన సునత కపి మన ముసుకానా, భఇ సహాయ సారద మైఁ జానా ।
జాతుధాన సుని రావన బచనా, లాగే రచైఁ మూఢ సోఇ రచనా ॥ 2
రహా న నగర బసన ఘృత తేలా, బాఢీ పూఁఛ కీన్హ కపి ఖేలా ।
కౌతుక కహఁ ఆఏ పురబాసీ, మారహిఁ చరన కరహిఁ బహు హాఁసీ ॥ 3
బాజహిఁ ఢోల దేహిఁ సబ తారీ, నగర ఫేరి పుని పూఁఛ ప్రజారీ ।
పావక జరత దేఖి హనుమంతా, భయఉ పరమ లఘురూప తురంతా ॥ 4
నిబుకి చఢేఉ కపి కనక అటారీఁ, భఈఁ సభీత నిసాచర నారీఁ ॥ 5

వాలము లేని ఈ వానరము తిరిగిపోయి, తన స్వామిని వెంటబెట్టుకొని వచ్చును. ఇతనంతగా పొగడిన యితని ప్రభు సామర్థ్యమును చూచెదగాక!" రావణుని మాటలు వినగానే ఆంజనేయుడు మనస్సులోనే నవ్వుకొనుచూ ఆలోచించెను "ఇట్టి బుద్ధి కలుగుటలో సరస్వతీదేవి సహాయము చేసినది." రావణుని మాటను విని మూఢరాక్షసులు నిప్పంటించుటకు ప్రారంభించిరి. ఆంజనేయుడు లీలగా తన వాలమును అపరిమితంగా పెంచెను. నగరములోని

బట్టలు, నెయ్యి, నూనె మిగలలేదు. వారు హనుమంతుని కాళ్ళతో తన్నుచూ గేలిచేయసాగిరి. డోలువాయించుచూ, చప్పట్లు కొట్టుచూ వారు హనుమంతుని నగరమంతయూ త్రిప్పి, వాలమునకు నిప్పంటించిరి. అగ్ని మండును చూచి హనుమంతుడు వెంటనే అతిలాఘవముతో బంధములు విడిపించుకొని బంగారు ప్రాకారములపై దుముకసాగెను. అది చూచి రాక్షసస్త్రీలందరూ భయపడిరి.(1–5)

దో. హరి ప్రేరిత తెహి అవసర, చలే మరుత ఉనచాసీ ।
అట్టహాస కరి గర్జా, కపి బఢి లాగ అకాసీ ॥ 25 ॥

ఆ సమయుననే భగవంతుని ప్రేరణచే నలభైతొమ్మిది వాయువులొక్కసారిగా వీచసాగెను. హనుమంతుడు అట్టహాసముచేయుచూ గర్జించుచూ, ఆకాశమంత ఎత్తునకు పెరిగెను. (25)

చౌపాయి

దేహ బిసాల పరమ హరుఆఈ, మందిర తేఁ మందిర చఢ ధాఈ ।
జరఇ నగర భా లోగ బిహాలా, ఝపట లపట బహు కోటి కరాలా ॥ 1
తాత మాతు హా సునిఅ పుకారా, ఎహిఁ అవసర కో హమహి ఉబారా ।
హమ జో కహా యహ కపి నహిఁ హోఈ, బానర రూప ధరేఁ సుర కోఈ ॥ 2
సాధు అవగ్యా కర ఫలు ఐసా, జరఇ నగర అనాథ కర జైసా ।
జారా నగరు నిమిష ఎక మాహీఁ, ఏక బిభీషన కర గృహ నాహీఁ ॥ 3
తాకర దూత అనల జేహిఁ సిరిజా, జరా న సో తేహి కారన గిరిజా ।
ఉలటి పలటి లంకా సబ జారీ, కూది పరా పుని సింధు మఝారీ ॥ 4

శరీరము విశాలమైననూ, మిక్కిలి లాఘవముగానుండి ఒక భవనమునుండి మరొక భవనముపైకి దుముకుచూ పోయెను. నగరమంతయూ మంటలలో చిక్కుకొనెను. ప్రజలు వ్యాకులులైరి. అగ్ని కరాళ జ్వాలలు అన్ని దిశలా వ్యాపించెను. అందరూ విలపించుచూ "అయ్యా అమ్మా, ఈ సమయమున మమ్ము రక్షించు వారెవ్వరు?" యని అరవసాగిరి. "ఇతడు వానరుడుకాడు. వానరరూపమున ఎవ్వరో దేవతయని మేము ముందే తెల్పితిమి" సాధుసజ్జనుల నవహేళన చేసిన ఫలితమిట్లే యుండును. నగరమంతయూ అనాథమై తగలబడుచున్నది. హనుమంతుడు ఒక్కక్షణంలో నగరమంతయూ అగ్నికి ఆహుతి చేసెను. ఒక్క విభీషణుని యింటిని మాత్రము కాల్చ లేదు. (శివుడు పల్కుచున్నాడు)"ఓ పార్వతీ! అగ్నిని సృష్టించిన భగవంతునికి

హనుమంతుడు దూత, కావున అతడు కాలలేదు. అటునిటు తిరుగుచూ లంకనంతయూ కాల్చి, చివరకు ఎగిరి సముద్రములో దుమికెను." (1–4)

దో. పూఁఛ బుఝాఇ ఖోఇ శ్రమ, ధరి లఘు రూప బహోరి ।
జనకసుతా కేఁ ఆగేఁ, ఠాఢ భయఉ కర జోరి ॥ 26 ॥

వాలమునకున్న అగ్నిని చల్లార్చి అలసటను తీర్చుకొని చిన్న రూపమును ధరించి హనుమంతుడు సీతాదేవి సమ్ముఖమునకు మరల వచ్చి చేతులు జోడించి నిలబడెను. (26)

చౌపాయి

మాతు మోహి దీజే కఛు చీన్హా, జైసేఁ రఘునాయక మోహి దీన్హా ।
చూడామని ఉతారి తబ దయఊ, హరష సమేత పవనసుత లయఊ ॥ 1
కహేహు తాత అస మోర ప్రనామా, సబ ప్రకార ప్రభు పూరనకామా ।
దీన దయాల బిరిదు సంభారీ, హరహు నాథ మమ సంకట భారీ ॥ 2
తాత సక్రసుత కథా సునాఎహు, బాన ప్రతాప ప్రభుహి సముఝాఎహు ।
మాస దివస మహుఁ నాథు న ఆవా, తౌ పుని మోహి జిఅత నహిఁ పావా ॥ 3
కహు కపి కెహి బిధి రాఖౌఁ ప్రానా, తుమ్హహూ తాత కహత అబ జానా ।
తోహి దేఖి సీతలి భఇ ఛాతీ, పుని మో కహుఁ సోఇ దిను సోఇ రాతీ ॥ 4

ఆంజనేయుడు సీతాదేవితో పలికెను, "అమ్మా! శ్రీరఘునాథుడు ఇచ్చినట్లుగా, మీరు నాకేదైనా చిహ్నముసీయండి" అపుడు సీతాదేవి తన చూడామణిని తీసియిచ్చెను. హనుమంతుడు దానినానందముతో తీసికొనెను. సీతాదేవి పలికెను, "నాయనా! ప్రభువునకు నా ప్రణామములందజేసి ఈ విధముగా నా పలుకులను వినిపించుము, "ప్రభూ! మీరు పూర్ణకాములు. ఐననూ దీనులు, దుఃఖితులపట్ల దయ చూపుటయే మీ సహజస్వభావము. నేను దీనురాలిని. మీ స్వభావమును తలంచి నా గొప్పసంకటమును దూరముచేయుడు". నాయనా! నీవు ఇంద్రపుత్రుడైన జయంతుని కథను వినిపించుము. ప్రభువునకు తన బాణముల ప్రతాపమును జ్ఞప్తికితెమ్ము. ప్రభువు నెలలో రానిచో, నేను జీవించి యుండను. హనుమా! నేనే విధముగా ప్రాణములు నిలుపుకొందును చెప్పుము. నీవు తిరిగి పోవుటకడుగుచున్నావు. నిన్ను చూచి నా మనస్సు చల్లారినది. ఇపుడు అదే మాదిరి పగలు రాత్రియూ నా కొరకు మరల ఏర్పడును.

దో. జన కసుతహి సముఝాఇ కరి, బహు బిధి ధీరజు దీన్హ ।
చరన కమల సిరు నాఇ కపి, గవను రామ పహిం కీన్హ ॥ 27 ॥

హనుమంతుడు సీతాదేవికి నచ్చజెప్పి అనేకవిధముల ఓదార్చెను. ఆమె చరణములకు శిరసా ప్రణమిల్లి, శ్రీరామునివద్దకు బయలుదేరెను. (27)

చౌపాయి

చలత మహాధుని గర్జేసి భారీ, గర్భ స్రవహిం సుని నిసిచర నారీ ।
నాఘి సిన్ధు ఎహి పారహి ఆవా, సబధ కిలికిలా కపిన్హ సునావా ॥ 1
హరషే సబ బిలోకి హనుమానా, నూతన జన్మ కపిన్హ తబ జానా ।
ముఖ ప్రసన్న తన తేజ బిరాజా, కీన్హేసి రామచంద్ర కర కాజా ॥ 2
మిలే సకల అతి భఏ సుఖారీ, తలఫత మీన పావ జిమి బారీ ।
చలే హరషి రఘునాయక పాసా, పూంఛత కహత నవల ఇతిహాసా ॥ 3
తబ మధుబన భీతర సబ ఆఏ, అంగద సంమత మధు ఫల ఖాఏ ।
రఖవారే జబ బరజన లాగే, ముష్టి ప్రహార హనత సబ భాగే ॥ 4

తిరిగిపోవునప్పుడు హనుమంతుడు మహాధ్వనితో గర్జనచేసెను. ఆ గర్జనను వినిన రాక్షస స్త్రీలకు గర్భపాతమాయెను. సముద్రముదాటి ఇవతలి తీరమునకు చేరిన ఆంజనేయుడు వానరులను చూచి గొప్ప హర్షధ్వని చేసెను. హనుమంతుని చూచిన వానరులు ప్రసన్నులై నూతన జన్మనుపొందినట్లు సంతోషించిరి. హనుమంతుని ముఖము ప్రసన్నమై, శరీరము తేజోవంతమైయుండెను. ఇది చూచి శ్రీరామకార్యము నెరవేరినదని అందరూ తెలిసికొనిరి. నీరులేక విలవిల కొట్టుకొను చేపలకు నీరు లభించినట్లు, వానరులు ఆంజనేయుని చూచి చాలా హర్షితులైరి. అందరూ ప్రసన్నులై ఈ నూతన వృత్తాంతములడుగుచూ, చెప్పుచూ శ్రీరఘునాథుని వద్దకు బయలుదేరి త్రోవలో మధువనమును ప్రవేశించి అంగదుని అనుజ్ఞతో తీయని ఫలములనారగించిరి. వనరక్షకులు వారినాపగా, వారిని ముష్టి ఘాతములతో తరిమివేసిరి. (1-4)

దో. జాఇ పుకారే తే సబ, బన ఉజార జుబరాజ్ ।
సుని సుగ్రీవ హరష కపి, కరి ఆఏ ప్రభు కాజ్ ॥ 28 ॥

వారు పోయి "యువరాజు అంగదుడు వనమును నాశనము చేసినాడు" యని సుగ్రీవునితో చెప్పిరి. ఇది వినిన సుగ్రీవుడు వానరులు ప్రభుకార్యమును సాధించుకొని వచ్చినారని తలచి సంతోషించెను. (28)

చౌపాయి

జౌం న హోతి సీతా సుధి పాఈ, మధుబన కే ఫల సకహిం కి ఖాఈ ।
ఎహి బిధి మన బిచార కర రాజా, ఆఇ గఏ కపి సహిత సమాజా ॥ 1
ఆఇ సబన్హి నావా పద సీసా, మిలేఉ సబన్హి అతి ప్రేమ కపీసా ।
పూంఛీ కుసల కుసల పద దేఖీ, రామ కృపాం భా కాజు బిసేషీ ॥ 2
నాథ కాజు కీన్హేఉ హనుమానా, రాఖే సకల కపిన్హ కే ప్రానా ।
సుని సుగ్రీవ బహురి తేహి మిలేఊ, కపిన్హ సహిత రఘుపతి పహిం చలేఊ ॥ 3
రామ కపిన్హ జబ ఆవత దేఖా, కిఏం కాజు మన హరష బిసేషా ।
ఫటిక సిలా బైఠే ద్వౌ భాఈ, పరే సకల కపి చరనన్హి జాఈ ॥ 4

వారు సీతాదేవి సమాచారమును తెలిసికొనిరానిచో మధువనములోని ఫలములనారగించెడివారా? ఈ విధముగా సుగ్రీవుడాలోచించుచుండగనే వానరులందరూ అక్కడికి వచ్చిరి. వారందరూ సుగ్రీవుని పాదములకు నమస్కరించిరి. కపిరాజు సుగ్రీవుడు వారిని ప్రేమతో ఆలింగనమొనర్చుకొని వారికుశల సమాచారమునడిగెను. వారు పలికిరి, "మీ చరణముల దర్శనముచే మేమందరము కుశలమే. శ్రీరాముని కృపచే వెళ్ళిన కార్యము విశేషముగా సఫలమైనది. స్వామీ! హనుమంతుడే ఈ కార్యమును నెరవేర్చి వానరుల ప్రాణములను రక్షించెను." ఈ మాట వినగానే సుగ్రీవుడు హనుమంతుని మరొకసారి ఆలింగనమొనర్చుకొని, వానరులందరితో కలిసి శ్రీరఘునాథుని వద్దకు పోయెను. తన కార్యము సాధించుకొనివచ్చిన వానరులను చూచి శ్రీరాముడు మిక్కిలి సంతసించెను. సోదరులిద్దరూ స్ఫటికశిలపై కూర్చొనిరి. వానరులందరూ వచ్చి వారి చరణములపై బడిరి. (1-4)

దో. ప్రీతి సహిత సబ భేటే, రఘుపతి కరునా పుంజ్ ।
పూంఛీ కుసల నాథ అబ, కుసల దేఖి పద కంజ్ ॥ 29 ॥

కరుణానిధియైన శ్రీరఘునాథుడు ప్రేమపూర్వకముగా వారి నందరినీ కౌగిలించుకొని కుశల సమాచారము నడిగెను. వారందరూ పల్కిరి, "ప్రభూ! మీ చరణకమలముల దర్శనమైనది కావున మేమందరమూ కుశలమే". (29)

చౌపాయి

జామవంత కహ సును రఘురాయా, జా పర నాథ కరహు తుమ్హ దాయా ।
తాహి సదా సుభ కుసల నిరంతర, సుర నర ముని ప్రసన్న తా ఊపర ॥ 1

సొఇ బిజఈ బినఈ గున సాగర, తాసు సుజసు త్రైలోక ఉజాగర ।
ప్రభు కీఁ కృపా భయఉ సబు కాజూ, జన్మ హమార సుఫల భా ఆజూ ॥ 2
నాథ పవనసుత కీన్హి జొ కరనీ, సహసహుఁ ముఖ న జాఇ సొ బరనీ ।
పవనతనయ కే చరిత సుహాఏ, జామవంత రఘుపతిహి సునాఏ ॥ 3
సునత కృపానిధి మన అతి భాఏ, పుని హనుమాన హరషి హియఁ లాఏ ।
కహహు తాత కెహి భాఁతి జానకీ, రహతి కరతి రచ్ఛా స్వప్రాన కీ ॥ 4

జాంబవంతుడు పలికెను, "రఘునాథా! ప్రభూ! వినండి. ఎవనిపై మీరు కృపజూపుదురో, అతనికి సదా శుభము, క్షేమము కలుగును. అతనిపట్ల దేవతలు, మనుష్యులు, మునులు కూడా ప్రసన్నులయ్యెదరు. అతడు విజయుడు, వినయశీలి, సద్గుణసంపన్నుడగును. అతని కీర్తి ముల్లోకములలో ప్రకాశించును. ప్రభు కృపచే సర్వకార్యములు సిద్ధించినవి. నేడు మా జన్మ సఫలమైనది. ప్రభూ! పవనపుత్రుడు హనుమంతుడు నెరవేర్చిన కార్యములను వర్ణించుటకు సహస్ర ముఖములు కూడా చాలవు". అప్పుడు జాంబవంతుడు హనుమంతుని సుందర చరితమును శ్రీరఘునాథునికి వినిపించెను. అది వినిన శ్రీరామచంద్రుడు మిక్కిలి సంతోషించి హనుమంతుని మరల హృదయమునకు హత్తుకొని పలికెను, "ప్రియతమా! జానకి ఏ విధముగానున్నది? ఎట్లు తన ప్రాణములను రక్షించుకొనుచున్నది? చెప్పుము". (1–4)

దో. నామ పాహరూ దివస నిసి ధ్యాన తుమ్హార కపాట ।
లోచన నిజ పద జంత్రిత జాహి ప్రాన కెహి బాట ॥ 30 ॥

హనుమంతుడు పలికెను, "మీ నామమే ఆమెకు రేయింబగళ్ళు కాపలాదారుడు. మీ ధ్యానమే కవాటము. తన నేత్రములను సదా తన చరణములపై నిలుపును. అది యే తాళము. మరి ఆమె ప్రాణములు పోవుటకు దారి ఏది?". (30)

చౌపాయి

చలత మోహి చూడామని దీన్హీ, రఘుపతి హృదయఁ లాఇ సోఇ లీన్హీ ।
నాథ జుగల లోచన భరి బారీ, బచన కహే కఛు జనకకుమారీ ॥ 1
అనుజ సమేత గహేహు ప్రభు చరనా, దీన బంధు ప్రనతారతి హరనా ।
మన క్రమ బచన చరన అనురాగీ, కెహి అపరాధ నాథ హౌఁ త్యాగీ ॥ 2
అవగున ఏక మోర మైఁ మానా, బిఛురత ప్రాన న కీన్హ పయానా ।

నాథ సో నయనన్హి కో అపరాధా, నిసరత ప్రాన కరహిఁ హఠి బాధా ॥ 3
బిరహ అగిని తను తూల సమీరా, స్వాస జరఇ ఛన మాహిఁ సరీరా ।
నయన స్రవహిఁ జలు నిజ హిత లాగీ, జరైఁ న పావ దేహ బిరహాగీ ॥ 4
సీతా కై అతి బిపతి బిసాలా, బినహిఁ కహే భలి దీనదయాలా ॥ 5

"నేను తిరిగి వచ్చునప్పుడు జానకీమాత తన చూడామణినిచ్చినది" శ్రీరఘునాథుడు దానిని తీసికొని తన హృదయమునకు హత్తుకొనెను. హనుమంతుడు మరల పలికెను, "ప్రభూ! కన్నుల నీరునింపుకొని జానకీదేవి నాతో కొన్ని మాటలు చెప్పినది. సోదరసహితుడైన నా ప్రభు పాదములు పట్టుకొని చెప్పుము" మీరు దీనబంధువు. శరణు జొచ్చినవారి దుఃఖములను బాపుదురు. నేను మనోవాక్కర్మలచే మీ చరణములయందనురక్తురాలని. మరి ప్రభూ! మీరు నన్ను త్యజించుటకు నాయపరాధమేమి? నా దోషమొక్కటి గలదు. నేను ఒప్పుకొందును. మీనుండి వియోగము కాగానే నా ప్రాణములుపోలేదు. కానీ ప్రభూ! ఈ దోషము మిమ్ము చూచు కోరికగల నేత్రములది. అవి ప్రాణములకు పట్టుదలగా అడ్డుతగులుచున్నవి. విరహమే అగ్నితో సమానము. నా శరీరము ప్రత్తితో సమానము. శ్వాస గాలితో సమానము. ఇట్లు ఈ శరీరము ఒక్క క్షణములో కాలిపోగలదు. కాని నేత్రములు మిమ్ములను చూచి ఆనందించు కోరికతో నీరుగార్చుచున్నవి. అందుచే విరహాగ్నితో కూడిన శరీరము అగ్ని పవన సంయోగముచే కూడా దహింపబడుట లేదు. సీతాదేవి ఆపద మిక్కిలి గొప్పది. "దీనదయాళూ! దానిని గూర్చి చెప్పకుండుటయే మంచిది. (చెప్పినచో మీరు చాలా దుఃఖించెదరు.)". (1–5)

దో. నిమిష నిమిష కరునానిధి, జాహిఁ కలప సమ బీతి ।
బేగి చలిఅ ప్రభు ఆనిఅ, భుజ బల ఖల దల జీతి ॥ 31 ॥

ఓ కరుణానిధానా! ఆమె ప్రతిక్షణమునూ యుగముగా గడుపుచున్నది. వెంటనే పోయి మీ భుజబలముచే ఆ దుష్ట రాక్షసులను వధించి సీతాదేవిని తీసికొని రండు. (31)

చౌపాయి

సుని సీతా దుఖ ప్రభు సుఖ అయనా, భరి ఆఏ జల రాజివ నయనా ।
బచన కాయఁ మన మమ గతి జాహీ, సపనేహుఁ బూఝిఅ బిపతి కి తాహీ ॥ 1
కహ హనుమంత బిపతి ప్రభు సోఈ, జబ తవ సుమిరన భజన న హోఈ ।

కేతిక బాత ప్రభు జాతుధాన కీ, రిపుహి జీతి ఆనిబీ జానకీ ॥ 2
సును కపి తోహి సమాన ఉపకారీ, నహి కొఉ సుర నర ముని తనుధారీ ।
ప్రతి ఉపకార కరౌఁ కా తోరా, సనముఖ హొఇ న సకత మన మోరా ॥ 3
సును సుత తోహి ఉరిన మైఁ నాహీఁ, దేఖేఉఁ కరి బిచార మన మాహీఁ ।
పుని పుని కపిహి చితవ సురత్రాతా, లోచన నీర పులక అతి గాతా ॥ 4

సీతాదేవి దుఃఖమును విని సుఖనిధానమైన శ్రీరాముని నేత్రకమలములు అశ్రుపూరితములాయెను. శ్రీరాముడు పలికెను, "మనోవాక్కాయములను నాకప్పగించిన వారికి కలలోనైనా ఆపదలు వచ్చునా?". హనుమంతుడు పలికెను, "ప్రభూ! మీ భజన, స్మరణను మరచుటకన్న వేరే ఆపద ఏముండును? రాక్షసులు, మీకొకలెక్కనా? శత్రువును వధించి జానకీదేవిని తీసికొనిరండు." భగవంతుడు పలికెను, "హనుమా! వినుము. నీతో సమానమైన ఉపకారి దేవతలలో, మనుష్యులలో, మునులలో కూడా ఎవ్వరూలేరు. నేను నీకేమి ప్రత్యుపకారము చేయగలను? నా మనస్సు కూడా నీ ముందు రాలేకపోవుచున్నది. వత్సా! మనస్సునందు ఆలోచించగా, నీనుండి నేను ఋణవిముక్తుని కాలేనని తోచుచున్నది". దేవతారక్షకుడైన శ్రీరామచంద్రుడు మాటిమాటికీ హనుమంతుని చూచును. అతని నేత్రములు సజలములై, శరీరము పులకితమాయెను. (1–4)

దో. సుని ప్రభు బచన బిలోకి, ముఖ గాత హరషి హనుమంత ।
చరన పరేఉ ప్రేమాకుల, త్రాహి త్రాహి భగవంత ॥ 32 ॥

ప్రభువచనములను విని అతని ప్రసన్నముఖమును, పులకిత శరీరమును చూచి ఆంజనేయుడు సంతోషించెను. ప్రేమతో వ్యాకులుడై, "ఓ దేవా! నన్ను రక్షింపుము, రక్షింపుము" అనుచూ శ్రీరాముని చరణములపై పడెను. (32)

చౌపాయి

బార బార ప్రభు చహఇ ఉఠావా, ప్రేమ మగన తెహి ఉఠబ న భావా ।
ప్రభు కర పంకజ కపి కేఁ సీసా, సుమిరి సో దసా మగన గౌరీసా ॥ 1
సావధాన మన కరి పుని సంకర, లాగే కహన కథా అతి సుందర ।
కపి ఉఠాఇ ప్రభు హృదయఁ లగావా, కర గహి పరమ నికట బైఠావా ॥ 2
కహు కపి రావన పాలిత లంకా, కేహి బిధి దహేఉ దుర్గ అతి బంకా ।
ప్రభు ప్రసన్న జానా హనుమానా, బోలా బచన బిగత అభిమానా ॥ 3

సాఖామృగ కై బడి మనుసాఈ, సాఖా తే సాఖా పర జాఈ ।
నాఘి సింధు హాటకపుర జారా, నిసిచర గన బధి బిపిన ఉజారా ॥ 4
సో సబ తవ ప్రతాప రఘురాఈ, నాథ న కఛూ మోరి ప్రభుతాఈ ॥ 5

ప్రభువతనిని లేపుటకు మాటిమాటికీ ప్రయత్నించెను. కాని ప్రేమమగ్నుడైన హనుమంతుడు లేవలేదు. ప్రభు కరకమలములు హనుమంతుని శిరస్సుపై నుండెను. ఆ స్థితిని స్మరించినంతనే శివుడు కూడా ప్రేమమగ్నుడాయెను. (శ్రీరామకైంకర్యమును నెరవేర్చుటకు శివుడే ఆంజనేయావతారము దాల్చినాడు కదా!) మరల తన మనస్సును పదిలపరచుకొని శంకరుడు అత్యంత మనోహరమైన కథను చెప్పసాగెను. హనుమంతుని లేపి ప్రభువతనిని తన హృదయమునకు హత్తుకొనెను. చేయి పట్టుకొని తనకతిసమీపమున కూర్చుండబెట్టుకొని పలికెను. "హనుమా! సురక్షితమైన రావణుని లంకను, సుదృఢమైన అతని కోటను నీవెట్లు దహించితివి తెల్పుము?" ప్రభువు అతిప్రసన్నుడుగా నెరిగి హనుమంతుడు అభిమానరహితుడై పలికెను, "ఒక శాఖనుండి మరొక శాఖపైకి దూకుటలో వానరమునకు ఇంత మాత్రము సామర్థ్యము ఉండును. నేను సముద్రమును లంఘించి స్వర్ణమయమైన లంకను దహించుట, రాక్షసులను వధించి అశోకవనమును ధ్వంసము చేయుట మీ ప్రతాపమహిమయే. ప్రభూ! ఇందులో నా సామర్థ్యమేమియూ లేదు." (1–5)

దో. తా కహుఁ ప్రభు కఛు అగమ, నహిఁ జా పర తుమ్హ అనుకూల ।
తవ ప్రభావఁ బడవానలహి, జారి సకఇ ఖలు తూల ॥ 33 ॥

ప్రభూ! మీ కృప కలిగిన వారికి సాధ్యము కానిదేదియూ లేదు. మీ ప్రభావముచే పత్తికూడా సముద్రములోని బడబానలమును కాల్చగలదు గదా! (అనగా అసంభవము కూడా సంభవము కాగలదు.). (33)

చౌపాయి

నాథ భగతి అతి సుఖదాయనీ, దేహు కృపా కరి అనపాయనీ ।
సుని ప్రభు పరమ సరల కపి బానీ, ఏవమస్తు తబ కహేఉ భవానీ ॥ 1
ఉమా రామ సుభాఉ జెహిఁ జానా, తాహి భజను తజి భావ న ఆనా ।
యహ సంబాద జాసు ఉర ఆవా, రఘుపతి చరన భగతి సోఇ పావా ॥ 2
సుని ప్రభు బచన కహహిఁ కపి బృందా, జయ జయ జయ కృపాల సుఖకందా ।
తబ రఘుపతి కపిపతిహి బోలావా, కహా చలైఁ కర కరహు బనావా ॥ 3

అబ బిలంబు కెహి కారన కీజే, తురత కపిన్హ కహుఁ ఆయసు దీజే ।
కౌతుక దేఖి సుమన బహు బరషీ, నభ తేఁ భవన చలే సుర హరషీ ॥ 4

"ప్రభూ! కృపతో అత్యంత సుఖప్రధమైన మీ నిశ్చలభక్తిని నాకివ్వండి" అని పలుకు హనుమంతుని అత్యంత సరళమైన వాణిని విని, భవానీ! ప్రభువు "ఏవమస్తు", అట్లే కానిమ్ము" అనెను. ఉమా! ఎవరైతే శ్రీరాముని స్వభావమునెరుగుదురో, వారికతని భజన తప్పవేరే ఏమియూ రుచించదు. ఈ స్వామీ సేవక సంవాదమును హృదయమున స్మరించిన వారికి ప్రభుచరణములపై భక్తి కలుగును. ప్రభు వచనములను వినిన వానరగణము పలికెను, "కృపాళువు! ఆనందకందుడైన శ్రీరామచంద్రునికి జయమగుగాక! జయమగుగాక!". జయమగుగాక! అపుడు శ్రీరాముడు వానరరాజైన సుగ్రీవుని పిలిచి పలికెను, "పోవుటకేర్పాట్లు గావించుడు. ఇపుడాలస్యమేల? వెంటనే వానరులకాజ్ఞనిండు". భగవంతుని లీలలను చూచి దేవతలు హర్షితులై పుష్పవృష్టిని కురిపించి వారు ఆకాశమార్గమున తమలోకములకు పోయిరి.(1–4)

దో. కపిపతి బేగి బొలాఏ, ఆఏ జూథప జూథ ।
నానా బరన అతుల బల, బానర భాలు బరూథ ॥ 34 ॥

వెంటనే కపిరాజు సుగ్రీవుడు తన సేనాపతులను పిలువగా, వారు వచ్చిరి. వివిధ వర్ణములుగల వానర, భల్లూక సమూహములు వచ్చిరి. వారపార బలశాలురు. (34)

చౌపాయి

ప్రభు పద పంకజ నావహిఁ సీసా, గర్జహి భాలు మహాబల కీసా ।
దేఖీ రామ సకల కపి సేనా, చితఇ కృపా కరి రాజివ నైనా ॥ 1
రామ కృపా బల పాఇ కపిందా, భఏ పచ్ఛజుత మనహుఁ గిరిందా ।
హరషి రామ తబ కీన్హ పయానా, సగున భఏ సుందర సుభ నానా ॥ 2
జాసు సకల మంగలమయ కీతీ, తాసు పయాన సగున యహ నీతీ ।
ప్రభు పయాన జానా బైదేహీఁ, ఫరకి బామ అంగ జను కహి దేహీఁ ॥ 3
జోఇ జోఇ సగున జానకిహి హోఈ, అసగున భయఉ రావనహి సోఈ ।
చలా కటకు కో బరనైఁ పారా, గర్జహిఁ బానర భాలు అపారా ॥ 4
నఖ ఆయుధ గిరి పాదపధారీ, చలే గగన మహి ఇచ్ఛాచారీ ।
కేహరినాద భాలు కపి కరహీఁ, డగమగాహిఁ దిగ్గజ చిక్కరహీఁ ॥ 5

అపార బలశాలురైన వానర, భల్లూకసైన్యములు శ్రీరామచంద్రుని చరణకమలములకు నమస్కరించి గర్జించిరి. శ్రీరాముడు వానర సేనను చూచి తన నేత్రకమలముల కృపాదృష్టిని ప్రసరింపజేసెను. శ్రీరాముని కృపయనెడి బలమును పొంది వానరులు రెక్కలు వచ్చిన మహాపర్వతములవలె విజృంభించిరి. ప్రసన్నుడైన శ్రీరామచంద్రుడు బయలుదేరెను. అనేక విధములైన శుభ శకునములు కనిపించెను. ఎవ్వని కీర్తి సర్వశుభములకు మూలమో, అట్టివాడు బయలుదేరునపుడు శుభశకునములగుట సహజము, ఉచితము. ప్రభు ప్రస్థానము జానకీదేవి తెలిసికొనెను. ఆమె వామపార్శ్యము కొట్టుకొనసాగెను. జానకీదేవికి ఏయే శుభశకునములాయెనో అవి రావణునికి అపశకునములాయెను. వర్ణనాతీతమైన సేన బయలుదేరెను. లెక్కలేనంతమంది వానరులు, భల్లూకములు గర్జనలు చేయుచుండిరి. నఖములే శస్త్రములుగా గల వానరములు, భల్లూకములు పర్వతములను పెకలించిన వృక్షములను మోసికొనుచూ కొందరు నేలపై మరికొందరు ఆకాశమున పోసాగిరి. వారి సింహగర్జనను విని దిగ్గజములు వణికి ఘీంకరించెను. (1–5)

ఛం– చిక్కరహిఁ దిగ్గజ డోల మహి గిరి లోల సాగర ఖరభరే ।
మన హరష సభ గంధర్బ సుర ముని నాగ కిన్నర దుఖ టరె ॥
కటకటహి మర్కట బికట భట బహు కోటి కోటిన్హ ధావహీం ।
జయ రామ ప్రబల ప్రతాప కోసలనాథ గున గన గావహీఁ ॥ 1 ॥

సహి సక న భార ఉదార అహిపతి బార బారహి మోహఈ ।
గహ దసన పుని పుని కమఠ పృష్ఠ కఠోర సో కిమి సోహఈ ॥
రఘుబీర రుచిర ప్రయాన ప్రస్థితి జాని పరమ సుహావనీ ।
జను కమఠ ఖర్పర సర్పరాజ సో లిఖత అబిచల పావనీ ॥ 2 ॥

దిగ్గజములు ఘీంకరించెను. పృథ్వి కంపించెను. పర్వతములు చలించెను. సాగరములల్లకల్లోలములాయెను. గంధర్వులు, దేవతలు, మునులు, నాగులు, కిన్నరులు, అందరూ తమ దుఃఖము మాసిపోవునని హర్షితులైరి. కోట్లకొలది భయానక వానర యోధులు పండ్లు పటపట కొరుకుచుండిరి. మరియు పరిగెత్తుచుండిరి. "బలశాలి, ప్రతాపశాలియైన శ్రీరామచంద్రునికి జయమగుగాక!" యనుచూ అందరూ జయజయ ధ్వానములు చేయుచూ శ్రీరాముని

గుణగణములను గానము చేయుచుండిరి. శ్రేష్ఠుడు, సర్వాధిపతియైన ఆదిశేషుడు కూడా ఆ సైన్యము బరువును మోయలేక మోహితుడై మాటిమాటికి ఆది కూర్మము వీపును తన పండ్లతో పట్టుకొనుచుండెను. శ్రీరామచంద్రుని ప్రస్థాన యాత్రను అతి మనోహరమని యెరిగి ఆ పవిత్ర కథను ఆదికూర్మము వీపువై వ్రాయుచున్నాడా యనునట్లు అతడా సమయమున శోభిల్లెను. (1–2)

దో. ఎహి బిధి జాఇ కృపానిధి, ఉతరే సాగర తీర ।
జహఁ తహఁ లాగే ఖాన ఫల, భాలు బిపుల కపి బీర ॥ 35 ॥

ఈ విధముగా కరుణానిధియైన శ్రీరామచంద్రుడు సముద్ర తీరమును చేరెను. అసంఖ్యాకములైన వానర, భల్లూకములు అక్కడక్కడ ఫలముల నారగించుచుండిరి. (35)

చౌపాయి

ఉహాఁ నిసాచర రహహిఁ ససంకా, జబ తేఁ జారి గయఉ కపి లంకా ।
నిజ నిజ గృహఁ సబ కరహిఁ బిచారా, నహిఁ నిసిచర కుల కేర ఉబారా ॥ 1
జాసు దూత బల బరని న జాఈ, తెహి ఆఏఁ పుర కవన భలాఈ ।
దూతిన్హ సన సుని పురజన బానీ, మందోదరీ అధిక అకులానీ ॥ 2
రహసి జోరి కర పతి పగ లాగీ, బోలీ బచన నీతి రస పాగీ ।
కంత కరష హరి సన పరిహరహూ, మోర కహా అతి హిత హియఁ ధరహూ ॥ 3
సముఝత జాసు దూత కఇ కరనీ, స్రవహిఁ గర్భ రజనీచర ఘరనీ ।
తాసు నారి నిజ సచివ బొలాఈ, పఠవహు కంత జో చహహు భలాఈ ॥ 4
తవ కుల కమల బిపిన దుఖదాఈ, సీతా సీత నిసా సమ ఆఈ ।
సునహు నాథ సీతా బిను దీన్హేఁ, హిత న తుమ్హార సంభు అజ కీన్హేఁ ॥ 5

హనుమంతుడు లంకను కాల్చిపోయినప్పటి నుండి లంకావాసులైన రాక్షసులు భయభీతులై తమ యిండ్లలోనే దాగుకొని ఆలోచించసాగిరి, "ఇపుడు రాక్షసకులమును రక్షించునుపాయము లేదు. ఎవరిదూత బలమే వర్ణనాతీతమో, అతడే స్వయముగా వచ్చినచో మనకు మేలెట్లు కలుగును?" నగరవాసుల మాటలను దూతలద్వారా విని మందోదరి మిక్కిలి వ్యాకులత నొందెను. ఆమె ఏకాంతముగా చేతులు జోడించి, రావణుని పాదములపైబడి నీతిమయ వచనములు పలికెను, "ప్రియతమా! శ్రీహరితో ద్వేషముమానుడు. నా సలహాను అత్యంత హితప్రదమని తలంచి, మనస్సున ధరించుడు. అతని దూతచేసిన

పనులను తలచినంతనే రాక్షస స్త్రీలకు గర్భపాతమగుచున్నది. ప్రియమైన ప్రభూ! మీరెల్లరి క్షేమమును కోరువారైనచో మీ మంత్రిని పిలిచి అతనితో శ్రీరాముని భార్యను పంపండి. రాక్షస కులమను కమల వనమును నాశమొనర్చు మంచు రాత్రివలె సీతవచ్చింది. నాథా! వినండి. సీతను తిరిగి యివ్వనిచో పరమేశ్వరుడు, బ్రహ్మకూడా మీకు మేలుచేయలేరు". (1–5)

దో. రామ బాన అహి గన సరిస, నికర నిసాచర భేక ।
జబ లగి గ్రసత న తబ లగి, జతను కరహు తజి టేక ॥ 36 ॥

శ్రీరాముని బాణములు సర్పములతో సమానము. రాక్షస సమూహములు కప్పలతో సమానము. అవి వారిని మ్రింగకముందే మీ పట్టుదలను వదలి యత్నపూర్వకముగా ఉపాయము చేయండి. (36)

చౌపాయి

శ్రవన సునీ సఠ తా కరి బానీ, బిహసా జగత బిదిత అభిమానీ ।
సభయ సుభాఉ నారి కర సాచా, మంగల మహుఁ భయ మన అతి కాచా ॥ 1
జౌఁ ఆవఇ మర్కట కటకాఈ, జిఅహిఁ బిచారే నిసిచర ఖాఈ ।
కంపహిఁ లోకప జాకీఁ త్రాసా, తాసు నారి సభీత బడి హాసా ॥ 2
అస కహి బిహసి తాహి ఉర లాఈ, చలేఉ సభాఁ మమతా అధికాఈ ।
మందోదరీ హృదయఁ కర చింతా, భయఉ కంత పర బిధి బిపరీతా ॥ 3
బైఠెఉ సభాఁ ఖబరి అసి పాఈ, సింధు పార సేనా సబ ఆఈ ।
బూఝేసి సచివ ఉచిత మత కహహూ, తే సబ హఁసే మష్ట కరి రహహూ ॥ 4
జితేహు సురాసుర తబ శ్రమ నాహీఁ, నర బానర కెహి లేఖే మాహీఁ ॥ 5

మూర్ఖుడు, గర్వములో జగత్ప్రసిద్ధుడైన రావణుడు, ఈ మాటలు విని బిగ్గరగా నవ్వి పలికెను, "స్త్రీలు స్వభావతః పిరికివారను మాట నిజము. శుభసమయమున కూడా భయపడతారు. వీరి హృదయము చాలా దుర్బలమైనది. వానరసైన్యమే వచ్చినట్లైతే వారిని భక్షించి రాక్షసులు జీవించెదరు. లోకపాలకులు కూడా నా భయముచే వణికెదరు. అట్టిది నా భార్యవైన నీవు భయపడుట మిక్కిలి హాస్యాస్పదము". ఈ విధముగా నవ్వుచూ పలికి రావణుడామెను కౌగిలించుకొని అతి ప్రేమను చూపి సభకు వెళ్ళిపోయెను. మందోదరి ఈ సమయమున విధాత నా భర్తకు ప్రతికూలముగానున్నాడు యని మనస్సులో చింతించ సాగెను. అతడు సభలోనికి పోయి కూర్చొనుచుండగనే శత్రుసైన్యము సముద్రపు యావలి

తీరమును చేరినదను వార్తవచ్చెను. అతడు "ఇప్పుడు మన కర్తవ్యమేమో, సలహా నివ్వండి" యని మంత్రులనడిగెను. వారు నవ్వుచూ పల్కిరి, "ఊరకుండుటయే. ఇందులో విశేషమేమున్నది. మీరు దేవతలను, రాక్షసులను కూడా జయించునపుడు ఏ మాత్రము పరిశ్రమ కలుగలేదు కదా! ఇపుడీ మనుష్యులను, కోతులను లెక్క చేయుట ఎందులకు?" (1–5).

దో. సచివ బైద గుర తీని జౌం, ప్రియ బోలహిం భయ ఆస్ ।
రాజ ధర్మ తన తీని కర, హోఇ బేగిహిం నాస్ ॥ 37 ॥

మంత్రిగానీ, వైద్యుడుగానీ, గురువుగాని (ప్రభువప్రసన్నుడగునను) భయముతో, లేక (ఏదైనా పారితోషికముపై) ఆశతో ప్రియవాక్యములు పలికినచో క్రమముగా రాజ్యము, శరీరము, ధర్మము – ఈ మూడు శీఘ్రముగా నాశనమగుట తథ్యము.

చౌపాయి

సోఇ రావన కహుఁ బనీ సహాఈ, అస్తుతి కరహిం సునాఇ సునాఈ ।
అవసర జాని బిభీషను ఆవా, భ్రాతా చరన సీసు తెహిం నావా ॥ 1
పుని సిరు నాఇ బైఠ నిజ ఆసన, బోలా బచన పాఇ అనుసాసన ।
జౌ కృపాల పూంఛిహు మోహి బాతా, మతి అనురూప కహఉఁ హిత తాతా ॥ 2
జో ఆపన చాహై కల్యానా, సుజసు సుమతి సుభ గతి సుఖ నానా ।
సో పరనారి లిలార గొసాఈం, తజఉ చఉథి కే చంద కి నాఈం ॥ 3
చౌదహ భువన ఏక పతి హోఈ, భూత ద్రోహ తిష్ఠఇ నహిం సోఈ ।
గున సాగర నాగర నర జోఊ, అలప లోభ భల కహఇ న కోఊ ॥ 4

రావణుడు కూడా యిప్పుడదే స్థితిలో నుండెను. మంత్రులతని ముఖస్తుతి చేయుచుండిరి. అదే సమయమున విభీషణుడచ్చటికి వచ్చి అన్న రావణునికి పాదాభివందనము చేసెను. తలవంచుకొని తన ఆసనముపై కూర్చుండి రావణుని యాజ్ఞతో పలికెను, "ఓ కృపాళూ! మీరు నా సలహానడిగినట్లైతే, సోదరా! మీకు హితమగు మాట నాబుద్ధికి తోచినట్లు చెప్పెదను. ఎవడు తన శుభమును, సుయశమును, సుబుద్ధిని, సద్గతిని అనేక విధముల సుఖమును కోరుతాడో వాడు పరస్త్రీ ముఖమును చవితిచంద్రునివలె త్యజించవలెను. (అనగా చవితి చంద్రుని చూడనట్లు పరస్త్రీ ముఖమును కూడా చూడరాదు.) చతుర్దశ భువనములకు ప్రభువైననూ ఏ మానవుడు జీవులయెడల శత్రుత్వము వహించునో వాడు

నశించును. సద్గుణసాగరుడైననూ, చతురుడైననూ ఏ మాత్రమూ లోభియైన వానినెవ్వరూ మెచ్చరు." (1–4)

దో. కామ క్రోధ మద లోభ సబ, నాథ నరక కే పంథ ।
సబ పరిహరి రఘుబీరహి, భజహు భజహిం జేహి సంత ॥ 38 ॥

ప్రభూ! కామము, క్రోధము, మదము, లోభము – యివన్నియూ నరకమునకు మార్గములు. కావున వీనిని త్యజించి, సజ్జనులు భజించు శ్రీరామచంద్రుని భజింపుడు. (38)

చౌపాయి

తాత రామ నహి నర భూపాలా, భువనేస్వర కాలహు కర కాలా ।
బ్రహ్మ అనామయ అజ భగవంతా, బ్యాపక అజిత అనాది అనంతా ॥ 1
గో ద్విజ ధేను దేవ హితకారీ, కృపా సింధు మానుష తనుధారీ ।
జన రంజన భంజన ఖల బ్రాతా, బేద ధర్మ రచ్ఛక సును భ్రాతా ॥ 2
తాహి బయరు తజి నాఇఅ మాథా, ప్రనతారతి భంజన రఘునాథా ।
దేహు నాథ ప్రభు కహుఁ బైదేహీ, భజహు రామ బిను హేతు సనేహీ ॥ 3
సరన గఏఁ ప్రభు తాహు న త్యాగా, బిస్వ ద్రోహ కృత అఘ జెహి లాగా ।
జాసు నామ త్రయ తాప నసావన, సోఇ ప్రభు ప్రగట సముఝు జియఁ రావన ॥4

స్వామీ! శ్రీరాముడు కేవలము నరభూపాలుడు కాడు. అతడు అన్ని లోకములకు ప్రభువు. కాలునికే కాలుడు. అతడు అనామయుడైన బ్రహ్మ, జన్మలేనివాడు, షడైశ్వర్యసంపన్నుడైన భగవంతుడు సర్వవ్యాపకుడు, అజేయుడు, అనాది (సర్వమునకు కారణమైనవాడు), అనంతుడు. ఆ కృపాసాగరుడైన భగవంతుడు పృథ్విని, బ్రాహ్మణులను, గోవులను, దేవతలను రక్షించుటకు మనుష్యుడై అవతరించెను. సోదరా! వినుడు తన సేవకుల కానందమునిచ్చువాడు. దుష్టులను నాశము చేయువాడు. వేదములను, ధర్మమును రక్షించువాడు. అతనితో వైరముమాని నతమస్తకుడవు కమ్ము. శ్రీరఘునాథుడు శరణాగతుల దుఃఖమును పోగొట్టువాడు. నాథా! ఆ పర్వేశ్వరునికి జానకీదేవినప్పగించండి. అవ్యాజ ప్రేమగల శ్రీరాముని భజించుడు. విశ్వమునకంతటికీ ద్రోహము చేసిన పాపికూడ శరణన్నచో ప్రభువాతని వదలడు. ఎవ్వని నామము తాపత్రయములను హరించునో అట్టి భగవంతుడే మనుష్యరూపమును ధరించెను. రావణా! మనస్సులో గ్రహించుము. (1–4)

దో. బార బార పద లాగఉఁ, బినయ కరఉఁ దససీస ।
పరిహరి మాన మోహ మద, భజహు కోసలాధీస ॥ 39 క ॥
ముని పులస్తి నిజ సిష్య, సన కహి పఠఈ యహ బాత్ ।
తురత సో మైఁ ప్రభు సన, కహీ పాఇ సుఅవసరు తాత్ ॥ 39 ఖ ॥

ఓ దశాననా! మాటిమాటికి మీ పాదములంటి విన్నవించెదను. అభిమానము, మోహము, మదమును వదిలి కోసలాధీశుడైన శ్రీరాముని భజించుడు. పులస్త్యముని తన శిష్యునిద్వారా ఈ సందేశమును పంపెను. ప్రభూ! మంచి అవకాశము వచ్చినందున నేనామాటను వెంటనే మీకు తెల్పినాను. (39 క, ఖ.)

చౌపాయి

మాల్యవంత అతి సచివ సయానా, తాసు బచన సుని అతి సుఖ మానా ।
తాత అనుజ తవ నీతి బిభూషన, సో ఉర ధరహు జో కహత బిభీషన ॥ 1
రిపు ఉతకరష కహత సఠ దోఊ, దూరి న కరహు ఇహాఁ హఇ కోఊ ।
మాల్యవంత గృహ గయఉ బహోరీ, కహఇ బిభీషను పుని కర జోరీ ॥ 2
సుమతి కుమతి సబ కేఁ ఉర రహహీఁ, నాథ పురాన నిగమ అస కహహీఁ ।
జహాఁ సుమతి తహఁ సంపతి నానా, జహాఁ కుమతి తహఁ బిపతి నిదానా ॥
తవ ఉర కుమతి బసీ బిపరీతా, హిత అనహిత మానహు రిపు ప్రీతా ।
కాలరాతి నిసిచర కుల కేరీ, తెహి సీతా పర ప్రీతి ఘనేరీ ॥ 4

మాల్యవంతుడను మిక్కిలి బుద్ధిమంతుడైన మంత్రి విభీషణుని మాటలను విని సంతోషించెను. మరియు పలికెను, "నాయనా! మీ తమ్ముడు నీతిమంతుడైన విభీషణుడు చెప్పిన మాటలను హృదయమున ధరించుడు". రావణుడు పలికెను, "ఈ మూర్ఖులిద్దరూ శత్రుమహిమను పొగడుచున్నారు. వీరిని దూరముగా పంపుటకెవ్వరూ లేరా?" అపుడు మాల్యవంతుడు తన యింటికి పోయెను. విభీషణుడు చేతులు జోడించుకొని మరల చెప్పసాగెను, "ప్రభూ! సుబుద్ధి, దుర్బుద్ధి కూడా అందరి హృదయములలో నుండునని పురాణములు, వేదములు చెప్పుచున్నవి. సుబుద్ధి యున్నచోట అనేక విధములైన సంపదలుండును. దుర్బుద్ధిగలచోట అనేక ఆపదలు వచ్చును. మీ హృదయములో దుర్బుద్ధి నివసించుచున్నది. కనుకనే మీరు హితమును అహితముగా, శత్రువును మిత్రునిగా భావించుచున్నారు. రాక్షస కులమును నాశమొనరించు కాళరాత్రియైన సీతపై ఎక్కువ ప్రీతికలిగియున్నారు." (1–4)

దో. తాత చరన గహి మాగఉఁ, రాఖహు మోర దులార ।
సీతా దేహు రామ కహుఁ, అహిత న హోఇ తుమ్హార ॥ 40 ॥

సోదరా! మీ పాదములను పట్టుకొని వేడుకొనుచున్నాడు. దయచేసి బాలుడనైన నా విన్నపమును వాత్సల్యముతో సమ్మతించమని ప్రార్థించుచున్నాను. సీతాదేవిని శ్రీరాముని కప్పగించండి. దీనివలన మీకెట్టి యశుభము జరుగదు. (40)

చౌపాయి

బుధ పురాన శ్రుతి సంమత బానీ, కహీ బిభీషన నీతి బఖానీ ।
సునత దసానన ఉఠా రిసాఈ, ఖల తోహి నికట మృత్యు అబ ఆఈ ॥ 1
జిఅసి సదా సఠ మోర జిఆవా, రిపు కర పచ్ఛ మూఢ తోహి భావా ।
కహసి న ఖల అస కో జగ మాహీఁ, భుజ బల జాహి జితా మైఁ నాహీఁ ॥ 2
మమ పుర బసి తపసిన్హ పర ప్రీతీ, సఠ మిలు జాఇ తిన్హహి కహు నీతీ ।
అస కహి కీన్హేసి చరన ప్రహారా, అనుజ గహే పద బారహిఁ బారా ॥ 3
ఉమా సంత కఇ ఇహఇ బడాఈ, మంద కరత జో కరఇ భలాఈ ।
తుమ్హ పితు సరిస భలేహి మోహి మారా, రాము భజేఁ హిత నాథ తుమ్హారా ॥
సచివ సంగ లై నభ పథ గయఊ, సబహి సునాఇ కహత అస భయఊ ॥ 5

పండితులు, పురాణములు, వేదములకు సమ్మతమైన నీతివాక్యములను విభీషణుడు వివరించెను. కాని రావణుడది వినగానే కోపముతో రెచ్చిపోయి, "అరే దుష్టుడా! నీకీనాడు చావు మూడినది" యనెను. "అరే శఠుడా! నీవు నా అన్నము తిని బ్రతుకుచున్నావు. కాని మూఢుడవై శత్రువును పొగడెదవు. దుష్టుడా! ప్రపంచములో నా భుజబలముచే ఓడింపబడని వాడెవడో తెల్పుము. నీవు నా నగరములోనుంటూ తపస్వినులను ప్రేమించెదవు. మూర్ఖుడా! పొమ్ము. వారితోనే యుండి నీతి గరపుము!" ఈ విధముగా పలికి రావణుడతనిని కాలితో తన్నెను. కాని విభీషణుడు మాత్రము మాటిమాటికతని పాదములను స్పృశించెను. శివుడు పల్కుచున్నారు, "ఉమా! అపకారికి కూడా ఉపకారముచేయుటయే సజ్జనుల స్వభావము". విభీషణుడు పలికెను, "మీరు నాకు తండ్రితో సమానులు. మీరు తన్నిననూ నాకు మంచిదే, కానీ స్వామీ! శ్రీరాముని భజించుటలోనే మీకు హితమున్నది.. విభీషణుడు తన మంత్రులను

వెంటతీసికొని ఆకాశమార్గమున పోవుచూ అందరికీ వినబడునట్లు పలికెను, (1–5)

దో. రాము సత్యసంకల్ప ప్రభు, సభా కాలబస తోరి ।
మైఁ రఘుబీర సరన అబ, జాఉఁ దేహు జని ఖోరి ॥ 41 ॥

"రావణా! శ్రీరాముడు సత్యప్రతిజ్ఞుడు, సర్వశక్తి సంపన్నుడైన ప్రభువు. నీ సభ మృత్యువశమునన్నున్నది. నేను శ్రీరామచంద్రుని శరణువేడుచున్నాను. నన్ను తప్పుపట్టవలదు". (41)

చౌపాయి

అస కహి చలా బిభీషను జబహీఁ, ఆయు హీన భఏ సబ తబహీఁ ।
సాధు అవగ్యా తురత భవానీ, కర కల్యాన అఖిల కై హానీ ॥ 1
రావన జబహిఁ బిభీషన త్యాగా, భయఉ బిభవ బిను తబహిఁ అభాగా ।
చలెఉ హరషి రఘునాయక పాహీఁ, కరత మనోరథ బహు మన మాహీఁ ॥ 2
దెఖిహఉఁ జాఇ చరన జలజాతా, అరున మృదుల సేవక సుఖదాతా ।
జే పద పరసి తరీ రిషినారీ, దండక కానన పావనకారీ ॥ 3
జే పద జనకసుతా ఉర లాఏ, కపట కురంగ సంగ ధర ధాఏ ।
హర ఉర సర సరోజ పద జేఈ, అహోభాగ్య మైఁ దెఖిహఉఁ తేఈ ॥ 4

ఈ విధముగా పలికి విభీషణుడు వెళ్లగానే రాక్షసులందరూ మృతప్రాయులైరి. (శివుడు పల్కుచున్నాడు) భవానీ! సజ్జనులననాదరించుటచే వెంటనే అశుభములు కలుగును. ఎప్పుడైతే రావణుడు విభీషణుని త్యజించెనో, అప్పుడే ఆ దౌర్భాగ్యుని వైభవము నష్టమైనది. విభీషణుడు మనస్సులో యనేక కోరికలతో శ్రీరఘునాథుని వద్దకు సంతోషముతో బయలుదేరెను. పోవుచుండగా హర్షోల్లాసుడై కరుణామూర్తియైన భగవంతుని ప్రేమలో మగ్నుడై – ఏ చరణకమలములు సేవకులకు సుఖ ప్రదములో, ఏ పాదముల స్పర్శవలన మునిపత్ని అహల్య తరించినదో, ఏవి దండకారణ్యమును పవిత్రమొనర్చినవో, ఏ చరణములను జానకీదేవి హృదయమునందు సదా ధ్యానించునో, ఏ పాదములు కపట మృగమును పట్టుకొనుటకు పరుగెత్తినవో, ఏవి శివుని మానస సరోవరమున విహరించునో, అట్టి కోమలమైన ఎర్రని భగవత్పాదములను దర్శించెదను. నేడు నా భాగ్యమునెట్లు వర్ణింతును?

దో. జిన్హ పాయన్హ కే పాదుకన్హి, భరతు రహే మన లాఇ ।
తే పద ఆజు బిలోకిహఉఁ, ఇన్హ నయనన్హి అబ జాఇ ॥ 42 ॥

ఏ చరణముల పాదుకలను భరతుడు తన మనస్సులో ధ్యానించునో అట్టి చరణములను నేడు ప్రత్యక్షముగా నేను చూడగలను. (42)

చౌపాయి

ఏహి బిధి కరత సప్రేమ బిచారా, ఆయఉ సపది సింధు ఏహి పారా ।
కపిన్హ బిభీషను ఆవత దేఖా, జానా కోఉ రిపు దూత బిసేషా ॥ 1
తాహి రాఖి కపీస పహిఁ ఆఏ, సమాచార సబ తాహి సునాఏ ।
కహ సుగ్రీవ సునహు రఘురాఈ, ఆవా మిలన దసానన భాఈ ॥ 2
కహ ప్రభు సఖా బూజిఐ కాహా, కహఇ కపీస సునహు నరనాహా ।
జాని న జాఇ నిసాచర మాయా, కామరూప కెహి కారన ఆయా ॥ 3
భేద హమార లేన సఠ ఆవా, రాఖిఅ బాఁధి మోహి అస భావా ।
సఖా నీతి తుమ్హ నీకి బిచారీ, మమ పన సరనాగత భయహారీ ॥ 4
సుని ప్రభు బచన హరష హనుమానా, సరనాగత బచ్ఛల భగవానా ॥ 5

ఈ విధముగా ప్రేమ పూర్వకముగా ఆలోచించుచూ విభీషణుడు సముద్రమున కావలియొడ్డును చేరెను. అతనిని చూచిన వానరులు ఎవరో శత్రుపక్షపు దూతవచ్చినాడని తలచిరి. అతనివద్ద ఒక కాపలాదారునుంచి వారు సుగ్రీవుని వద్దకు పోయి విషయమును తెల్పిరి. సుగ్రీవుడు శ్రీరామునివద్దకు పోయి ఇట్లనెను, "రఘునాథా! వినుడు. రావణుని తమ్ముడు విభీషణుడు మిమ్ములను చూచుటకు వచ్చినాడు". ప్రభువతనితో, "మిత్రమా! నీ యభిప్రాయమేమి?" యని యడిగెను. వానరరాజు సుగ్రీవుడు బదులుపలికెను, "మహారాజా! వినుడు. నిశాచరుల మాయలను తెలిసికొనుట చాలాకష్టము. వారు ఇచ్ఛానుసారము రూపములు ధరించెదరు. అతనిరాకకు కారణమేమో తెలియదు? ఈ మూర్ఖుడు మన రహస్యములను తెలిసికొనుటకే వచ్చినాడని నా యభిప్రాయము. ఇతనిని బంధించి యుంచుట మంచిది". అపుడు శ్రీరాముడు పలికెను, "మిత్రమా! నీవు సరియగు నీతినే పల్కితివి. కాని శరణాగతుడైన వాని భయమును తొలగించుట నా ప్రతిజ్ఞ". శ్రీరామచంద్రప్రభు వచనములు విని హనుమంతుడు మిక్కిలి సంతసించెను. భగవంతుడు శ్రీరామచంద్రుడు శరణాగతుని తండ్రివలె రక్షించును. (1–5)

దో. సరనాగత కహుఁ జే తజహిఁ, నిజ అనహిత అనుమాని ।
తే నర పావఁర పాపమయ, తిన్హహి బిలోకత హాని ॥ 43 ॥

శ్రీరాముడు మరల పలికెను, "ఏ మనుష్యుడైతే తనకు హాని జరుగునేమోయని శంకించి శరణాగతుని త్యజించునో వాడు నీచుడు, పాపి. వానిని చూచినంతనే పాపమంటును." (43)

చౌపాయి

కోటి బిప్ర బధ లాగహిం జాహూ, ఆఏం సరన తజఉం నహి తాహూ ।
సనముఖ హోఇ జీవ మొహి జబహీం, జన్మ కోటి అఘ నాసహి తబహీం॥ 1
పాపవంత కర సహజ సుభాఊ, భజను మోర తెహి భావ న కాఊ ।
జౌం పై దుష్ట హృదయ సోఇ హోఈ, మోరేం సనముఖ ఆవ కి సోఈ ॥ 2
నిర్మల మన జన సో మోహి పావా, మోహి కపట ఛల ఛిద్ర న భావా ।
భేద లేన పఠవా దససీసా, తబహుం న కఛు భయ హాని కపీసా ॥ 3
జగ మహుం సఖా నిసాచర జేతే, లఛిమను హనఇ నిమిష మహుం తేతే ।
జౌం సభీత ఆవా సరనాఈం, రఖిహఉం తాహి ప్రాన కీ నాఈం ॥ 4

కోటిమంది బ్రాహ్మణులను చంపినవాడైననూ నన్ను శరణుజొచ్చినచో అతనిని త్యజించను. నా సమ్ముఖమునకు వచ్చి శరణుయన్నజీవి కోటి జన్మల పాపములు కూడ నాశనమగును. నా భజనయందాసక్తి లేకపోవుట పాపికి సహజ స్వభావము. ఒకవేళ ఈ విభీషణుడు దుష్టహృదయుడైనచో నా ఎదుటకు వచ్చేవాడేనా? ఎవడైతే నిర్మల హృదయుడైన భక్తుడో, అతడే నన్ను పొందును. కపటులు, మోసకారులన్న నాకు అసహ్యము. వానరరాజా! ఒకవేళ రావణుడతనిని మన రహస్యములు తెలిసికొనుటకు పంపిననూ, నాకు భయముగానీ, హానిగానీలేదు. ఎందుకనగా మిత్రమా! ప్రపంచములోని నిశాచరులనందరినీ లక్ష్మణుడొక క్షణములో మట్టుబెట్టుగలడు. కాని భయభీతుడై నన్ను శరణన్న వానిని నేను నా ప్రాణములవలె రక్షించెదను. (1–4)

దో. **ఉభయ భాంతి తేహి ఆనహు, హంసి కహ కృపానికేత ।**
జయ కృపాల కహి కపి చలే, అంగద హనూ సమేత ॥ 44 ॥

కృపానిధానుడైన శ్రీరాముడు నవ్వుచూ పలికెను, "అతడేస్థితిలో నున్ననూ (ఏ ఉద్దేశ్యముతో వచ్చిననూ) యిక్కడకు తీసికొనిరమ్ము". అంగదుడు, హనుమంతుడు వెంటరాగా సుగ్రీవుడు "కృపాళు శ్రీరామునికి జయమగుగాక!" యనుచూ పోయెను. (44)

చౌపాయి

సాదర తేహి ఆగేం కరి బానర, చలే జహాం రఘుపతి కరునాకర ।
దూరిహి తే దేఖే ద్వౌ భ్రాతా, నయనానంద దాన కే దాతా ॥ 1
బహురి రామ ఛబిధామ బిలోకీ, రహేఉ ఠటుకి ఎకటక పల రోకీ ।
భుజ ప్రలంబ కంజారున లోచన, స్యామల గాత ప్రనత భయ మోచన ॥ 2
సింఘ కంధ ఆయత ఉర సోహా, ఆనన అమిత మదన మన మోహా ।
నయన నీర పులకిత అతి గాతా, మన ధరి ధీర కహీ మృదు బాతా ॥ 3
నాథ దసానన కర మైం భ్రాతా, నిసిచర బంస జనమ సురత్రాతా ।
సహజ పాపప్రియ తామస దేహా, జథా ఉలూకహి తమ పర నేహా ॥ 4

సాదరముగా విభీషణుని ముందుంచుకొని వానరులు కరుణానిధియైన శ్రీరామునివద్దకు వచ్చిరి. నేత్రానందకరులైన సోదరులనిద్దరినీ విభీషణుడు దూరమునుండియే దర్శించెను. అత్యంత సౌందర్య రాశియైన శ్రీరాముని రెప్పవాల్చకుండా చూచుచూ స్తబ్ధుడై నిలుచుండెను. భగవంతుడు విశాలభుజములు గలవాడు, ఎర్ర కమలములవంటి నేత్రములు, శరణాగతుల భయమును తొలగించు శ్యామలశరీరము గలవాడు. సింహమువంటి స్కందములు, విశాలవక్ష స్థలము శోభిల్లుచుండెను. అనేక మన్మధులను సమ్మోహితులుగా చేయు ముఖముగలవాడు. భగవంతుని స్వరూపమును చూచి విభీషణుని నేత్రములు సజలములాయెను. శరీరము పులకరించెను. పిదప మనస్సు పదిలపరచుకొని మధురముగా పలికెను, "ప్రభూ! నేను దశముఖుని తమ్ముడను. ఓ దేవతారక్షకా! నాపుట్టుక రాక్షసకులములోనైనది. నా శరీరము తామసికమైనది. గుడ్లగూబకు చీకటి ప్రియమైనట్లు, స్వభావముచే పాపము నాకు ప్రియము." (1–4)

దో. **శ్రవన సుజసు సుని ఆయఉం, ప్రభు భంజన భవ భీర ।**
త్రాహి త్రాహి ఆరతి హరన, సరన సుఖద రఘుబీర ॥ 45 ॥

మీరు జననమరణ భయమును నాశనము చేయు ప్రభువులని మీ సుందరమైన కీర్తిని చెవులార విని వచ్చినాను. దుఃఖితుల దుఃఖములను తొలగించు, శరణాగతులకు సుఖమునిచ్చు ప్రభూ! రఘువీరా! మీరు నన్ను రక్షించుడు. రక్షించుడు. రక్షించుడు. (45)

చౌపాయి

అస కహి కరత దండవత దేఖా, తురత ఉఠే ప్రభు హరష బిసేషా ।
దీన బచన సుని ప్రభు మన భావా, భుజ బిసాల గహి హృదయఁ లగావా ॥ 1
అనుజ సహిత మిలి ఢిగ బైఠారీ, బోలే బచన భగత భయ హారీ ।
కహు లంకేస సహిత పరివారా, కుసల కుఠాహర బాస తుమ్హారా ॥ 2
ఖల మండలీ బసహు దిను రాతీ, సఖా ధరమ నిబహఇ కెహి భాఁతీ ।
మైఁ జానఉఁ తుమ్హారి సబ రీతీ, అతి నయ నిపున న భావ అనీతీ ॥ 3
బరు భల బాస నరక కర తాతా, దుష్ట సంగ జని దేఇ బిధాతా ।
అబ పద దేఖి కుసల రఘురాయా, జౌఁ తుమ్హ కీన్హి జాని జన దాయా ॥ 4

ఈ విధముగా పల్కుచూ తనకు సాష్టాంగ నమస్కారము చేయు విభీషణుని చూచి ప్రభువు విశేష హర్షముతో లేచెను. విభీషణుని దైన్యవచనములు ప్రభువునకు అతి ప్రియములాయెను. తన విశాల భుజములతో నతనిని గ్రహించి హృదయమునకు హత్తుకొనెను. తమ్ముడైన లక్ష్మణునితో సహా నతనిని కౌగలించుకొని, తనవద్ద కూర్చుండబెట్టుకొని భక్తుల భయమును పారద్రోలు వచనములు పలికెను, "ఓ లంకేశా! నీవు, నీ పరివారము కుశలమా! నీవు చెడుస్థానమునందు నివసించుచున్నావు కదా! రేయింబగళ్ళు దుష్టులమధ్యనే నివసించెదవు. మిత్రమా! ఇట్టి స్థితిలో నీవు ధర్మమును ఎట్లువలంబిచెదవు? నీ ఆచార వ్యవహారములు నేనెరుగుదును. నీవు నీతిమంతుడవు. అవినీతి నీకు రూచించదు. ప్రియుడా! నరకవాసము లభించినాసరే, కాని దుష్టులసాంగత్యము మాత్రము విధాత ఎప్పుడు కూడా యివ్వకూడదు. విభీషణుడు పలికెను, "ఓ రఘునాథా! మీ చరణకమల దర్శనము వలన నేనిపుడు కుశలుడను. నన్ను మీ భక్తునిగా నెరింగి దయచూపినారు".(1–4)

దో. తబ లగి కుసల న జీవ కహుఁ, సపనేహుఁ మన బిశ్రామ ।
జబ లగి భజత న రామ కహుఁ, సోక ధామ తజి కామ ॥ 46 ॥

ఎంతవరకు జీవుడు శోకధామములైన విషయవాసనలను, కోరికలను త్యజించి శ్రీరాముని భజించడో, అంతవరకు అతనికి శుభము కలుగదు. స్వప్నములో కూడా మనశ్శాంతి లభించదు. (46)

చౌపాయి

తబ లగి హృదయఁ బసత ఖల నానా, లోభ మోహ మచ్ఛర మద మానా ।

జబ లగి ఉర న బసత రఘునాథా, ధరేఁ చాప సాయక కటి భాథా ॥ 1
మమతా తరున తమీ అఁధిఆరీ, రాగ ద్వేష ఉలూక సుఖకారీ ।
తబ లగి బసతి జీవ మన మాహీఁ, జబ లగి ప్రభు ప్రతాప రబి నాహీఁ ॥ 2
అబ మైఁ కుసల మిటే భయ భారే, దేఖి రామ పద కమల తుమ్హారే ।
తుమ్హ కృపాల జా పర అనుకూలా, తాహి న బ్యాప త్రిబిధ భవ సూలా ॥ 3
మైఁ నిసిచర అతి అధమ సుభాఊ, సుభ ఆచరను కీన్హ నహి కాఊ ।
జాసు రూప ముని ధ్యాన న ఆవా, తేహి ప్రభు హరషి హృదయఁ మొహి లావా॥

ఎంతవరకు ధనుర్బాణములను, అమ్ములపొదిని ధరించిన శ్రీరఘునాథుడు హృదయములో నివసించడో, అంతవరకూ లోభము, మోహము, మత్సరము, మదము, గర్వము మున్నగు దుష్టగుణములు నివసించును. మమకారమను చీకటి రాత్రి రాగద్వేషములను గుడ్లగూబలకు సుఖమునిచ్చును. ప్రభువుయొక్క ప్రతాపమనెడి సూర్యోదయమగువరకు ఆ యంధకారము జీవుని మనస్సులో నుండును. శ్రీరామా! మీ చరణకమలముల దర్శనమువలన నేనిపుడు క్షేమముగానున్నాను. నా గొప్ప భయమంతయూ దూరమైనది. మీకృప కలిగిన వారిని తాపత్రయములు బాధించవు. నేను నీచస్వభావముగల రాక్షసుడను. నేనెప్పుడూ కూడా శుభకార్యము నాచరించలేదు. ఎవ్వరి రూపము మునులకు కూడా ధ్యానమందు గోచరము కాదో, అట్టి ప్రభువు స్వయముగా ప్రసన్నుడై నన్నాలింగన మొనర్చుకొనెను. (1–4)

దో. అహోభాగ్య మమ అమిత అతి, రామ కృపా సుఖ పుంజ ।
దేఖెఉఁ నయన బిరంచి సివ, సేబ్య జుగల పద కంజ ॥ 47 ॥

శ్రీరామా! కృపాసుఖనిధానా! బ్రహ్మ, మహేశ్వరులచే సేవించబడిన మీ చరణకమలద్వయమును దర్శించితిని. నా సౌభాగ్యమునేముందుము! (47)

చౌపాయి

సునహు సఖా నిజ కహఉఁ సుభాఊ, జాన భుసుండి సంభు గిరిజాఊ ।
జౌఁ నర హోఇ చరాచర ద్రోహీ, ఆవై సభయ సరన తకి మోహీ ॥ 1
తజి మద మోహ కపట ఛల నానా, కరఉఁ సద్య తెహి సాధు సమానా ।
జననీ జనక బంధు సుత దారా, తను ధను భవన సుహృద పరివారా ॥ 2
సబ కై మమతా తాగ బటోరీ, మమ పద మనహి బాఁధ బరి డోరీ ।
సమదరసీ ఇచ్ఛా కఛు నాహీఁ, హరష సోక భయ నహి మన మాహీఁ ॥ 3

అస సజ్జన మమ ఉర బస కైసేఁ, లోభీ హృదయఁ బసఇ ధను జైసేఁ ।
తుమ్హ సారిఖే సంత ప్రియ మోరేఁ, ధరఉఁ దేహ నహి ఆన నిహోరేఁ ॥ 4

శ్రీరామచంద్రుడిట్లనెను, "మిత్రమా! వినుము. కాకుభుశుండి, ఉమామహేశ్వరులెరిగిన నా స్వభావమును తెలిపెదను. ఏ మానవుడు జడచేతనా ప్రపంచమునకు ద్రోహముచేసిననూ, భయభీతుడై నా శరణుజొచ్చునో మరియు మదము, మోహము, మోసము, కపటములను త్యజించునో అట్టివానిని శీఘ్రముగా సజ్జనునిగా చేసెదను. ఎవడు తల్లిదండ్రులు, సోదరులు, పుత్రులు, భార్య, శరీరము, ధనము, మిత్రులు పరివారము, గృహములపై గల మమకారమును ఒకే త్రాడుగాపేని, దానిని నా చరణములకు జోడించునో, ఎవనికి కోరికలుండవో, మనస్సులో హర్ష, శోక, భయములుండవో, ఎవడు సమదర్శియో అట్టి సజ్జనుడు నా హృదయమున లోభివాని హృదయమున ధనమువలె, వసించును. నీవంటి సజ్జనులే నాకు ప్రియమైన వారు. నీలాంటి సజ్జనుల కొరకుతప్ప వేరే ఎవ్వరికొరకు నేను అవతారమును దాల్చను. (1–4)

దో. సగున ఉపాసక పరహిత, నిరత నీతి దృఢ నేమ ।
తే నర ప్రాన సమాన మమ, జిన్హ కేఁ ద్విజ పద ప్రేమ ॥ 48 ॥

ఏ మానవులు సగుణబ్రహ్మనుపాసింతురో, యితరుల మేలునకే పాటుపడుదురో, నీతినియమములను పాలింతురో, బ్రాహ్మణ చరణములను ప్రేమింతురో, వారు నాకు ప్రాణములతో సమానము. (48)

చౌపాయి

సును లంకేస సకల గున తోరేఁ, తాతేఁ తుమ్హ అతిసయ ప్రియ మోరేఁ ।
రామ బచన సుని బానర జూథా, సకల కహహిఁ జయ కృపా బరూథా ॥ 1
సునత బిభీషను ప్రభు కై బానీ, నహిఁ అఘాత శ్రవనామృత జానీ ।
పద అంబుజ గహి బారహిఁ బారా, హృదయఁ సమాత న ప్రేము అపారా॥ 2
సునహు దేవ సచరాచర స్వామీ, ప్రనతపాల ఉర అంతరజామీ ।
ఉర కఛు ప్రథమ బాసనా రహీ, ప్రభు పద ప్రీతి సరిత సో బహీ ॥ 3
అబ కృపాల నిజ భగతి పావనీ, దేహు సదా సివ మన భావనీ ।
ఏవమస్తు కహి ప్రభు రనధీరా, మాగా తురత సింధు కర నీరా ॥ 4
జదపి సఖా తవ ఇచ్ఛా నాహీఁ, మోర దరసు అమోఘ జగ మాఁహీ ।
అస కహి రామ తిలక తెహి సారా, సుమన బృష్టి నబ భఈ అపారా ॥ 5

"ఓ లంకేశా! వినుము. నీలో అన్నియూ సద్గుణములేగలవు. అందువలన నీవు నాకత్యంత ప్రియుడవు. శ్రీరాముని వచనములు వినిన వానరులు, కృపాసాగరుడైన శ్రీరామునికి జయమగుగాక!" యని పలుకసాగిరి. విభీషణుడు ప్రభు వచనములను కర్ణపేయములుగా విని తృప్తిగాంచలేదు. మాటిమాటికీ ప్రభు పాదములను గ్రహించెను. అపారమైన ప్రేమతో యతని హృదయము నిండిపోయెను. ఇట్టి ప్రేమతోనిండిన హృదయముతో విభీషణుడిట్లనెను, "దేవా! చరాచర జగత్తునకు స్వామీ! శరణాగత రక్షకా! అందరి హృదయముల నెరిగిన వాడా! వినండి. మునుపు నా హృదయమున ఏ విషయ వాసనలుండినవో, అవన్నియూ ప్రభు చరణముల భక్తి ప్రవాహమున కొట్టుకొని పోయినవి. ఓ కృపాళూ! సదా శివుని మనస్సునకు ప్రియమైన ఆ భక్తిని నాకు కూడా యనుగ్రహించుడు". శ్రీరామచంద్ర ప్రభువు "ఏవమస్తు" యని పల్కుచూ, వెంటనే సముద్ర జలములనడిగెను మరియు పలికెను, "ఓ సఖుడా! నీకు కోరిక లేదుసరికదా! కాని నా దర్శనమమోఘము, నిష్ఫలముకాదు" అని పలుకుచూ శ్రీరామచంద్రుడతనిని రాజతిలకునిగా చేసెను. ఆకాశమునుండి అపార పుష్ప వర్షము కురిసెను. (1–5)

దో. రావన క్రోధ అనల నిజ, స్వాస సమీర ప్రచండ ।
జరత బిభీషను రాఖేఉ, దీన్హేఉ రాజు అఖండ ॥ 49 క ॥
జో సంపతి సివ రావనహి, దీన్హి దిఏఁ దస మాథ ।
సోఇ సంపదా బిభీషనహి, సకుచి దీన్హి రఘునాథ ॥ 49 ఖ ॥

విభీషణుని హితవాక్యములను విని రావణుని క్రోధాగ్ని ప్రచండమాయెను. ఆ క్రోధాగ్నిలో కాలుచున్న విభీషణుని కరుణామూర్తియగు శ్రీరామచంద్రుడు చల్లార్చి, రక్షించెను. మరియు అఖండరాజ్యమును గూడ ప్రసాదించెను. ఏ సంపదను శివుడు రావణునికి పదిశిరస్సులను బలిదానమిచ్చుటచే సంతసించి యిచ్చెనో, ఆ సంపదను రఘునాథుడు మిక్కిలి సంకోచముతో విభీషణునికిచ్చెను. (49. క. ఖ.)

చౌపాయి

అస ప్రభు ఛాడి భజహిఁ జే ఆనా, తే నర పసు బిను పూఁఛ బిషానా ।
నిజ జన జాని తాహి అపనావా, ప్రభు సుభావ కపి కుల మన భావా ॥ 1
పుని సర్బగ్య సర్బ ఉర బాసీ, సర్బరూప సబ రహిత ఉదాసీ ।

బోలే బచన నీతి ప్రతిపాలక, కారన మనుజ దనుజ కుల ఘాలక ॥ 2
సును కపీస లంకాపతి బీరా, కెహి బిధి తరిఅ జలధి గంభీరా ।
సంకుల మకర ఉరగ ఝష జాతీ, అతి అగాధ దుస్తర సబ భాఁతీ ॥ 3
కహ లంకేస సునహు రఘునాయక, కోటి సింధు సోషక తవ సాయక ।
జద్యపి తదపి నీతి అసి గాఈ, బినయ కరిఅ సాగర సన జాఈ ॥ 4

ఏ మానవులిట్టి కృపాళువైన ప్రభువును వీడి యితరులను భజించెదరో, వారు కొమ్ములు, తోకలేని పశువులతో సమానము. విభీషణుని తన భక్తుడని ఎరిగి తనతో చేర్చుకొనెను. ప్రభుస్వభావము వానరులనందరినీ సంతసింపజేసెను. పిదప సర్వజ్ఞుడు, సర్వ హృదయాంతర్యామి, అన్ని రూపములలో ప్రకటితమగువాడు ఉదాసీనుడు, కారణవశమున (భక్తులపై కృపజూపుటయే) మనుష్య శరీరమును ధరించినవాడు, రాక్షసకులమును వధించువాడు నీతిని రక్షించువాడు శ్రీరామచంద్రుడు యిట్లనెను, "ఓ సుగ్రీవా! విభీషణా! వినుడు. ఈ లోతైన సముద్రమునెట్లు దాటవలెను? అనేక జాతుల మొసళ్ళు, సర్పములు, మత్స్యములు గలిగి చేపలుగ్గి అపారమై, అగాధమైన సముద్రమును దాటుట మిగుల కష్టము." విభీషణుడిట్లు పలికెను, "ఓ రఘునాథా! వినుడు. మీ బాణమొక్కటియే కోటి సముద్రములనైననూ శోషింపజేయును. ఐననూ మొదట సముద్రుని ప్రార్థించుటయే నీతి". (1–4)

దో. ప్రభు తుమ్హార కులగుర జలధి, కహిహి ఉపాయ బిచారి ।
బిను ప్రయాస సాగర తరిహి, సకల భాలు కపి ధారి ॥ 50 ॥

ఓ ప్రభూ! మీ పూర్వజులలో పెద్దవైన సముద్రుడేదో యుపాయము చెప్పకపోడు. దానిచే ఎట్టి ప్రయాసలేకుండా ఈ వానర, భల్లూక సైన్యములు సముద్రమును దాటగలవు. (50)

చౌపాయి

సఖా కహీ తుమ్హ నీకి ఉపాఈ, కరిఅ దైవ జౌఁ హోఇ సహాఈ ।
మంత్ర న యహ లఛిమన మన భావా, రామ బచన సుని అతి దుఖ పావా ॥ 1
నాథ దైవ కర కవన భరోసా, సోషిఅ సింధు కరిఅ మన రోసా ।
కాదర మన కహుఁ ఎక అధారా, దైవ దైవ ఆలసీ పుకారా ॥ 2
సునత బిహసి బోలే రఘుబీరా, ఐసెహిఁ కరబ ధరహు మన ధీరా ।
అస కహి ప్రభు అనుజహి సముఝాఈ, సింధు సమీప గఏ రఘురాఈ ॥ 3

ప్రథమ ప్రనామ కీన్హ సిరు నాఈ, బైఠే పుని తట దర్భ డసాఈ ।
జబహిఁ బిభీషన ప్రభు పహిఁ ఆఏ, పాఛేఁ రావన దూత పఠాఏ ॥ 4

విభీషణుని సలహాను విని శ్రీరాముడు పలికెను, "మిత్రమా! నీవు చక్కని ఉపాయమును తెలిపితివి. దైవము తోడ్పడునేమో చూచెదము". ఈ సలహా లక్ష్మణునికి రుచించలేదు. శ్రీరాముని మాటలువిని అతడు చాలా చింతించెను. మరియు పలికెను, "ప్రభూ! దైవమునేల విశ్వసించెదరు. మనస్సులో కోపమునింపి సముద్రమును శోషింపజేయుడు. దైవమును పిరికివారే నమ్ముదురు. సోమరులే దైవము, దైవము అని అరచెదరు". ఈ మాటలు విని శ్రీరాముడు నవ్వి పలికెను, "అట్లే చేసెదను. ధైర్యము వహించుము". ఇట్లు వచించి లక్ష్మణునికి నచ్చచెప్పి శ్రీరాముడు సముద్రమును సమీపించెను. మొదట శిరస్సు వంచి ప్రణమిల్లెను. పిదప తీరమున దర్భలు పరచి కూర్చొనెను. ఇక్కడ విభీషణుడు శ్రీరామచంద్ర ప్రభువు వద్దకురాగానే, రావణుడతని వెంట దూతలను పంపెను. (1–4)

దో. సకల చరిత తిన్హ దేఖే, ధరేఁ కపట కపి దేహ ।
ప్రభు గున హృదయఁ సరాహహిఁ, సరనాగత పర నేహ ॥ 51 ॥

కపట వానర శరీరములను ధరించి ఆ దూతలు ప్రభులీలను చూచిరి. వారుతమ మనస్సులలో ప్రభుగుణములను, శరణాగతులపై వారి ప్రేమను పొగడసాగిరి. (51)

చౌపాయి

ప్రగట బఖానహిఁ రామ సుభాఊ, అతి సప్రేమ గా బిసరి దురాఊ ।
రిపు కే దూత కపిన్హ తబ జానే, సకల బాఁధి కపీస పహిఁ ఆనే ॥ 1
కహ సుగ్రీవ సునహు సబ బానర, అంగ భంగ కరి పఠవహు నిసిచర ।
సుని సుగ్రీవ బచన కపి ధాఏ, బాఁధి కటక చహు పాస ఫిరాఏ ॥ 2
బహు ప్రకార మారన కపి లాగే, దీన పుకారత తదపి న త్యాగే ।
జో హమార హర నాసా కానా, తెహి కోసలాధీస కై ఆనా ॥ 3
సుని లఛిమన సబ నికట బొలాఏ, దయా లాగి హఁసి తురత ఛోడాఏ ।
రావన కర దీజహు యహ పాతీ, లఛిమన బచన బాచు కులఘాతీ ॥ 4

భక్తి భావముతో నిండి, తమరూపములోనే వారు శ్రీరామచంద్రుని స్వభావమును ప్రేమపూర్వకముగా గుణగానము చేయసాగిరి. తమ

కపటరూపమును మరిచిపోయిరి. అపుడు వారిని శత్రుదూతలుగా గుర్తించి వానరులు వారిని బంధించి సుగ్రీవునివద్దకు తీసుకొనిపోయిరి. సుగ్రీవుడు పలికెను, "వానరులారా! వినుడు ఈ రాక్షసుల అంగభంగముగావించి పంపుడు. సుగ్రీవుని మాటను విని వానరులు దూతలను బంధించి సేనకు నాలుగువైపులా త్రిప్పిరి. అనేక విధముల వానరులు వారిని కొట్టిరి. వారు గట్టిగా అరచిననూ వానరులు వారిని వదిలి పెట్టలేదు. అపుడు ఆ దూతలుగట్టిగా ప్రార్థించిరి, "శ్రీరామునిపై ఒట్టు పెట్టుకుంటాము. ఎవ్వరూ మా ముక్కు, చెవులు కోయవద్దండి". వారి అరుపులు విని లక్ష్మణుడు వారినందరినీ తమవద్దకు పిలిచెను. వారిపై మిక్కిలి జాలితో నవ్వి వారిని విడిపించెను. మరియు పలికెను, "రావణునికీ ఉత్తరము నిమ్ము. ఓ కులనాశకా! లక్ష్మణుని సందేశమును చదువుము". అని చెప్పుము. (1–4)

దో. కహెహు ముఖాగర మూఢ సన, మమ సందేసు ఉదార ।
సీతా దేఇ మిలహు న, త ఆవా కాలు తుమ్హార ॥ 52 ॥

ఆ మూర్ఖ రావణునికి ఉదారమైన, కృపాభరితమైన నా సందేశమును తెలుపుము. సీతాదేవి నప్పగించి శ్రీరామునితో సంధిచేసికొనుము. లేనిచో నీకు కాలము మూడినది". (52)

చౌపాయి

తురత నాఇ లఛిమన పద మాథా, చలే దూత బరనత గున గాథా ।
కహత రామ జసు లంకాఁ ఆఏ, రావన చరన సీస తిన్హ నాఏ ॥ 1
బిహసి దసానన పూఁఛీ బాతా, కహసి న సుక ఆపని కుసలాతా ।
పుని కహు ఖబరి బిభీషన కేరీ, జాహి మృత్యు ఆఈ అతి నేరీ ॥ 2
కరత రాజ లంకా సఠ త్యాగీ, హోఇహి జవ కర కీట అభాగీ ।
పుని కహు భాలు కీస కటకాఈ, కఠిన కాల ప్రేరిత చలి ఆఈ ॥ 3
జిన్హ కే జీవన కర రఖవారా, భయఉ మృదుల చిత సింధు బిచారా ।
కహు తపసిన్హ కై బాత బహోరీ, జిన్హ కే హృదయఁ త్రాస అతి మోరీ ॥ 4

లక్ష్మణుని చరణములకు తలయొగ్గి, శ్రీరాముని గుణములను కీర్తించుచూ దూతలు వెంటనే వెళ్ళిపోయిరి. శ్రీరాముని కీర్తిని గానము చేయుచూ వారు లంకను చేరి రావణునికి ప్రణమిల్లిరి. దశముఖుడు నవ్వి వారి నడిగెను, "అరే శుకా! నీ కుశల సమాచారమునేల తెలుపవు? మృత్యువు సమీపించిన ఆ

విభీషణుని విషయమును వినిపించుము. ఆ మూర్ఖుడు రాజ్యము చేయుచూ లంకను వదలిపోయెను. ఇప్పుడు దురదృష్టవంతుడు వాడు యవలలోగల పురుగణును అనగా, యవలను తిరుగలిలో త్రిప్పినపుడు వానితోపాటు నశించుపురుగువలె విభీషణుడు కూడా వానరులతోపాటు నశించును. కాలునిచే ప్రేరితులై వచ్చిన ఆ వానర భల్లూక సైన్యమును గూర్చి తెల్పుము. సముద్రమే వారిని రక్షించక పోయినట్లైతే (అడ్డులేకుండా ఉంటే) ఆ వానర, భల్లూకములను మన రాక్షసులే చంపి భక్షించేవారు. నా భయముచే కంపిత హృదయులైన తాపసుల (రామలక్ష్మణుల) గూర్చి తెలుపుము. (1–4)

దో. కీ భఇ భేఁట కి ఫిరి గఏ, శ్రవన సుజసు సుని మోర ।
కహసి న రిపు దల తేజ బల, బహుత చకిత చిత తోర ॥ 53 ॥

మీరు వారిని కలిసినారా? లేక వారు నా సత్కీర్తి విని తిరిగిపోయినారా? శత్రుసేనల తేజస్సు, బలముల గూర్చి ఏల తెలుపరు? మీరు మిక్కిలి చకితులుగా కన్పడుచున్నారు. (53)

చౌపాయి

నాథ కృపా కరి పూఁఛేహు జైసేఁ, మానహు కహా క్రోధ తజి తైసేఁ ।
మిలా జాఇ జబ అనుజ తుమ్హారా, జాతహిఁ రామ తిలక తెహి సారా ॥ 1
రావన దూత హమహి సుని కానా, కపిన్హ బాఁధి దీన్హే దుఖ నానా ।
శ్రవన నాసికా కాటైఁ లాగే, రామ సపథ దీన్హేఁ హమ త్యాగే ॥ 2
పూఁఛిహు నాథ రామ కటకాఈ, బదన కోటి సత బరని న జాఈ ।
నానా బరన భాలు కపి ధారీ, బికటానన బిసాల భయకారీ ॥ 3
జెహి పుర దహెఉ హతెఉ సుత తోరా, సకల కపిన్హ మహఁ తెహి బలు థోరా ।
అమిత నామ భట కఠిన కరాలా, అమిత నాగ బల బిపుల బిసాలా ॥ 4

దూత పలికెను, "ప్రభూ! మీరేవిధముగా దయతో ప్రశ్నించినారో, అట్లే కోపమును వదిలి నేను చెప్పు విషయమును వినుడు. మీ తమ్ముడు విభీషణుడు శ్రీరామునితో కలవగానే అతనిని శ్రీరాముడు రాజతిలకునిగా చేసెను. మేము రావణుని దూతలమని విని వానరులు మమ్ములను కట్టివేసి చాలా బాధించిరి. వారు మా ముక్కు, చెవులు కూడ కోయసాగిరి. శ్రీరామునిపై ఒట్టు పెట్టుకొనుటచే వారు మమ్ములను విడిచిపెట్టిరి. మీరు శ్రీరాముని సేనను గూర్చి అడిగినారు. ప్రభూ! కోటి వదనములు కూడా వారిని వర్ణించలేవు. అనేక వర్ణములుగల

భల్లూకములు, వానరములుగల సైన్యము, వారుభయంకరమైన ముఖములుగలిగి, విశాల శరీరములు కలిగి అతి భీకరముగానున్నారు. ఏ అక్షవానరుడు లంకను కాల్చి, మీ కుమారుని చంపెనో, అతని బలము మిగతా వానరులతో పోల్చిన చాలా తక్కువ, అసంఖ్యాకమైన పేర్లు గలిగివారు కఠోరులు, భయంకరయోధులు. వారు లెక్కలేనన్ని ఏనుగుల బలము కలిగి అత్యంత విశాలురు. (1–4)

దో. ద్వివిద మయంద నీల నల, అంగద గద బికటాసి ।
దధిముఖ కేహరి నిసఠ, సఠ జామవంత బలరాసి ॥ 54 ॥

ద్వివిదుడు, మయందుడు, నీలుడు, నలుడు, అంగదుడు, గదుడు, వికటాస్యుడు, దధిముఖుడు, కేసరి, నిశఠుడు, శఠుడు, జాంబవంతుడు. వీరందరూ అమిత పరాక్రమ శాలురు. (54)

చౌపాయి

ఏ కపి సబ సుగ్రీవ సమానా, ఇన్హ సమ కోటిన్హ గనఇ కో నానా ।
రామ కృపాఀ అతులిత బల తిన్హహీఀ, తృన సమాన త్రైలోకహి గనహీఀ ॥ 1
అస మైఀ సునా శ్రవన దసకంధర, పదుమ అఠారహ జూథప బందర ।
నాథ కటక మహఀ సో కపి నాహీఀ, జో న తుమ్హహి జీతై రన మాహీఀ ॥ 2
పరమ క్రోధ మీజహిఀ సబ హాథా, ఆయసు పై న దేహిఀ రఘునాథా ।
సోషహిఀ సింధు సహిత ఝుష బ్యాలా, పూరహిఀ న త భరి కుధర బిసాలా ॥
మర్ది గర్ద మిలవహిఀ దససీసా, ఐసెఇ బచన కహహిఀ సబ కీసా ।
గర్జహిఀ తర్జహిఀ సహజ అసంకా, మానహుఀ గ్రసన చహత హహి లంకా ॥ 4

ఈ వానరులందరూ బలములో సుగ్రీవునితో సమానులు. ఇటువంటి వారు ఒక్కరిద్దరుకారు కోట్లకొలది యున్నారు. వారిని లెక్కించుట సాధ్యము. శ్రీరాముని కృపచే వారి బలము అపారము. వారు ముల్లోకములను కూడ తృణప్రాయముగా చూచెదరు. ఓ దశాననా! వారిసేనకు పద్దెనిమిది పద్మముల (అనేకకోట్లు) సేనాపతులే యున్నారని నేను స్వయముగా విన్నాను. ఓ ప్రభూ! వారిలో ప్రతి యొక్కడు యుద్ధములో మిమ్మల జయించగలడు. వారందరూ అత్యంత క్రోధముతో యుద్ధసన్నద్ధులై యున్నారు. కానీ, శ్రీరాముడు వారికి ఆజ్ఞ యివ్వలేదు. "మేము మత్స్యములు, పాములుగల ఈ సముద్రమును శోషింపజేదము. లేదా గొప్ప పర్వతములనందులో వేసి నింపెదము. దశాననుని

మర్దించి మట్టిలో కలిపెదము" ఈ విధముగా వానరులందరూ పల్కుచున్నారు. అందరూ స్వాభావికముగా నిర్భయులు లంకాపట్టణమును మ్రింగివేయునట్లు వారు గర్జించెదరు. ఘీంకరించెదరు. (1–4)

దో. సహజ సూర కపి భాలు సబ, పుని సిర పర ప్రభు రామ ।
రావన కాల కోటి కహుఀ, జీతి సకహి సంగ్రామ ॥ 55 ॥

ఆ వానరులు, భల్లూకములు స్వభావతః శూరులు పైగా వారికి నాయకుడిగా శ్రీరామచంద్ర ప్రభువున్నాడు. రావణా! వారు కోటి యుములనైనా యుద్ధములో జయించగలరు. (55)

చౌపాయి

రామ తేజ బల బుధి బిపులాఈ, సేష సహస సత సకహిఀ న గాఈ ।
సక సర ఏక సోషి సత సాగర, తవ భ్రాతహి పూఀఛెఉ నయ నాగర ॥ 1
తాసు బచన సుని సాగర పాహీఀ, మాగత పంథ కృపా మన మాహీఀ ।
సునత బచన బిహసా దససీసా, జౌఀ అసి మతి సహాయ కృత కీసా ॥ 2
సహజ భీరు కర బచన దృఢాఈ, సాగర సన ఠానీ మచలాఈ ।
మూఢ మృషా కా కరసి బడాఈ, రిపు బల బుద్ధి థాహ మైఀ పాఈ ॥ 3
సచివ సభీత బిభీషన జాకేఀ, బిజయ బిభూతి కహాఀ జగ తాకేఀ ।
సుని ఖల బచన దూత రిస బాఢీ, సమయ బిచారి పత్రికా కాఢీ ॥ 4
రామానుజ దీన్హీ యహ పాతీ, నాథ బచాఇ జుడావహు ఛాతీ ।
బిహఁసి బామ కర లీన్హీ రావన, సచివ బోలి సఠ లాగ బచావన ॥ 5

శ్రీరామచంద్రుని సామర్థ్యము, బలము, బుద్ధి వైశాల్యమును సహస్రముఖములు గల ఆదిశేషుడు కూడా వర్ణింపలేడు. ఒక్క బాణముచేతనే అతడు వంద సముద్రములను శోషింపజేయగలడు. ఐనప్పటికీ నీతి నిపుణుడైన శ్రీరాముడు నీతిని రక్షించుటనే మీ సోదరుని ఉపాయమునడగెను. విభీషణుని సలహా ననుసరించి ఆయన సముద్రుని దారియిమ్మని ప్రార్థించుచున్నాడు. ఏలనన ఆయన దయాహృదయుడు. దూత పల్కిన మాటలను విని రావణుడు నవ్వి పల్కెను. "ఇంత తెలివి తేటలు గలవాడు కావుననే, అతడు వానరులను తన సహాయకులుగా చేసుకొన్నాడు. స్వభావతః పిరికివాడు కావుననే విభీషణుని మాటలను విశ్వసించి అతడు సముద్రుని బాలునివలె హఠముచేయుచున్నాడు. అరే మూర్ఖుడా! అతని గొప్పదనమును గూర్చి ఊరక ఏల పొగడెదవు? అతని

శక్తి, బలముల సంగతి నాకు తెలిసినది. విభీషణుని వంటి పిరికివాడు అతనికి సలహాదారైనప్పుడు, అతనికి విజయము, వైభవమెట్లు కలుగును?" దుష్ట రావణుని మాటలు వినగానే దూతకు కోపమధికమాయెను. ఇది సరియైన సమయమని భావించి దూత లక్ష్మణుడిచ్చిన లేఖను తీసి రావణునికిచ్చుచూ "శ్రీరాముని సోదరుడు లక్ష్మణుడు మీకీ పత్రమునిచ్చినాడు – "ప్రభూ! దీనిని చదివిన మీ మనస్సు శాంతించును" యని పలికెను. రావణుడు నవ్వి దానిని ఎడమ చేతితో తీసుకొని, మూర్ఖుడైన తన మంత్రిని పిలిచి వానిని చదవమని చెప్పెను. (1–5)

దో. బాతన్హ మనహి రిఝాఇ సఠ, జని ఘాలసి కుల ఖీస ।
రామ బిరోధ న ఉబరసి, సరన బిష్ను అజ ఈస ॥ 56 క ॥
కీ తజి మాన అనుజ ఇవ, ప్రభు పద పంకజ భృంగ ।
హోహి కి రామ సరానల, ఖల కుల సహిత పతంగ ॥ 56 ఖ ॥

(అతడు చదివెను) "అరే శఠుడా! కేవలము మాటలతోనే నీ మనస్సును సంతృప్తి పరచుకొనుచూ, నీ వంశమును నాశనమొనరించుకోవలదు. శ్రీరామునితో వైరము పెంచుకొని, నీవు బ్రహ్మవిష్ణు మహేశ్వరులను శరణువేడిననూ ఎవ్వరూ నిన్ను రక్షించలేరు. అభిమానమును వదలి నీ సోదరుడైన విభీషణునివలె ప్రభుచరణకమలములపట్ల భ్రమరముకమ్ము. లేనిచో దుష్టుడా! శ్రీరాముని బాణాగ్నిలో పరివారముతో సహా శలభములవలె నాశనమగుదువు. (56)

చౌపాయి

సునత సభయ మన ముఖ ముసుకాఈ, కహత దసానన సబహి సునాఈ ।
భూమి పరా కర గహత అకాసా, లఘు తాపస కర బాగ బిలాసా ॥ 1
కహ సుక నాథ సత్య సబ బానీ, సముఝహు ఛాడి ప్రకృతి అభిమానీ ।
సునహు బచన మమ పరిహరి క్రోధా, నాథ రామ సన తజహు బిరోధా ॥ 2
అతి కోమల రఘుబీర సుభాఊ, జద్యపి అఖిల లోక కర రాఊ ।
మిలత కృపా తుమ్హ పర ప్రభు కరిహీ, ఉర అపరాధ న ఏకఉ ధరిహీ ॥ 3
జనకసుతా రఘునాథహి దీజే, ఎతనా కహా మోర ప్రభు కీజే ।
జబ తెహి కహా దేన బైదేహీ, చరన ప్రహార కీన్హ సఠ తేహీ ॥ 4
నాఇ చరన సిరు చలా సో తహాఁ, కృపాసింధు రఘునాయక జహాఁ ।

కరి ప్రనాము నిజ కథా సునాఈ, రామ కృపాఁ ఆపని గతి పాఈ ॥ 5
రిషి అగస్తి కీఁ సాప భవానీ, రాఛస భయఉ రహా ముని గ్యానీ ।
బంది రామ పద బారహిఁ బారా, ముని నిజ ఆశ్రమ కహుఁ పగు ధారా ॥ 6

లక్ష్మణుని లేఖను విని రావణుని మనస్సులో భయము కలిగెను. కాని కపటపునవ్వును తెచ్చుకొని అందరూ వినునట్లు పలికెను, "నేలపైబడిన వ్యక్తి ఆకాశమునంటుటకు ప్రయత్నించునట్లు, ఆ తాపసి తన వాచాలతను చాటుకున్నాడు". అపుడు శుకుడు (దూత) పలికెను, "ప్రభూ! మీ అభిమానమును వీడి లక్ష్మణుని మాటలను సత్యములుగా నెంచుడు. క్రోధమును వదలి నామాట వినండి, ప్రభూ! శ్రీరామునితో వైరము మానుడు. అతడు సమస్త లోకములకధిపతియైననూ శ్రీరఘువీరుని స్వభావము అత్యంత కోమలము. మీరతనిని కలవగానే ప్రభువు మీపై కృపజూపును. మీ అపరాధములలో నొక్కదానిని గూడ ఆయన మనస్సులో తలచడు. జానకీదేవిని శ్రీరఘునాథుని కప్పగించండి. ప్రభూ! నా ఈ విన్నపమును వినండి". దూత ఈ మాట చెప్పగానే దుష్ట రావణుడు వానిని కాలితో తన్నెను. విభీషణునివలె అతడు కూడా రావణునికి నమస్కరించి కరుణాసాగరుడైన శ్రీరాముని సమీపించి ప్రణమిల్లి తన కథను వినిపించెను. శ్రీరాముని కృపవలన యతనికి నిజస్వరూపము (మునిరూపము) ప్రాప్తించెను. (శంకరుడు పల్కుచున్నాడు) భవానీ! ఆ శుకుడు మొదట జ్ఞానియైన ఒక ముని. ఆగస్త్యుని శాపమువలన రాక్షసుడై యుండెను. శ్రీరాముని చరణకమలములను మాటిమాటికి నమస్కరించి మునిగా మారి అతడు తన ఆశ్రమమునకు పోయెను. (1–6)

దో. బినయ న మానత జలధి జడ, గఏ తీని దిన బీతి ।
బోలే రామ సకోప తబ, భయ బిను హోఇ న ప్రీతి ॥ 57 ॥

మూడు దినములు గడిచినప్పటికీ, జడుడైన సముద్రుడు ప్రభు ప్రార్థనను వినలేదు. అపుడు శ్రీరాముడు కోపముతో పలికెను, "భయపెట్టనిదే ఈ సముద్రుడు నా మాటను మన్నించడు". (57)

చౌపాయి

లఛిమన బాన సరాసన ఆనూ, సోషౌఁ బారిధి బిసిఖ కృసానూ ।
సఠ సన బినయ కుటిల సన ప్రీతీ, సహజ కృపన సన సుందర నీతీ ॥ 1
మమతా రత సన గ్యాన కహానీ, అతి లోభీ సన బిరతి బఖానీ ।

క్రోధిహి సమ కామిహి హరికథా, ఊసర బీజ బఏఁ ఫల జథా ॥ 2
అస కహి రఘుపతి చాప చఢావా, యహ మత లఛిమన కే మన భావా ।
సంధానెఉ ప్రభు బిసిఖ కరాలా, ఉఠీ ఉదధి ఉర అంతర జ్వాలా ॥ 3
మకర ఉరగ ఝుష గన అకులానే, జరత జంతు జలనిధి జబ జానే ।
కనక థార భరి మని గన నానా, బిప్ర రూప ఆయఉ తజి మానా ॥ 4

నా ధనుర్బాణములను తెమ్ము. అగ్ని బాణముచే ఈ సముద్రమును శోషింపజేసెదను. మూర్ఖునితో విన్నపము చేయుట, కుటిలునిపై ప్రీతి కనబరచుట, స్వభావతః కృపణుడైన వానికి ఔదార్యమును గూర్చి ఉపదేశించుట, మమతారహితుడైన వానికి జ్ఞానమును బోధించుట, దురాశాపరునికి వైరాగ్యమును గూర్చి వర్ణించుట, కోపిష్టికి మనోనిగ్రహము నుపదేశించుట, కాముకుడైన వానికి శ్రీహరి కథలను వినుపించుట ఇవన్నియూ ఊసరక్షేత్రమున బీజారోపణ చేసినట్లు నిష్ఫలములగును, ఈ విధముగా పలికి శ్రీరఘునాథుడు తన ధనస్సునెక్కుపెట్టెను. శ్రీరాముడిట్లు చేయుట లక్ష్మణునికెంతో ప్రీతికలిగించెను. ప్రభువు భయానక అగ్ని బాణమును సంధించెను. సముద్రుని హృదయమున జ్వాల కలిగెను. అగ్ని బాణముచే ప్రజ్వలితమైన సముద్రమున మొసళ్ళు, సర్పములు, మత్స్యసమూహములు, వికలమాయెను. అనేక జలచరములు కాలిపోవుటచూచి సముద్రుడు బంగారు పళ్ళెములో మణులను నింపి గర్వమును వదలి బ్రాహ్మణవేషముతో వచ్చెను. (1–4)

దో. కాటెహిం పఇ కదరీ ఫరఇ, కోటి జతన కోఉ సీంచ ।
బినయ న మాన ఖగేస సును, డాటెహిం పఇ నవ నీచ ॥ 58 ॥

(కాకభుశుండీ పల్కుచున్నాడు) ఓ గురుడా! వినుము, కదళీవృక్షమును నీటితో తడుపుటకు కోటి ప్రయత్నములు చేసిననూ, దానిని కోసినపుడే ఫలములనిచ్చును. అట్లే నీచుడు వినయముతో కూడిన ప్రార్థనలకన్నా భయపెట్టుట చేతనే మాట వినును. (58)

చౌపాయి

సభయ సింధు గహి పద ప్రభు కేరే, ఛమహు నాథ సబ అవగున మేరే ।
గగన సమీర అనల జల ధరనీ, ఇన్హ కఇ నాథ సహజ జడ కరనీ ॥ 1
తవ ప్రేరిత మాయాఁ ఉపజాఏ, సృష్టి హేతు సబ గ్రంథని గాఏ ।
ప్రభు ఆయసు జేహి కహఁ జస అహఈ, సో తెహి భాఁతి రహేఁ సుఖ లహఈ

ప్రభు బల కీన్హ మోహి సిఖ దీన్హీ, మరజాదా పుని తుమ్హరీ కీన్హీ ।
ఢోల గవాఁర సూద్ర పసు నారీ, సకల తాడనా కే అధికారీ ॥ 3
ప్రభు ప్రతాప మైఁ జాబ సుఖాఈ, ఉతరిహి కటకు న మోరి బడాఈ ।
ప్రభు అగ్యా అపేల శ్రుతి గాఈ, కరౌఁ సో బేగి జో తుమ్హహి సోహాఈ ॥ 4

సముద్రుడు భయముతో ప్రభు పాదములను పట్టుకొని ప్రార్థించెను, "ప్రభూ! నా యపరాధములను క్షమించుడు. ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూమి యివన్నియూ స్వభావతః జడమైనవి. మీ ప్రేరణచే మాయ వీటిని సృష్టించినదని అన్ని గ్రంథములలో చెప్పబడినది. స్వామీ! మీ యాజ్ఞ ఎట్లుంటే, అట్లే యుండుట ప్రతియొక్కనికీ సుఖప్రధము. నాకీ శిక్షనిచ్చి ప్రభువు మేలేచేసెను. కానీ జీవుల స్వభావమును పరిమితులను నిర్ణయించినది మీరేగదా! డోలు, అనాగరికుడు, శూద్రుడు, పశువు, స్త్రీ – వీరందరూ శిక్షణార్హులు. ప్రభు ప్రతాపముచేత నేనెండిపోయెదను. ఈ సైన్యము ఆవలితీరమును చేరగలదు. కానీ దీనివలన నా మర్యాద నశించును. ఇందు నాకు గౌరవము లేదు. మీ ఆజ్ఞ అనుల్లంఘనీయమని వేదములు పల్కుచున్నవి. కావున మీకు ఏది ఉచితమని తోచిన, నేనదే చేయగలను". (1–4)

దో. సునత బినీత బచన అతి, కహ కృపాల ముసుకాఇ ।
జెహి బిధి ఉతరై కపి కటకు, తాత సో కహహు ఉపాఇ ॥ 59 ॥

సముద్రుని అత్యంత వినయ పూర్వక వాక్యములు విని కృపాళువైన శ్రీరామచంద్రుడు చిరునవ్వుతో పల్కెను. "ప్రియుడా! ఈ వానరసైన్యము సముద్రమును దాటు ఉపాయమును తెల్పుము". (59)

చౌపాయి

నాథ నీల నల కపి ద్వౌ భాఈ, లరికాఈఁ రిషి ఆసిష పాఈ ।
తిన్హ కేఁ పరస కిఏఁ గిరి భారే, తరిహహిఁ జలధి ప్రతాప తుమ్హారే ॥ 1
మైఁ పుని ఉర ధరి ప్రభు ప్రభుతాఈ, కరిహఉఁ బల అనుమాన సహాఈ ।
ఏహి బిధి నాథ పయోధి బఁధాఇఅ, జేహిఁ యహ సుజసు లోక తిహుఁ గాఇఅ ॥
ఏహి సర మమ ఉత్తర తట బాసీ, హతహు నాథ ఖల నర అఘ రాసీ ।
సుని కృపాల సాగర మన పీరా, తురతహి హరీ రామ రనధీరా ॥ 3
దేఖి రామ బల పౌరుష భారీ, హరషి పయోనిధి భయఉ సుఖారీ ।
సకల చరిత కహి ప్రభుహి సునావా, చరన బంది పాథోధి సిధావా ॥ 4

సముద్రుడు బదులు పలికెను, "ప్రభూ! నీలుడు, నలుడు అను వానరులిద్దరు సోదరులు. వారికి బాల్యమున ఒక ఋషి వరమునిచ్చెను. వారు తాకిన గొప్ప పర్వతములు కూడా మీ మహిమవలన సముద్రముపై తేలును. ప్రభుమహిమను నేను హృదయమున నిల్పుకొని నా శక్తికొలది సహాయము చేయగలను. ప్రభూ! ముల్లోకములలో మీ కీర్తినందరూ గానము చేయునట్లు మీరు సముద్రముపై వారధిని నిర్మించుడు. ఈ బాణముచే నా ఉత్తర తీరమున నివసించు పాపులను నాశనమొనరించుడు". కృపాళువు, రణధీరుడు, శ్రీరాముడు సముద్రుని విన్నపమును విని అతని బాధలను వెంటనే నివారించెను. శ్రీరాముని బలపరాక్రమములను చూచి సముద్రుడు మిగుల సంతసించెను. ఆ దుష్టుల చరిత్రనంతటినీ ప్రభువునకు వినిపించెను. శ్రీరాముని చరణములకు వందనమాచరించి సముద్రుడు వెళ్ళిపోయెను. (1–4)

ఛం. నిజ భవన గవనెఉ సింధు శ్రీరఘుపతిహి యహ మత భాయఊ ।
యహ చరిత కలి మలహర జథామతి దాస తులసీ గాయఊ ॥
సుఖ భవన సంసయ సమన దవన బిషాద రఘుపతి గున గనా ।
తజి సకల ఆస భరోస గావహి సునహి సంతత సఠ మనా ॥

సముద్రుడు తన గృహమునకు పోయెను. శ్రీరఘునాధునికతని సలహానచ్చెను. కలియుగ పాపములను దూరముచేయు ఈ కథను తులసీదాసు తన బుద్ధిననుసరించి గానము చేసెను. శ్రీరఘునాథుని గుణ సమూహములు సుఖధాయములు. సందేహములను నశింపజేయును. విషాదముల నష్టపరచును. ఓ మూర్ఖ మనసా! నీవు సాంసారిక ఆశా విశ్వాసములను వదలి నిరంతరము భగవంతుని గుణముల గానము, శ్రవణము చేయుము.

దో. సకల సుమంగల దాయక, రఘునాయక గున గాన ।
సాదర సునహిఁ తే తరహిఁ భవ, సింధు బినా జలజాన ॥ 60 ॥

శ్రీరాఘునాథుని గుణగానమే సంపూర్ణ సుందర మంగళదాయకము. ఆదరపూర్వకముగా దీని శ్రవణమే అగాధ భవసాగరమును దాటించు నౌక. (60)

కలియుగమునందలి సమస్త పాపములను నశింపజేయు

శ్రీరామచరితమానసమునందలి పంచమ సోపానము సమాప్తము.

(సుందరకాండము సమాప్తము)

~~~~oOo~~~~
~~~~